ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha Digital

నేటి మీ కపిల్‌చిట్స్ తో సభ్యత్వం ఓ మంచి ఆర్థిక నేస్తంతో బంధుత్వం
KAPIL GROUP కపిల్ చిట్స్ 45 years
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

8-12-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 307 పేజీలు: 10+4 వెల: 6.50

# పేద విద్యార్థులకూ నాణ్యమైన విద్య

**● అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లలో సౌర విద్యుదుత్పత్తికి చర్యలు ● అన్ని హాస్టళ్లు రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చేందుకు అధ్యయనం ● టీచర్లందరికీ ప్రపంచస్థాయి శిక్షణ ● జనవరిలో స్టూడెంట్ ఇన్నోవేషన్ సమ్మిట్: సిఎం చంద్రబాబు**

**విజయవాడ,డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతీ పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనేది తన సంకల్పమని, అధికారులు ఇందుకోసం కృషి చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతంఉన్న అన్ని హాస్టళ్లను రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చేందుకు అధ్యయనం చేయాలని, దీనిపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ మేరకు ఆయన బీసీ,ఎస్సీ,ఎస్టీ ఇతర సంక్షేమశాఖల అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.పలువురు ఉన్నతాధికారులతో వర్చువల్‌గాను మాట్లాడారు. హాస్టళ్లను రెసిడెన్షియల్ పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం సాధ్యమవుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలో మౌలిక వసతులు, సౌకర్యాల కల్పనతో పాటు ఏడాదిలోగా మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. గురుకులాల్లో హైజీన్ పరిస్థితులు ఉండేలా చూడాలని, విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దేశించారు. నసనకోట, ఆత్మకూరు బిసి బాలికల పాఠశాలను రూ.2.65 కోట్లతో జూనియర్ కాలేజీగా ఉన్నతీకరించేందుకు ముఖ్యమంత్రి అనుమతించారు. అలాగే తల్లికివందనం పథకంనుంచి స్కూల్ మెయింటెనెన్స్ ఫండ్, టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్‌కు నిధులు ఇస్తామని వెల్లడించారు.



అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లలో సౌర విద్యుత్ ఉత్పత్తికి చర్యలుతీసుకోవాలన్నారు. దీంతో విద్యుత్ బిల్లుల భారం తగ్గుతుందన్నారు. అత్యాధునిక విద్యను తీసుకొచ్చేందుకు ముందుకెళ్తున్నామని ఆ దిశగా టీచర్లలో నైపుణ్యాలు పెంపొందించేందుకు విదేశాల్లో శిక్షణఇస్తున్నామని సిఎం అన్నారు. దశలవారీగా టీచర్లందరికీ ప్రపంచస్థాయి విద్యపై శిక్షణ ఇస్తామని తెలిపారు. గతంలో ఉపాధ్యాయులను అనేక వేధింపులకు గురిచేశారని కాని కూటమి ప్రభుత్వం టీచర్లను గౌరవించడం ప్రథమ కర్తవ్యంగా పెట్టుకుందని వివరించారు. టీచర్లను గౌరవించడంతో పాటు పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. గతంలో విద్యా >>2



ఆదివారం డల్లాస్‌లో నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలుకుతున్న ప్రవాసాంధ్రులు

# ప్రవాసాంధ్రులకు అండగా ఉంటా

**మీ మద్దతుతోనే కూటమి సూపర్ హిట్**

**20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం**

**డల్లాస్ తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి లోకేష్**

**విజయవాడ, డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి పక్షంలో అండగా నిలిచిన ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం, మా కుటుంబానికి మీరు కొండంత బలం ఇచ్చారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమెరికా డల్లాస్ లోని కర్టిస్ కల్ వెల్ సెంటర్‌లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా హరిహర >>2



ఆదివారం జల్లిపల్లి గ్రామవద్ద పిఎబిఆర్ కుడి కాలువకు గండి పడి నీరు పంట పొలాల్లోకి వెళుతున్న దృశ్యం

# పిఎబిఆర్ కుడికాలువకు భారీ గండి

**20 నుంచి 30 మీటర్ల మేర కోతకు గురైన కాలువ** 2లో

**నీట మునిగిన వరి, వేరుశెనగ, కంది, మిరప పొలాలు**

# రూ. 610 కోట్లు రిఫండ్

**95% విమాన సర్వీసుల పునరుద్ధరణ**

**కుదుటపడుతున్న ఇండిగో**



**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభంపై కేంద్ర పౌర విమానయాన శాఖ కఠిన చర్యలు కార్యరూపంలోకి వచ్చాయి. రద్దయిన లేదా తీవ్రంగా ఆలస్యమైన విమానాలకు సంబంధించి ప్రయాణికులకు చెల్లించాల్సిన రిఫండ్‌లను ఆదివారం రాత్రి 8 గంటలలోపు పూర్తి చేయాలని విధించిన డెడ్‌లైన్ ప్రకారం ఇండిగో యాజమాన్యం ఇప్పటివరకు సుమారు రూ. 610 కోట్లను ప్రయాణికులకు రిఫండ్ చేసినట్లు మంత్రిత్వ శాఖ ఆదివారం తెలిపింది. విమానాల రద్దు కారణంగా తమ ప్రయాణాలను రీషెడ్యూల్ చేసుకునే వారి నుంచి ఎలాంటి అదనపు రుసుములు వసూలు చేయరాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రయాణికులకు తక్షణమే సహాయం అందించేందుకు, రిఫండ్, రీబుకింగ్ సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించేందుకు ప్రత్యేక సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడిం >>2

**రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా చిరుధాన్యాలు** 2లో

**ఆలయంలో ఇట చేతివాటం అమ్మవారి ఆభరణాలు, చీరెలు తస్కరణ** 2లో

**'వందేమాతరం'పై నేడు లోక్‌సభలో చర్చ** 5లో





ఆదివారం గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌తో సిఎం చంద్రబాబు భేటీ దృశ్యం

# మధ్యప్రదేశ్‌లో సిఎం ఎదుట 10మంది మావోయిస్టుల లొంగుబాటు

**భోపాల్, డిసెంబరు 7:** మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఎదుట 10 మంది మావోయిస్టులు లొంగిపోయారు. బాలాఘాట్ జిల్లాలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో కన్హా- భోరండియో(కెబి) డివిజన్‌కు చెందిన నలుగురు మహిళలతో సహా 10 మంది మావోయిస్టులు సిఎం ఎదుట తమ ఆయుధాలు సమర్పించి లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో స్పెషల్ ఎంఎంసి జోన్ కార్యదర్శి, మోస్ట్‌వాంటెడ్ కమాండర్ సురేందర్ అలియాస్ కబీర్ కూడా ఉన్నారు. ఇటీవల ఓ మహిళా మావోయిస్టు నేత లొంగిపోయిన నెల రోజుల్లోనే ఇంతమంది ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలోకి లొంగిపోవడం ఇదే ప్రథమం. 2023 ఆగస్టులో తీసుకొచ్చిన మధ్యప్రదేశ్ ప్రభుత్వం నూతన పునరావాస విధానం ప్రకారం, లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం సహాయ, సహకారాలు అందిస్తుందని సిఎం మోహన్ యాదవ్ తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టుల పేరిట దాదాపు రూ.77 లక్షల మేర రివార్డు ఉందని బాలాఘాట్ రేంజ్ ఐజీ తెలిపారు. సురేందర్ అలియాస్ కబీర్ తన వద్ద ఎకె-47 రైఫిల్, వంద రౌండ్ల తూటాలు, రాకేష్ హోడి ఎకె'47, 37 రౌండ్ల తూటాలు, లాల్‌సింగ్ ఐఎన్ఎస్ఎఎస్ రైఫిల్, 40 రౌండ్ల తూటాలు, శిల్పా, నవీన్, జయ్‌షిలా ఎస్ఎల్ఆర్, 22 రైండ్లు, విక్రమ్ రైఫిల్, 7 రౌండ్లు, జరీనా రైఫిల్, 10 రౌండ్లు, సమర్ డిటోనేటర్లు, ఐదు యూనిట్లు తదితర ఆయుధాలు పోలీసులకు అందజేసి లొంగిపోయారని ఐజి వివరించారు.



పిఎబిఆర్ కుడికాలువకు గండిపడటంతో నీట మునిగిన పంట పొలాలు

# పిఎబిఆర్ కుడికాలువకు భారీ గండి

**ఉరవకొండ, డిసెంబరు 7 ప్రభాతవార్త:** ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలం జల్లిపల్లి గ్రామంవద్ద పిఎబిఆర్ కుడి కాలువకు 4.20 కిలో మీటరువద్ద భారీ గండి పడింది. ఆదివారం తెల్లవారు జామున దాదాపు 2 గంటల సమయంలో కాలువ 20 మీటర్ల మేర తెగిపోవడంతో పక్కనేగల దాదాపు 40 ఎకరాల్లో పంట పొలాల్లోని పంటలు నీటి ఉద్ధృతికి కొట్టుకుపోగా, మరిన్ని పొలాలు నీట మునిగాయి. ఫలితంగా దాదాపు కోటి రూపాయలు మేర రైతులకు ఆస్తినష్టం సంభవించింది. ఇదివరకే ఒకటి రెండు సార్లు గండిపడిన చోటే మరొకమారు గండి పడటం విశేషంగా చెప్పాలి. వివరాల్లోకి వెళితే... కూడేరు మండలంలోని 42 చెరువులను నింపడానికిగాను పిఎబిఆర్ కుడి కాలువకు దాదాపు వారం రోజుల క్రితం నుండి నీటిని విడుదల చేస్తున్నట్లు సమాచారం. అయితే కాలుకు నీటిని విడుదల చేసే గేటు తప్పుపట్టి పోవడంతో దాని నిర్వహణ కష్టతరంగా మారినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే ఆదివారం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో కాలువకు భారీ గండి పడింది. దీంతో కాలువ దాదాపు 20 మీటర్ల మేర కోతకు గురై నీరు మొత్తం కాలువ పక్కనగల బోర్లు, బావుల కింద సాగులోవున్న వరి, వేరుశెనగ, కంది, కొంత మేర మిరప పంట పొలాలను ముంచెత్తింది. ఇదివరకే 20 ఎకరాల్లో వరి పంట కోతలు జరుగగా ఆ పంట మొత్తం కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది. నీటి ఉద్ధృతికి పంట భూములు రెండు, మూడు మీటర్ల మేర కోతకు గురై పొలాల్లోకి బంకమట్టి, రాళ్ల గుండ్లు చేరాయి. అంతే కాకుండా బోర్లు మునిగిపోగా పైపులు కొట్టుకుపోయి బావులు పూడిపోయాయి. చేతికందిన పంట నోటి కందకుండా పోయిందని దీంతో దాదాపు కోటి రూపాయల మేర పంట నష్టం జరిగిందని బాధిత రైతులు నరేష్, రామాంజినేయులు, లాలెప్ప, చిన్న ఎర్రిస్వామి, అనీల్ తదితరులు చెబుతున్నారు. కోతకు గురైన పంట పొలాలను బాగు చేసుకోవడానికి కూడా భారీగా మళ్లీ పెట్టుబడి పెట్టుకోవాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇప్పుడు గండిపడిన చోటే గత ఏడాది కాలువకు గండిపడినా అధికారులు సరైన రీతిలో గండి పూడ్చివేత చేపట్టలేదని కేవలం ఇసుక బస్తాలు అడ్డుపెట్టి చేతులు దులుపుకున్నారని చెబుతున్నారు. నాడే శాశ్విత ప్రాతిపదిక కాలువకు గండి పూడ్చి ఉంటే నేడు మరొకమారు గండి పడేది కాదని అంటున్నారు.

**గండిను పరిశీలించిన తహశీల్దార్:**

కాగా గండి పడిన ప్రదేశాన్ని కూడేరు మండల ఇంచార్జ్ తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా సిబ్బందితో కలిసి పరిశీలించారు. గండి పడటంతో పంటలకు జరిగిన నష్టంపై ప్రాథమిక అంచనా వేశారు. గండి పూడ్చివేతపై సంబంధితశాఖ అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా మాట్లాడుతూ ఘటనపై సమగ్ర సమాచారంతో కలెక్టర్‌కు నివేదిక అందిస్తామన్నారు.

**పిఎబిఆర్ కుడి కాలువ గండి పూడ్చేందుకు తక్షణం చర్యలు చేపట్టండి: మంత్రి పయ్యావుల కేశవ్**

గండిని పూడ్చివేయడానికి అవసరమైన చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులను ఆదేశించారు. పిఎబిఆర్ కుడి కాలువకు పడిన గండి విషయం తెలిసిన వెంటనే ఆయన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌తో ఫోన్‌లో మాట్లాడారు. గండిని పూడ్చడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని, గండి పడిన ప్రాంతంవద్ద శాండ్ బ్యాగులు ఏర్పాటు చేని నీరు వృథాగా పోకుండా చూడాలని ఆదేశించారు. నీరు వృథా కాకుండా ఉండేందుకు 0.40 కిలో మీటరువద్ద ఎస్కేప్ రెగ్యులేటర్ ద్వారా నీటిని పెన్నా నదిలోకి మళ్లించి ఎంపిఆర్ డ్యాంకు నీరు చేరేలా చర్యలు చేపట్టాలని మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు.

# గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో సిఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ,డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అమరావతి రాజధాని నిర్మాణం, క్వాంటమ్ కంప్యూటస్ ఏర్పాటు,విశాఖలో జరిగిన అంతర్జాతీయ పెట్టుబడులదారుల సదస్సు తదితరాల అనంతర పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌కు వివరించారు, పెట్టుబడుల దిశగా రాష్ట్రానికి వస్తున్న పరిశ్రమలు, విద్యారంగం, వైద్యం తదితరంశాల్లో మౌలిక విషయాలు, సదుపాయాల గురించి ఆయన గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌కు వివరించారు.జిల్లాల పునర్విభజనంశంపై, రాష్ట్రమంతటా సమాంతర ప్రాంతీయాభివృద్ధిని గురించి వివరించారు.గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌తో జాతీయ,రాష్ట్రీయంశాలపైన ముచ్చటించారు.ఇందుకు సంబంధించి అందుబాటులోకి వచ్చిన కీలక సమాచారాన్ని అనుసరించి సిఎం చంద్రబాబు నిన్న లోక్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో భేటీ అయ్యారు. సిఎం చంద్రబాబుమర్యాద పూర్వకంగా గవర్నర్‌తో సమావేశమయ్యారని సిఎంఒ వర్గాల సమాచారం.

# రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా చిరుధాన్యాలు

**విజయవాడ,డిసెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇక పౌరసరఫరాల శాఖ దుకాణాలద్వారా తృణధాన్యాలను ఉచితంగా అందిం చనున్నది., ప్రజల ఆరోగ్యం, మారుతున్న ఆహార అలవాట్లను దృష్టిలో పెట్టుకుని పేద ప్రజలకు పోషక విలువలు కలిగిన తృణ ధాన్యాలను ఉచితంగానే సరఫరా చేస్తోంది. గతంలో టిడిపి ప్రభుత్వం హయాంలో రేషన్ కార్డుదారులకు రాగులు, రాగిపండిని ప్యాకెట్ల రూపంలో పంపిణీ చేసింది. ఇప్పుడు మళ్లీ టిడిపికూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రేషన్ సరుకుల్లో తృణ ధాన్యాలను అందించాలని నిర్ణయించింది. రేషన్‌దుకాణాల ద్వారా ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరుజిల్లాల్లో జొన్నల పంపిణీని ప్రారంభించింది. ప్రతి మనిషికి ఐదు కేజీల చొప్పున బియ్యాన్ని ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తోంది. ఈ రేషన్లో కొంతమేర బియ్యానికి బదులుగా గరిష్ఠంగా మూడు కేజీలవరకు రాగులు, జొన్నలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంటే ప్రతి నెలా 20కేజీల రేషన్ బియ్యం తీసుకునే కుటుంబం.. ఇప్పుడు రెండు కేజీల రాగులు మాత్రమేకావాలనుకుంటే..ఆ మేరకు బియ్యాన్ని మినహాయించుకుని మిగిలిన 18కేజీల బియ్యాన్ని, రెండు కేజీల రాగులను అందిస్తారు. జాతీయ ఆహార భద్రత పథ కంలోభాగంగా కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐ ద్వారా రాష్ట్రంలో పీడీఎస్ అవసరాలకు సరిపడా రాగులు,జొన్నలను కేటాయించేది. ఇప్పుడు కేంద్రం కేటాయించకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వమే టెండరు ప్రక్రియ ద్వారా సేకరించి ఉచితంగా సరఫరా చేస్తోంది.

# పేద విద్యార్థులకూ నాణ్యమైన విద్య

>> వ్యవస్థను అస్తవ్యస్తంచేశారు ఇప్పుడు ఆ పరిస్థితిని చక్కదిద్దామని అన్నారు. కూటమి ప్రభుత్వం స్పష్టమైనవిధానంతో ముందుకెళ్తోందని తెలిపారు. కేంద్రంలో వికసిత్ భారత్ తీసుకొస్తే రాష్ట్రంలో స్వర్ణాంధ్ర నినాదంతో ముందుకెళ్తున్నామని సిఎం చంద్రబాబు అన్నారు. ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలిచ్చే స్థాయికి చేరతారని ఆశిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ముస్తాబు కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అలానే ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని వెల్లడించారు. పిల్లలు వినూత్న ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలు రూపొందిస్తున్నారని సిఎం కొనియాడారు. ఈ ఏడాది జనవరిలో స్టూడెంట్ ఇన్నోవేషన్ సమిట్ నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికే విద్యాశాఖలో 29 సంస్కరణలు తీసుకొచ్చామని రాబోయే రోజుల్లో మరిన్ని సంస్కరణలు తెస్తామని సిఎం అన్నారు. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద చెల్లించాల్సిన రూ.1,700 కోట్లు కాలేజీలకు చెల్లించకపోవడంతో విద్యార్థులే రూ.900 కోట్లు చెల్లించారని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఇంకా యాజమాన్యాలకు సుమారు రూ.800 కోట్ల బకాయిలు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం చెల్లించాల్సి ఉందని వివరించారు. సంక్షేమ శాఖలు 'వన్ ఫ్యామిలీవన్ ఎంట్రప్రెన్యూర్' విధానాన్ని అమలు చేసేబాధ్యత తీసుకోవాలని అధికారులకు సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ లక్ష్యం నెరవేరితే ఆయా వర్గాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు దోహదపడుతుందని చెప్పారు. ఇమామ్‌లు, పాస్టర్లకు బకాయిలు ఏమైనాఉంటే వెంటనే విడుదల చేయాల న్నారు. అలాగే హజ్ యాత్రకు దరఖాస్తుల గడువును పెంచేందుకు అవకాశం కల్పించాలని సిఎం సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో వక్ఫ్ ప్రాపర్టీ ఆడిట్ జరిగింది... అయితే ప్రస్తుతం వాటి ఆస్తుల స్థితిగతులు తెసుకునేందుకు మదింపు జరగాలన్నారు. రజకులకు గ్యాస్‌తో పనిచేసే ఇస్త్రీ పెట్టెలు, సబ్సిడీ సిలిండర్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు. వెనుకబడిన వర్గాల ఆదాయార్జనకు కొత్త మార్గాలను అన్వేషించాలని సిఎం అన్నారు. మత్స్యకార వర్గాలు సీవీడ్‌లాంటి నూతన ప్రత్యామ్నాయాలను ఎంచుకునేలా ప్రోత్సహిం చాలన్నారు. వెనుకబడిన వర్గాలను ఉన్నత స్థానానికి తీసుకువెళ్లాలని, ప్రభుత్వం ఈ వర్గాలపై పెద్దఎత్తున వ్యయం చేస్తున్నా ఫలితాలు ఆశించిన స్థాయిలో రావడం లేదన్నారు. కులవృత్తుల్లో ఆధునీకరణతోనే ఆయా వర్గాలు ఎక్కువ ఆదాయాన్ని పొందగలవని చెప్పారు. అన్నివర్గాలకు సమన్యాయం చేసేలా. ఉండాలన్నారు. అందరికీ సంక్షేమ ఫలాలుదక్కేలా... అధికార యంత్రాంగం చూడాలన్నారు., సంతృప్తి పరచాలని సిఎం సూచించారు. స్థానిక సంస్థల్లో బిసి లకు 34 శాతం రిజర్వేషన్లకు సంబంధించి ఎలాంటి న్యాయ పరమైన ఆటంకాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పురోగతిలో ఉన్న నెల్లూరు, ఏలూరు, కర్నూలు బిసి భవనాల నిర్మాణం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలోని 64 కులాల కార్పొరేషన్లలో అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాల్ని అధ్యయనం చేసేందుకు అన్ని వర్క్ షాపు నిర్వహించాలని సూచించారు.

# రూ. 610 కోట్లు రిఫండ్

>> చింది. ప్రభుత్వ జోక్యంతో ఇండిగో పనితీరు క్రమంగా మెరుగుపడుతోందని, విమానాల షెడ్యూల్స్ సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. శుక్రవారం 706 విమానాలు నడపగా, శనివారానికి ఆ సంఖ్య 1,565కు పెరిగింది. ఆదివారం 1,650కి చేరుకున్నాయని వెల్లడించింది. ఇతర దేశీయ విమానయాన సంస్థల కార్యకలాపాలు సజావుగా పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయని తెలిపింది. ఇండిగో విమానాల రద్దుతో పెరిగిన డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని టికెట్ ధరలు అమాంతం పెరగడంతో, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని ధరలపై పరిమితి విధించింది. ఈ చర్యతో ప్రభావిత మార్గాల్లో ఛార్జీలు అదుపులోకి వచ్చాయని పేర్కొంది. అదేవిధంగా, ప్రయాణికుల నుంచి వేరుపడిన లగేజీని 48 గంటల్లోగా గుర్తించి అందజేయాలని ఆదేశించగా, శనివారం నాటికి 3,000 బ్యాగులను ఇండిగో డెలివరీ చేసింది. ఢిల్లీ, ముంబై, బెంగళూరు సహా ప్రధాన విమానాశ్రయాల్లో పరిస్థితులు సాధారణంగా ఉన్నాయని, కార్యకలాపాలు సజావుగా సాగుతున్నాయని ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్లు ధృవీకరించారు. ప్రభుత్వ వేగవంతమైన చర్యలతో దేశవ్యాప్తంగా విమానయాన కార్యకలాపాలువేగంగా స్థిరపడుతున్నాయని, పూర్తిస్థాయిలో సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు పర్యవేక్షణ కొనసాగుతుందని మంత్రిత్వశాఖ హామీ ఇచ్చింది. దేశీయ విమానయాన సంస్థ ఇండిగోలో కార్యకలాపాలు తీవ్ర గందరగోళంలో పడ్డాయి. పెద్ద ఎత్తున విమానాలు ఆలస్యం కావడం, కొన్ని సర్వీసులు రద్దుకావడంతో వేలాదిమంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సంక్షోభంపై తక్షణమే స్పందించిన ఇండిగో యాజమాన్యం, పరిస్థితిని చక్కదిద్దేందుకు ఒక ఉన్నత స్థాయి సంక్షోభ నిర్వహణ బృందాన్ని ఏర్పాటు చేసింది. ఇండిగో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశంలో ప్రస్తుత సంక్షోభం, దాని తీవ్రతపై యాజమాన్య బృందం బోర్డు సభ్యులకు సమగ్రంగా వివరించింది. అనంతరం బోర్డు సభ్యులు ప్రత్యేకంగా సమావేశమై, వేగంగా మారుతున్న పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఈ ప్రత్యేక కమిటీని నియమించారు. ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించి, సర్వీసులను సాధారణ స్థితికి తీసుకురావడమే తమ ప్రథమ కర్తవ్యమని పేర్కొంది.

# అండగా ఉంటా

>> పీఠం వేదపండితులు మంత్రి లోకేష్‌కు వేదాశీర్వచనాలు అందించారు. అనంతరం ప్రవాసాంధ్రులను ఉద్దేశించి మంత్రి నారా లోకేష్ ప్రసంగిస్తూ.... ఈ సమావేశానికి విచ్చేసిన నాకు ప్రాణసమానమైన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, జనసేన, బిజెపి కార్యకర్తలకు నా హృదయపూర్వక నమస్కారాలు. నేను అమెరికాలో నాలుగేళ్ల అండర్ గ్రాడ్యుయేషన్ చేశాను, రెండేళ్లు వాషింగ్టన్ డీసీలోని వరల్డ్ బ్యాంక్‌లో పనిచేశాను. మరో రెండేళ్లు స్టాన్‌ఫోర్డ్‌లో ఎంబీయే చేశాను. ఈ దేశంలో సుమారు తొమ్మిదేళ్లు ఉన్నాను. కానీ ఎప్పుడూ జరగని సంఘటన ఈ రోజు జరిగింది. నేను ఎయిర్ పోర్ట్ నుంచి బయటకు వస్తుండగా ఆరుగురు పోలీసులు వచ్చారు. వారు నన్ను ఇక్కడ ఆగండి అని చెప్పారు. బయట చాలా రద్దీగా ఉంది, మీరు బయటకు వెళ్లేందుకు పర్మిషన్ లేదు అని చెప్పారు. డల్లాస్‌లో అడుగుపెట్టిన దగ్గర నుంచి ఈ రోజు ఈ కార్యక్రమం వరకు నాకు ఇంతపెద్ద ఘనస్వాగతం పలికిన మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఇక్కడ చాలామంది నాకు ప్రతిపక్షం రోజుల నుంచి పరిచయం ఉన్నవారు ఉన్నారు. వారిని చూసినప్పుడు ఆ రోజులు గుర్తుకువస్తున్నాయి. మిమ్మల్ని గుండెల్లో పెట్టుకుని కాపాడే బాధ్యత మీ లోకేష్ తీసుకుంటాడు. చంద్రబాబు గారిని 53 రోజులు పాటు అక్రమంగా బంధించినప్పుడు అమెరికాలోని ప్రవాసాంధ్రులు పెద్దఎత్తున బయటకు వచ్చి మాకు అండగా నిలిచారు. డల్లాస్‌లో ఏకంగా మూడు కార్యక్రమాలు నిర్వహించారు. మా కుటుంబానికి మీరు కొండంత బలం ఇచ్చారు. ఈ రాజకీయాలు మనకు అవసరమా అనాడు బ్రాహ్మణి అడిగారు. అమెరికాలో, హైదరాబాద్‌లోని స్టేడియంలో నిర్వహించిన గ్రాటిట్యూడ్ కార్యక్రమానికి సుమారు 45వేల మంది వచ్చి మాకు అండగా నిలబడ్డారు. ధైర్యం ఇచ్చారు. ఈ వేదికపై నిల్చొని మాట్లాడుతున్నానంటే మీరు అండగా నిలవడం వల్లే అన్నారు, దేశంలో అనేక రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్‌లు ఉన్నాయి. ఒక్క ఎపిలోనే డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. కేంద్రంలో ప్రధాని మోడీ గారి నాయకత్వం, ఎపిలో చంద్రబాబు గారి నాయకత్వం, మరో వైపు నాకు అన్నసమానమైన పవనన్న నాయకత్వంతో మనం ముందుకు వెళ్తున్నాం. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. అనంతపురం జిల్లాను ఆటోమోటివ్ హబ్‌గా చేశాం, కర్నూలులో పెద్దఎత్తున రెన్యూవబుల్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నాం, అనేక సిమెంట్ ఫ్యాక్టరీలు తీసుకువస్తున్నాం. చిత్తూరు, కడపకు ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్, నెల్లూరు జిల్లాకు డైవర్సిఫైడ్ మాన్యుఫ్యాక్చరింగ్, సోలార్ సెల్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు తీసుకువచ్చాం. ప్రకాశంను సిబిజి హబ్‌గా తయారుచేస్తున్నాం. కృష్ణా, గుంటూరులో రాజధానితో పాటు క్వాంటమ్ కంప్యూటర్ తీసుకువస్తున్నాం. ఉభయ గోదావరి జిల్లాల్లో ఆక్వాను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం. రిఫైనరీలు, అనేక మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు తీసుకువస్తున్నాం. ఉత్తరాంధ్రకు వచ్చేసరికి ఐటీ, ఫార్మా, మెడికల్ డివైసెస్ మాన్యుఫ్యాక్చరింగ్ తో పాటు ఆర్సెల్లర్ మిత్తల్ స్టీల్ ప్లాంట్ ను కూటమి ప్రభుత్వం తీసుకువస్తోంది.20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. కూటమి ప్రభుత్వం ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని ఆ రోజే నిర్ణయించుకున్నా. మేం తిరగని దేశాలు లేవు. గత 17 నెలల్లో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు, తద్వారా 16 లక్షల మందిగి ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందాలు కుదుర్చుకున్నాం. అవన్నీ వచ్చే మూడు నెలల్లో గ్రౌండ్ చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది.

**ఈ మీటింగ్ చూసిన తర్వాత టీమ్ 11కి నిద్ర పట్టదు..**

ఈ మీటింగ్ చూసిన తర్వాత టీమ్ 11కి నిద్ర పట్టదు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ గారు. సంక్షేమాన్ని భారతదేశానికి పరిచయం చేసినవ్యక్తి అన్న ఎన్టీఆర్. గతంలోమనల్ని మదరాసీలు అనేవారు. మదరాసీలు కాదు.. తెలుగువాళ్లం ఉన్నామని దేశానికి చాటిచెప్పిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ సిబిఎన్ గారు. అభివృద్ధి చేసి ఎన్నికల్లో గెలవవచ్చని నిరూపించిన వ్యక్తి చంద్రబాబు గారు. ఐటీ చదువుకుంటే ఉద్యోగాలు వస్తాయని చంద్రబాబు గారు చెబితే.. కంప్యూటర్లు అన్నం పెడతాయా అని ఆనాటి ప్రతిపక్ష నేతలు ఎగతాళి చేశారు. ఇప్పుడు మిమ్మల్నందరినీ అడుగుతున్నా.. కంప్యూటర్ అన్నం పెడుతోందా అని. హైదరాబాద్‌కు పెద్దఎత్తున ఐటి కంపెనీలు తీసుకువస్తే విమర్శించారు. మీరొక్కసారి హైటెక్ సిటీకి వెళితే.. గుర్తుపట్టలేని పరిస్థితి.

**చంద్రబాబునాయుడు గారు దార్శనిక నాయకుడు..**

చంద్రబాబు ఐటీని పరిచయం చేసిన తర్వాత ఈ రోజు బెంగళూరుకు హైదరాబాద్ పోటీ ఇస్తోంది. చంద్రబాబు వయసు 75ఏళ్లు. 20 ఏళ్ల కుర్రాడిలా పరిగెడుతున్నారు. గతంలో ఐటీ, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీ. ఆయన ముందు చూపు ఉన్న నాయకుడు. తెలుగుజాతికే అది ఒక అదృష్టం. దేశంలో ఏ పార్టీ ప్రకటించని విధంగ కార్యకర్తే మా అధినేత అని ప్రకటించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. నాయకులు శాశ్వతంకాదు.. కార్యకర్తలే టిడిపికి బలం. అధికారంతో సంబంధం లేదు. అన్నగారిని చూసినా, ఆ పసుపు జెండా చూసినా మనకు ఎక్కడలేని ఎమోషన్. కూటమిలో విడాకులు ఉండవు, మిస్ ఫైర్‌లు ఉండవు, క్రాస్ ఫైర్‌లు ఉండవు.. ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. గుజరాత్, ఒడిశాలో ఒకే ప్రభుత్వం ఉండటం వల్ల అభివృద్ధి జరిగింది. ఎన్డీయే కూటమి రాబోయే పదేళ్ల రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తుంది. కలలకు రెక్కలు పేరుతో వచ్చే ఏడాది నుంచి విదేశాల్లో చదువుకునే వారికి అండగా నిలవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ ఎపి ఎన్ఆర్టీ మీకు అండగా నిలుబడుతోంది. విదేశాల్లో ఉన్న తెలుగువారికి ఏ కష్టం వచ్చినా ఎపి ఎన్ఆర్టీ మీకు అండగా ఉంటుంది.

**జాబ్ క్రియేటర్స్‌గా తయారు కావాలి..**

ఇక్కడ ఉన్న అందరూ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నారు. చదువుకుని మంచి ఉద్యోగాల కోసం ఇంత దూరంవచ్చాం. ఒక్కో కుటుంబానికి దేవుడు ఒక్కో పరీక్ష పెడతాడు. 2019లో నేను మంగళగిరిలో పోటీచేసి ఓడిపోయాను. కానీ అధైర్యపడలేదు. కసితో పనిచేసి 91వేల మెజార్టీతో విజయం సాధించాను. చిన్న ఎదురుదెబ్బ తగిలిందని బాధపడటం,ఆత్మహత్యలకు పాల్పడటం సరైన మార్గం కాదు. మన తల్లిదండ్రులు ఎంతో కష్టపడ్డారు. అద్భుతంగా పెంచారు. వారి గురించికూడా ఆలోచించాలి. అందుకే అండగా నిలబడతాం. కేవలం జాబ్ సీకర్స్‌గా మాత్రమేకాకుండా జాబ్‌క్రియేటర్స్‌గా మనంతయారుకావాల్సిన అవ సరంఉంది. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ కూడా మీకు అండగా నిలబడు తుంది. అందరం కలిసికట్టుగా పనిచేయాలి. ఒకరికొకరు అండగా నిలవాలి. అప్పుడే మనం అనుకున్నది సాధించగలుగుతాం. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టేది లేదు. మేంఎలాంటి కక్షసాధింపులకు పాల్పడటంలేదు. నా తల్లిని అవమానించిన వారిని వదిలిపెట్టను. మీ తల్లిని అవమానించినా వదిలిపెట్టను. మా అమ్మ ఏనాడూ రాజకీయాల్లోకి రాలేదు. వారి నాన్న గారు ముఖ్యమంత్రి, భర్త ముఖ్యమంత్రి. కానీ ఒక్క పోస్టింగ్ కానీ, కాంట్రాక్ట్‌లో కానీ ఏనాడూ ఇన్ వాల్వ్ కాలేదు. అలాంటి తల్లిని శాసనసభ సాక్షిగా అవమానిస్తే వదిలిపెట్టే ప్రసక్తే ఉండదు. మీకుఎలాంటి డౌట్‌వద్దు. వారుఅవమానించారని మనం అవమానించకూడదు. స్త్రీలను గౌరవించాలని మంత్రి నారా లోకేష్ అన్నారు.

## వారం - వర్జ్యం

08-12-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
చవితి సా.4.10
పుష్యమి రా.2.56, జ్యేష్ఠ కార్తె
వర్జ్యం : మ.3.25-5.02
దు.మ.12.33-1.08, 2) మ.3.27-3.22
శుభసమయం : ఉ.10.00-11.00,
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. ఇవి ఆర్థికంగా లభించక పోయినా మానసిక తృప్తి నిస్తాయి.

**వృషభం:** దూరపు బంధువుల నుంచి అందిన సమాచారం కొంత ఊరట కలిగిస్తుంది. ఆరోగ్య సమస్యలు ఏర్పడుతాయి. ధనలాభం.

**మిథునం:**నిరాశ, నిస్పృహల మధ్యకాలం వెళ్ళదీస్తారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది.దూర ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**కర్కాటకం:**జీవిత భాగస్వామి సలహాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వాహనసౌఖ్యం.ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.

**సింహం:** సన్నిహితులతో స్వల్ప అభిప్రాయ భేదాలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. జాగ్రత్త వహించండి. ఉద్యోగులకు బదిలీలు.

**కన్య:** తియ్యని మాటలతో మోసగించే వ్యక్తులు తారస పడతారు. అప్రత్తతతో ఉండండి. జీవిత భాగస్వామితో స్పర్థలు ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోండి.

**తుల :** అనుకున్నదే తడువుగా పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. ధన లాభం.

**వృశ్చికం:**కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆరోగ్య విషయంలో మెలకువ అవసరం.గృహం కొనుగోలు యత్నాలు చేస్తారు.

**ధనుస్సు:** కుటుంబ సభ్యులతో కలసి ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక పరిస్థితి కొంత ఇబ్బంది కలిగిస్తుంది. ప్రయాణాలు జాగ్రత్త.

**మకరం:**దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం సంతోషం కలిగిస్తుంది. శుభ కార్యాలలో పాల్గొంటారు. ధనలాభం.

**కుంభం:**దైవబలం ఉంటే అసాధ్యం లేదని నమ్మి భగవంతునిపై భారం వేస్తారు. ఉద్యోగ యత్నాలు.వివాదాలకు దూరంగా వుండండి.

**మీనం:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. క్రయ విక్రయాలలో లాభాలు. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఎర్రదొడ్డి గంగమ్మ ఆలయంలో ఇఒ చేతివాటం అమ్మవారి ఆభరణాలు, చీరెలు తస్కరణ

## పట్టుకున్న భక్తులు, గ్రామస్తులు, పోలీసులకు అప్పగింత

**కదిరి, డిసెంబరు 7 ప్రభాతవార్త:** అమ్మవారి ఆభరణాలను కాపాడాల్సిన దేవాలయ ఈవోనే.. అదే ఆభరణాలపై కన్నేసి దొంగతనానికి దిగితే... ఆ దేవత భక్తులు ఎలా వదిలేస్తారు చెప్పండి. అదే ఘటన జరిగింది శ్రీసత్యసాయి జిల్లా కదిరి రూరల్ మండలం ఎర్రదొడ్డి గంగమ్మ గుడి వద్ద. ఆలయానికి రక్షణగా ఉండాల్సిన కార్యనిర్వాహక అధికారియే ఆలయం వద్దకు ఆటోలో వచ్చి చోరీకి పాల్పడి.. అడ్డంగా దొరికిపోయాడు. అసలేం జరిగిందంటే.. ఎర్రదొడ్డి గంగమ్మ గుడి ఇఒ మురళీకృష్ణ.. ఆలయంలోని అమ్మవారికి సంబంధించిన 5 కిలోల వెండి ఆభరణాలు, చీరలు సహా ఇతర విలువైన వస్తువులు చాకచక్యంగా తస్కరించి చేతివాటంప్రదర్శించాడు. ఎవరూ లేరనుకుని దోచుకున్న సామగ్రితో తప్పించుకునేందుకు సిద్ధమయ్యాడు. గమనించిన భక్తులు,స్థానికులు.. అడ్డంగా అతణ్ని పట్టుకున్నారు. అనంతరం.. పోలీసులకు సమాచారం అందించారు. పట్టుబడిన మురళీకృష్ణ సహా అతడి కుటుంబ సభ్యులను ఆటోలో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి.. మొత్తం వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ కమిటీ సభ్యులను తీవ్రంగా విమర్శిస్తూ వెంటనే ఇఒను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# సిఎం సీరియస్.. ఆలయాల్లో తప్పులు చేస్తే కఠిన చర్యలని హెచ్చరిక

**విజయవాడ,డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** సత్యసాయి జిల్లా కదిరి రూరల్ పరిధిలో గంగమ్మ గుడిలో ఆలయ ఈవోనే చోరీచేసిన ఘటనపై ప్రభుత్వం చర్యలుచేపట్టింది. సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇఒ మురళీకృష్ణను సస్పెండ్ చేస్తూ దేవాదాయ శాఖ ఆదేశాలు ఇచ్చింది. గుడిలో 5 కిలోల వెండి ఆభరాణలు, చీరలు సహా ఇతర విలువైన వస్తువులను అదే దేవాలయం ఇఒ మురళీ కృష్ణ చోరి చేస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికి పోయాడు. ఆలయ ఇఒనే చోరికి పాల్పడిన ఘటనపై సిఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు.

ఈ ఘటనకు పాల్పడిన ఇఒ మురళీ కృష్ణను సస్పెండ్ చేయాల్సిందిగా దేవదాయ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఇఒ మురళి కృష్ణను సస్పెండ్ చేస్తూ దేవాదాయ శాఖ ఉన్నత అధికారులు ఉత్తర్వులు ఇచ్చారు. అలాగే చోరికి ప్రయత్నించిన ఇఒ మురళీ కృష్ణపై కేసు నమోదు చేయాలని సిఎం ఆదేశించారు. స్థానిక దేవాదాయ శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు..ప్రాథమిక విచారణలో చోరీ నిర్ధారణ కావడంతో అతన్ని అరెస్ట్ చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బ తీసేలా వ్యవహరించిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పై కేసు నమోదు

**వెంకటాచలం (నెల్లూరు), డిసెంబరు 7, ప్రభాతవార్త :** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పై వెంకటాచలం పోలీస్ స్టేషన్లో కేసు నమోదుచేశారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని చవటపాలెం సహకార సంస్థ చైర్మన్ రాధాకృష్ణ నాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

# జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఘటనపై పోలీసు కేసునమోదు

## విద్యార్థుల రక్షణకు ప్రథమ ప్రాధాన్యతనిస్తాం: రిజిస్ట్రార్ ఆర్‌కె శుక్లా

**తిరుపతి,డిసెంబరు 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణకుమార్ విద్యార్థినిపట్ల ప్రవర్తించిన తీరుపై తిరుపతి వెస్ట్ పోలీసులు కేసు నమోదు చేశారు. విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ రజనీకాంత్‌శుక్లా ఫిర్యాదు మేరకు వెస్ట్ పోలీసులు183/2025 కేసు నమోదైందని ఎస్పీ కార్యాలయం తెలిపింది. దీనిపై విచారణకు తిరుపతి డిఎస్పీ భక్తవత్సలంను దర్యాప్తు అధికారిగా, ఇద్దరు మహిళ ఎస్ఐలను సహాయ అధికారులుగా నియమించారు. తిరుపతి జిల్లా పోలీసులు ఈ కేసును పూర్తిస్థాయిలో విచారణచేసి దర్యాప్తు పూర్తయ్యాక సంబంధిత నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు. యుజిసి నిబంధనలననుసరించి (ఐసిసి) ఫిర్యాదులపై అంతర్గత విచారణ కమిటీ నియమించబడిందని,ఈ కమిటీ అంతర్గత విచారణ చేపట్టి నివేదికను విశ్వవిద్యాలయంకు అందజేయనుంది. విశ్వవిద్యాలయం ఎప్పుడూ విద్యార్థుల రక్షణకు ప్రథమ ప్రాధాన్యతనిస్తుందని శుక్లాతెలిపారు. కాగా విద్యార్థిని పట్ల లైంగికవేధింపులకు పాల్పడిన అతనిని సస్పెన్షన్ చేసినట్లు, విద్యార్థి గర్భందాల్చిన మాట అవాస్తవమని రిజిస్ట్రార్ ప్రకటనలో తెలిపారు.

# కోర్టు ధిక్కార కేసు..'సుప్రీం'ను ఆశ్రయించనున్న ఎయు మాజీ విసి

**విజయవాడ, డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** కోర్టు దిక్కార కేసులో సుప్రీం కోర్టుకు అప్పీల్‌కు వెళ్ళాలని ఆంధ్రా విశ్వవిద్యాలయం పూర్వ ఉపసంచాలకులు ప్రసాదరెడ్డి ఆశ్రయించనున్నారు. న్యాయవాదుల సమాచారాన్ని అనుసరించి ఆయన హైకోర్టు అప్పీల్‌కు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని న్యాయవాదుల సహకారంతో ప్రయత్నిస్తున్నారు. కోర్టు ఉత్తర్వులను ఉద్దేశపూర్వకంగా ధిక్కరించినందుకు ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి (వీసీ) ప్రసాదరెడ్డిపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. కోర్టుధిక్కరణ కేసులో ఆయనకు నెలరోజుల సాధారణ జైలు శిక్ష, రూ.2,000 జరిమానా విధించింది. కోర్టు ఉత్తర్వులు అంటే ప్రసాదరెడ్డికి లెక్కలేదని, విచారణ సందర్భంగా సొంత తెలివితేటలు వాడుతూ, మొండి వైఖరి అవలంభించారని తీవ్రంగా ఆక్షేపించింది. కోర్టు ఆదేశాలను వరుసగా ఉల్లంఘించారని, ఇలాంటి వ్యవహార శైలి న్యాయ పరిపాలనకు తీవ్ర నష్టమని తెలిపింది. కోర్టు ఆదేశాలు అంటే ఆయనకు గౌరవం తక్కువ అని వెల్లడించింది. వీసీ బాధ్యతల నుంచి వైదొలిగేంత వరకు కోర్టు ఉత్తర్వులను అమలు చేయలేదని పేర్కొంది. కొత్త వీసీ వచ్చాక కోర్టు ఉత్తర్వులను అమలు చేశారని తెలిపింది. ఇలాంటి వ్యక్తిపై కనికరం చూపితే న్యాయవ్యవస్థకు నష్టమని వ్యాఖ్యానించింది. జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించాక ప్రసాదరెడ్డి తరఫు న్యాయవాది అప్పీల్ దాఖలు చేసుకునేందుకు వీలుగా తీర్పు అమలును సస్పెండ్ చేయాలని కోరారు. అందుకు న్యాయమూర్తి సానుకూలంగా స్పందిస్తూ 6 వారాలు సస్పెండ్ చేశారు. అప్పీల్ దాఖలు చేయకపోయినా, దాఖలు చేసిన అప్పీల్లో స్టే రాకపోయినా ఈనెల 22న సాయంత్రం 5 గంటలలోపు హైకోర్టు రిజిస్ట్రార్ వద్ద లొంగిపోవాలని ప్రసాదరెడ్డిని ఆదేశించారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఇటీవల ఈ మేరకు తీర్పు ఇచ్చారు. ఏయూ సైన్స్, టెక్నాలజీ కళాశాల బోటనీ విభాగంలో భోదనా సిబ్బందిగా నూకన్నదొర 2006 జులైలో నియమితులు అయ్యారు. ఆ తర్వాత అసిస్టెంట్ ప్రొఫెసర్ ఒప్పందం పద్దతి పై కొనసాగారు. 17 ఏళ్ల పాటు సేవలు అందించారు. నూకన్నదొరను విధుల నుంచి తొలగిస్తూ ఏయూ వీసీ 2022 నవంబర్ 18న ఉత్తర్వులు ఇచ్చారు. 2022 మే నుంచి చెల్లించాల్సిన జీతం బకాయిలను నిలిపేశారు. తనను విధుల నుంచి తొలగించడాన్ని సవాలు చేస్తూ నూకన్నదొర 2023లో హైకోర్టులో పిటిషన్ వేశారు. 2023 మార్చి 7న విచారణ జరిపిన న్యాయమూర్తి అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పిటిషనర్‌ను కొనసాగించాలని నిర్దిష్ట కాలానికి మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చారు. ఆ ఉత్తర్వులను అమలు చేయకపోవడంతో అప్పటి వీసీ ప్రసాదరెడ్డిపై నూకన్నదొర హైకోర్టులో కోర్టుధిక్కరణ కేసు దాఖలు చేశారు. ఇటీవల ఇరువైపు వాదనలు విన్న న్యాయమూర్తి ఉద్దేశపూర్వకంగా ప్రసాదరెడ్డి కోర్టు ఉత్తర్వులను అమలు చేయలేదని తేల్చారు. జైలు శిక్ష, జరిమానా విధిస్తూ ఈ ఏడాది నవంబర్ 20న తీర్పు ఇచ్చారు. తీర్పు ప్రతి తాజాగా అందుబాటులోకి వచ్చింది. ఒకసారి కోర్టు ఉత్తర్వులు ఇచ్చాక దానిని యథాతథంగా అమలు చేయడమే అధికారుల విధి అని న్యాయమూర్తి తీర్పులో స్పష్టం చేశారు. ఉత్తర్వులు చట్ట విరుద్ధంగా ఉన్నాయని భావిస్తే అప్పీల్ దాఖలు చేసుకోవచ్చని, అంతే తప్ప కోర్టు ఉత్తర్వులకు విభిన్న అర్థం చెప్పడానికి వీల్లేదన్నారు. కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు సరైనవా? కాదా? అనే విషయాన్ని కోర్టు ధిక్కరణ వ్యాజ్యంలో తేల్చలేరని, ఆ ఉత్తర్వులకు కట్టుబడి వ్యవహరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. ఈ పరిణామాల నడుమ ప్రసాదరెడ్డి సుప్రీం కోర్టుకు అప్పిల్ దాఖలు చేస్తున్నారు.



## ఫార్మా, ఐటీకి హబ్‌గా ఏపీ
### రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

**విజయవాడ,డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** ఫార్మా, ఐటీకి హబ్‌గా ఏపీ మారబోతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి కార్యక్రమాల కోఆర్డినేషన్‌కు ఒక వార్ రూమ్‌ను ప్రారంభించామని పేర్కొన్నారు. ఆదివారం విజయవాడలో మాధవ్ పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం మీడియాతో పీవీఎన్ మాధవ్ మాట్లాడాతూ .వాజ్‌పేయి శతజయంతి కార్యక్రమాలకు మొదటి రోజున మధ్యప్రదేశ్ సీఎం మోహన్ సింగ్, శివరాజ్ సింగ్ చౌహాన్‌లను ఆహ్వానించామని తెలిపారు. వాజ్‌పేయి స్మృతివనం నిర్మిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు. కూటమి పాలనకు వాజ్‌పేయి ఒక నిదర్శనంగా ఉంటారని చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధికి వాజ్‌పేయి ఆద్యుడని వ్యాఖ్యానించారు. వాజ్‌పేయి శతజయంతి సందర్భగా ఆయన విగ్రహాలను ఏపీ వ్యాప్తంగా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఏపీ పురోగతి చెందడానికి, దేశంలోనే ప్రథమ స్థానానికి రావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయని వివరించారు. రాయలసీమను ఒక పవర్ హౌస్‌గా అభివృద్ధి చేయనున్నారని చెప్పుకొచ్చారు. టెలికాం అత్యంత చౌకగా ఉండటానికి కారణం వాజ్‌పేయి అని తెలిపారు. ఈ నెల 11వ తేదీన ధర్మవరంలో ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.

## 13యేళ్లు దాటిన వాహనాల ఫిట్‌నెస్ ఫీజు తగ్గించకుంటే రవాణా బంద్

**విజయవాడ,డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం 13 ఏళ్ళు దాటిన వాహనాలకు టెస్టింగ్, ఫిట్‌నెస్ ఫీజులను పెంచుతూ కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది.ఈ నోటిఫికేషన్ నిలిపివేయాలని ఏపీ లారీ యాజమానుల సంఘం డిమాండ్ చేసింది. లేదంటే ఈ నెల9 తేది అర్ధరాత్రి నుంచి రైల్వే షెడ్లు, షిప్ యార్డుల్లో గూడ్స్ రవాణా నిలిపివేయాలని నిర్ణయించింది.13 ఏళ్ళు దాటిన వాహనాల ఫిట్‌నెస్ ఫీజు కేంద్రం భారీగానే పెంచిందని లారీ యాజమానుల సంఘం నాయకులు వెల్లడించారు. పాత వాహనాలపై టెస్టింగ్, ఫిట్‌నెస్ ఛార్జీలు ఇంత అధిక మొత్తంలో పెంచడం సరికాదన్నారు.ఈ నోటిఫికేషన్ నిలిపివేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. సీఎం వెంటనే ఈ విషయంలో తక్షణం ఒక నిర్ణయం రెండు రోజుల్లో తీసుకోవాలని, లేని పక్షంలో గూడ్స్ వాహనాలకు వీఎల్‌టీడీలు అవసరం లేదన్నారు.మాపై భారం పడకుండా కేంద్రం, రాష్ట్రం చూడాలన్నారు.ఈ విషయం సీఎం సానుకూల రీతిలో స్పందిస్తారని భావిస్తున్నట్లు లారీ యాజమాన్య సంఘం నాయకులు ఆశాభావం వ్యక్తం చేసారు.

# మూడు కోట్లతో భీమవరం, ఆచంటలో డయాలసిస్ సెంటర్లు

### నిర్మాణ పనులను ప్రారంభించిన కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ
### త్వరలో నాలుగు కోట్లతో మొబైల్ క్యాన్సర్ టెస్టింగ్ వ్యాన్ అందుబాటులోకి



డయాలసిస్ కేంద్ర శంకుస్థాపన కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

**పశ్చిమ గోదావరి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7:** పశ్చిమ వాసుల కోరిక ఎట్టకేలకు నెరవేరింది. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ చొరవతో భీమవరం, ఆచంటలలో అత్యాధునిక ప్రభుత్వ డయాలసిస్ విభాగాల నిర్మాణానికి ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా భీమవరంలో ఏర్పాటు చేసిన సభలో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ జిల్లాలో భీమవరం విద్య, వైద్య రంగాల్లో ముందున్నప్పటికీ ప్రభుత్వ రంగంలో డయాలసిస్ సెంటర్ లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స చేయించుకోలేక పేషెంట్లు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సమస్య తన దృష్టికి వచ్చిందని, అందుకే అత్యవసర వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చి ఈ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సెంటర్ ఆరు నెలల్లో అందుబాటులోకి రానుందని, అత్యాధునిక డయాలసిస్ యంత్రాలతో కూడిన 10 బెడ్‌లను డయాలసిస్ రోగులకు ఉచిత చికిత్స కోసం అందుబాటులోకి వస్తాయని కేంద్రమంత్రి ప్రకటించారు.

అవసరాన్ని బట్టి అదనపు బెడ్‌లను కూడా ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. నర్సాపురం పార్లమెంట్ పరిధిలోని డయాలసిస్ సేవలు మరింత అందుబాటులోకి తీసుకువచ్చేందుకు తాడేపల్లిగూడెం డయాలసిస్ సెంటర్‌లో అదనపు బెడ్ల కోసం 2 కోట్లు, ఆచంట డయాలసిస్ సెంటర్ కోసం 1 కోటి,అత్తిలిలో డయాలసిస్ మిషన్లకు 75 లక్షలు సి ఎస్ ఆర్ నిధులను సమకూర్చినట్లు శ్రీనివాస వర్మ తెలిపారు. త్వరలో 4 కోట్ల రూపాయల వ్యయంతో మొబైల్ క్యాన్సర్ టెస్టింగ్ వ్యాన్ అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా భీమవరం ఎమ్మెల్యే, పి.ఎ.సి. ఛైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ ఈ సమస్య పరిష్కారానికి తాను కూడా పవన్ కళ్యాణ్ పేరు మీద సెంటర్ నిర్మిద్దామని భావిస్తున్న తరుణంలో, కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ రెండు కోట్ల సి.ఎస్.ఆర్ నిధులతో అత్యాధునిక డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగరాణి, డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ పి. సూర్యనారాయణ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ లక్ష్మణ్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, బి.జె.పి. జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి అయినంపూడి శ్రీదేవి, బి.జె.పి. జిల్లా ప్రధాన కార్యదర్శి కలిదిండి వినోద్ వర్మ, జనసేన పార్టీ నాయకులు చంద్రశేఖర్, బండి రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పరకామణి కేసు రాజీలో సూత్రధారులు టిటిడి పెద్దలేనా?

**తిరుపతి,డిసెంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు కానుకలు లెక్కించే పరకామణి నుండి విదేశీ కరెన్సీ చోరీ కేసు, తదనంతరం లోక్‌అదాలత్‌లో రాజీజరగడం వంటి కీలక పరిణామాల వెనుక గత టిటిడి పెద్దలు ఉన్నారనే బలమైన ఆరోపణలు ఇప్పుడు గుప్పుమంటున్నాయి. ఇందుకు శనివారం ముద్దాయి రవికుమార్ స్వయంగా ఈ కేసుపై నోరువిప్పి మహాపాపం చేశానని, పెద్దతప్పేనని వీడియో విడుదల చేయడం సంచలనంగా మారింది. ఇప్పటివరకు అన్ని కోణాల్లో అందరినీ విచారణ చేసిన సిఐడి పూర్తిస్థాయిలో దర్యాప్తు వివరాలను హైకోర్టు ధర్మాసనంకు సమర్పించింది. ఈ నివేదికల్లో ఎలాంటి వివరాలు ఇచ్చారనేది అందరిలోనూ ఆందోళనకరమైన అంశం. సిఐడి అధికారులు దర్యాప్తుచేపట్టిన 26రోజుల వరకు అటు రవికుమార్‌గానీ ఇటు కొందరు రాజకీయనేతలు వ్యాఖ్యలు చేయలేదు. కేసు చివరిదశకు చేరుకోవడంతో ఇప్పుడు ఏం జరగనుందనే ఆందోళనతో స్వయం వ్యాఖ్యలు ఎవరికీ నష్టం కలిగిస్తాయనేది మాత్రం చర్చమొదలైంది. పరకామణీలో చోరీ జరగడం తదనంతరం చోటుచేసుకున్న పూర్తి పరిణామాలపై మాజీ టిటిడి పెద్దలతోబాటు టిటిడి మాజీ ఉన్నతాధికారిని, కొందరు పోలీస్ అధికారులను విచారణ చేశారు.ఈ తతంగం మొత్తం గత పెద్దల ఆదేశాలతోనే జరిగిందనేది టిటిడి వర్గాల్లో వాదనలు. రవికుమార్‌కు సంబంధించిన ఆస్తులు ,వాటి అంచనాలు వంటి విషయాలను సిఐడి రాబట్టింది.72వేల రూపాయలు విలువైన దేవుని సొమ్మునుచోరీ చేస్తే 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను నేరస్తుడి నుండి వేంకటేశ్వ రస్వామికివిరాళంగా స్వీకరించడం ఆషామాషీకాదనేది ఇప్పుడు చర్చకు దారితీసింది. మరీ ఈ కేసులో తదుపరి హైకోర్టు ధర్మాసనం ఆదేశాల మేరకు ఏంజరగనుందనేది ఉత్కంఠగా మారింది.

# అన్ని క్రీడలను ప్రోత్సహించే విధంగా కృషి

### విజయవాడ ఎంపీ, ఏసీఏ అధ్యక్షుడు కేశినేని చిన్ని



**విజయవాడ,డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్)తో కలిసి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) తరఫున అన్ని క్రీడలను ప్రోత్సహించే విధంగా కృషి చేస్తామని విజయవాడ ఎంపీ, ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివానాథ్(చిన్ని)స్పష్టం చేశారు. ఆదివారం విజయవాడలో యోనెక్స్ సన్ రైజ్ 87వ సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ లోగో, పోస్టర్‌ను ఎంపీ కేశినేని శివనాథ్‌తోపాటు శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ ప్లేయర్ కిడాంబి శ్రీకాంత్, ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ పి. అంకమ్మ చౌదరి ఆవిష్కరించారు.ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. యువతలో స్ఫూర్తి నింపేందుకు ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో ఇలాంటి నేషనల్ లెవల్ గేమ్స్ కాంపిటేషన్స్ మరెన్నో జరగాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షి ంచారు. రాష్ట్రంలో నలుమూలల క్రీడా పోటీలు నిర్వహించేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని వివరించారు. ఏసీఏ తరఫున మంగళగిరి క్రికెట్ స్టేడియంతో పాటు, ఇంకొన్ని స్టేడియాల్లో అన్ని క్రీడలను ప్రోత్సహించే విధంగా బాడీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించటంలో సీఎం చంద్రబాబు ముందుంటారని శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు తెలిపారు. బ్యాడ్మింటన్ అంటే తెలుగు వారు అనే గుర్తింపు రావటానికి కారణం సీఎం చంద్రబాబు నాయుడని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. విజయవాడలో డిసెంబర్ 22 నుంచి 28 వరకు యోనెక్స్ సన్ రైజ్ 87వ సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ జరుగుతుందని

# సంగీతం సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదం

### విజయవాడలో కృష్ణవేణి సంగీత నీరాజనం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ నజీర్



కృష్ణవేణి సంగీత నీరాజనం ముగింపు కార్యక్రమంలో గవర్నర్ నజీర్‌ను సత్కరిస్తున్న కేంద్ర పర్యాటక శాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ వెంకట్రామన్ హెగ్డే

**విజయవాడ, డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** సంగీతం మనోవికాసానికి దోహదం చేస్తుందని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. మానవీయ సంబంధాలను బలపరుస్తుందన్నారు. మన చుట్టూ ఉన్న ప్రపంచం పట్ల, ప్రకృతిలో మనతో పాటు ఇతర భాగస్వాములపై మక్కువ పెంచుతుంది.భారతీయ సంగీతం విశ్వవిఖ్యాతమన్నారు.కర్ణాటక,హిందుస్తానీ సంగీతాలు ప్రపంచం దృష్టినికి ఆకర్షించాయన్నారు.శ్రమజీవుల్లో నూతన ఉత్తేజాన్ని సంగీతం కలిగిస్తుందన్నారు. స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ఆదివారం జరిగిన రెండురోజుల కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమ ముగింపు సభలో రాష్ట్ర గవర్నర్ గౌరవ సయ్యద్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భిన్న సంస్కృతులకు, అభిరుచులకు ప్రతీకగా నిలిచే సంగీత సమ్మేళనం విజయవాడలో జరగడం అభినందనీయ మన్నారు.కేంద్ర పర్యాటక శాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ వెంకట్రామన్ హెగ్డే మాట్లా డుతూ రెండు రోజులపాటు నిర్వహించిన కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమంలో ఎంతోమంది ప్రముఖ కళాకారులు ఇచ్చిన ప్రదర్శనలకు ప్రజల నుంచి ఎంతో సహకారం లభించిందన్నారు. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ఇప్పటివరకు ఐదు ఈవెంట్‌లను నిర్వహించగా అందులో మైసూర్‌లో రెండు, విజయవాడలో జరుగుతున్న ఈ కార్యక్రమం మూడవది అన్నారు. కేంద్ర పర్యాటక, సాంస్కృ తిక మంత్రిత్వశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సంగీత నాటక అకాడమీ, స్థానిక సంస్థల సహ కారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. గత సంవత్సరంలో సుమారు ఒక కోటిమంది విదేశీయులు భారతదేశాన్ని సందర్శిం చటం వల్ల 2.93లక్షల కోట్ల ఆదాయం వచ్చిం దన్నారు. కృష్ణవేణి సంగీత నిరంజనం కార్యక్ర మానికి కేరళ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల నుండి కళాకారులు వచ్చి ప్రదర్శనలు ఇచ్చారన్నారు.కేంద్ర పర్యాటక శాఖ సంచాలకులు (సౌత్) ఆర్. వెంకటేశన్ మాట్లాడుతూ కృష్ణవేణి సంగీత నిరంజనం యొక్క మూడవ ఎడిషన్ ముగింపు కార్యక్ర మానికి స్వాగతం పలకడం ఆనందంగా ఉందన్నారు. భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడడంలో టూరిజం శాఖ నిబద్ధతను ప్రతిబింబించడమే కాక, మన సాంప్రదాయ సంస్కృతి విలువను గుర్తించడానికి కళాకారులు, సంస్థలు మరియు యువతను కూడా ప్రోత్సహిస్తుందన్నారు.జాతీయ సాంస్కృతిక మైలురాయిగా దీని గుర్తింపును బలోపేతంచేసింది. పవిత్రమైన కృష్ణా నది, కనకదుర్గాదేవి దివ్య ఉనికితో ఆశీర్వదించబడిన విజయవాడ నగరం కేవలం ఈ ఉత్సవానికి ఆతిథ్యం ఇవ్వ డమే కాదు, ఇది ఈ నగరానికి గుండె చప్పుడు అని అన్నారు. ఈ నగర చరిత్ర, ఆధ్యాత్మికత, శక్తి, కళాత్మక వారసత్వం ఇలాంటి ఉత్సవాల వేడుకకు పరిపూర్ణ కేంద్రంగా మార్చాయన్నారు. సంగీతం,నృత్యం, కథాకథనం,హస్తకళలు ఇవన్నీ సంస్కృతి యొక్క జీవన స్వరాలన్నారు.ప్రపంచవ్యాప్తంగా, సంగీత ఉత్సవాలు గమ్యస్థాన బ్రాం డింగ్, పర్యాటక అభివృద్ధిలో ఒక పరివర్తనాత్మక పాత్ర పోషిస్తాయని, జీవనోపాధిని సృష్టించి, సాంస్కృతికజ్ఞాపకశక్తిని రూపొందిస్తా యన్నారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ ఇల క్కియ మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాలు విజయవాడలో ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంతం పర్యాట కంగా ఎంతో అభివృద్ధిని సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ గౌరవ సయ్యద్ అబ్దుల్ నజీర్ రావడం దీనికి మరింత గుర్తింపును ఇస్తుందన్నారు.

# తిరుమల సమాచారం

## ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,డిసెంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** గోవింద నామస్మరణలతో ఆపదమొక్కులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా శుచిగా అన్నప్రసాదాలు వడ్డిస్తున్న ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు దాతలు విరాళాలిస్తున్నారు. ఆదివారం ఉదయం ఎన్ఆర్ఐ భక్తుడు శివప్రసాద్ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు10,01,116 రూపాయలు విరాళాల డిడిని ఆలయ పేష్కార్ రామకృష్ణకు అందజేశారు. దాతతోబాటు ఆర్టీసి ఎండి ద్వారకాతిరుమలరావు, టిటిడి బోర్డు సభ్యుడు సదాశివరావు పాల్గొన్నారు.

## అన్నమయ్య కాలిబాటను పునరుద్ధరించాలి: మాజీమంత్రి పేర్నినాని



**తిరుమల,డిసెంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ప్రాచీన కాలం నుండి పదకవితాపితామహుడు తాళ్ళపాక అన్నమయ్యనడచి తిరుమలకు వచ్చిన అన్నమయ్య మార్గాన్ని మూసివేయడం మంచిదికాదని, భక్తుల మనోభావాలతో ముడిపడిన విషయమని మాజీమంత్రి ,వైసిపి నేత పేర్నినాని అన్నారు. ఎందరో మహానుభావులు నడచివచ్చిన మార్గంలో ఇప్పటికీ భక్తులు భక్తితో, పవిత్రంగా కాలినడకన తిరుమలకు వస్తున్నారన్నారు. కోడూరు, కుక్కలదొడ్డి నుండి వుండే ఈ అటవీప్రాంతంలోని అన్నమయ్య కాలిబాటను టిటిడి అధికారులు అభివృద్ధిచేసి,భక్తులకుఅసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఆదివారం ఉదయం తిరుమలకు వచ్చిన పేర్నినాని కుటుంబసభ్యులు శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వేంకటేశ్వరస్వామి దర్శనంతో అనుభూతి



**తిరుమల,డిసెంబరు 7ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకుంటే మనసు ఆనందంగా ఉందని, స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని ప్రముఖులు ఆకాంక్షించారు. తెలంగాణ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఏపి ఎంఎల్‌సి ఆలపాటి రాజేంద్రప్రసాద్ వేర్వేరుగా ఆదివారం ఉదయం శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్ర సాదాలు అందజేశారు. అన్నారు. తిరుమలలో భక్తులకు దర్శన ఏర్పాట్లు బావున్నాయని, భక్తులు సంతోషంగా స్వామివారిని దర్శనం చేసుకోగలుగుతున్నారన్నారు.

## శ్రీవారి ఆశీస్సులతో అంతా శుభాలు



**తిరుమల,డిసెంబరు 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలని దేవుని ప్రార్థించినట్లు రాష్ట్రహైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.సురేశ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికా రులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నాం



**తిరుమల,డిసెంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామిని ఆదివారం ఉదయం ఆర్టీసి ఎండి సిహెచ్ ద్వారకాతిరుమలరావు దంపతులు దర్శించుకున్నారు. శ్రీవారిని దర్శిం చుకోవడం సంతోషమని తెలిపారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని దేవదేవుని ఆశీస్సులందుకున్నారు. శ్రీవారి ఆశీ స్సులతో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షిం చారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శ నం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 'గోవిందకోటి'పై మరింత విస్తృత ప్రచారం

### కోటినామాలు రాస్తే విఐపి బ్రేక్ దర్శనం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** హిందూ ధర్మాన్ని చిన్నతనంనుండే యువతలో అవగాహన కల్పించడంతోబాటు భక్తిభావం పెంపొందించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. రామకోటి తరహాలో 25ఏళ్ళలోపు యువత "గోవిందకోటి"రాస్తే ఆ భక్తుడితోబాటు ,వారి కుటుంబసభ్యులు ఐదుగురికి విఐపి బ్రేక్ దర్శనం కల్పించే దిశగా కార్యాచరణ రూపొందించారు. ఇప్పటికే ఈ విధానం 2023 సెప్టెంబర్‌లో అప్పటి టిటిడి బోర్డు కూడా మంచినిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని అమలుచేస్తూ అప్పట్లోనే టిటిడి ప్రత్యేక పుస్తకాలు ముద్రించి భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆ తరువాత 2024 మేలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, టిటిడి నూతన ట్రస్టుబోర్డు ఏర్పాటుతో కొద్దిరోజులు ఈ విషయంపై తర్జనభర్జనలు పడ్డారు. చివరకు హిందూ సనాతన ధర్మవ్యాప్తికి ఎంతో ఉపయుక్తంగా ఉన్న "గోవిందకోటి" రాయడం వల్ల యువతలో భక్తిభావం పెంపొందింపజేసేందుకు అవకాశం కల్పించేలా ఉంటుందని భావించారు. 25ఏళ్ళ లోపు యువత "గోవిందకోటి"రాస్తే వారి కుటుంబస భ్యు లకు విఐపి బ్రేక్ దర్శనం కల్పించనున్నారు. 10,01,116 సార్లు గోవిందనామాలు రాసిన భక్తు లకుస్వామి వారి దర్శనం కల్పించేలా చూస్తున్నారు.





## ఘాట్‌లో హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించండి

### టిటిడికి ట్రాఫిక్ పోలీసుల విజ్ఞప్తి

**తిరుమల,డిసెంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఘాట్‌లో ద్విచక్రవాహనదారులైన టిటిడి ఉద్యోగులు హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని తిరుమల ట్రాఫిక్ సిఐ హరిప్రసాద్ కోరారు. ఈ మేరకు తిరుమల ఆలయ డిప్యూటీ ఇఒలోకనాథం, అన్నదానం డిప్యూటీ ఇఒ రాజేంద్ర ఇతరులను కలసి ఆయన విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులందరూ విధిగా హెల్మెట్ ధరించాలని, మీ సూచనలు అవసరమనికోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డిప్యూటీ ఇఒలు ఉద్యోగులు, సిబ్బందికి సూచనలు చేస్తామని తెలిపారు.

## లైంగిక వేధింపు కేసులో జోక్యం చేసుకోండి

### కేంద్ర ప్రభుత్వానికి వైఎస్సార్సీ ఎంపీ గురుమూర్తి లేఖ

**విజయవాడ,డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో బీఈడీ విద్యార్థినిపై అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణ్‌కుమార్ దారుణ లైంగిక వేధింపులకు పాల్పడ్డారని తిరుపతి ఎంపీ ఎం. గురుమూర్తి ఆరోపించారు. ఇంకా బ్లాక్ మెయిల్ కూడా చేస్తున్నారని, అదే విషయాన్ని ఆమె లిఖిత పూర్వకంగా కూడా ఫిర్యాదు చేసిందని వెల్లడించారు.

అత్యంత దారుణమైన ఈ కేసులో వెంటనే జోక్యం చేసుకుని తగిన చర్య తీసుకోవాలని కోరుతూ ఆయన, కేంద్ర విద్యా శాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పాటు, జాతీయ మహిళా కమిషన్, జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్, జాతీయ మానవ హక్కుల సంఘానికి లేఖలు రాశారు.

వార్త

మీరు నిజాయితీగా ఉండండి. ఈ ప్రపంచంలోని జనాభా నుంచి ఒక దుర్మార్గుడి సంఖ్య తగ్గిందన్న భావన మీకు కలుగుతుంది.

-థామస్ కార్లయిల్

# పొగాకుకు కళ్లెం

సామాజిక రుగ్మతలను రూపుమాపడానికైనా, భయంకరమైన అనారోగ్యకర అలవాట్లను అదుపులో పెట్టేందుకైనా పన్నులు భారమో, జరిమానాల విధింపులతోనో కళ్లెం వేయడం సాధ్యమౌతుందని నమ్ముతుంటాం. ఎటూ కక్కలేక మింగలేక అలవాట్లకు దూరంగా ఉంటారని భావిస్తుంటాము. నిన్న మొన్నటి వరకు ఒక పక్క పొగాకు త్రాగడం ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదంటూనే, పొగాకును విరివిగా పండించే ప్రాంతాల్లోని రైతుల ఉత్పత్తుల రవాణాకు అన్ని సౌకర్యాలను సమకూర్చిపెట్టడం ప్రభుత్వాలకు ఆనవాయితీగా మారింది. పొగాకు ఉత్పత్తుల వినియోగంతో దేశంలో కేన్సర్,గుండె, ఊపిరితిత్తుల రోగాల కారణంగా ఏటా 1.35 మిలియన్ మంది మృత్యువాత పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పొగాకు పండించే రైతులను ప్రత్యేకించి నిరుత్సాహపరచకుండా, అలాఅని ప్రత్యేక ప్రోత్సాహకాలు లేకుండా రైతులు వారంతటవారే ఇతర పంటలకు మారేపరిస్థితి తీసుకురావాలన్నది ప్రభుత్వఆలోచన. ఇలా పొగాకు సాగులో ప్రభుత్వాలు ఎటూ పాలుపోని పరిస్థితులలో సతమతమౌతుంటాయి. ఆ నేపథ్యమే 2018 నుంచి 2022 మధ్య 112లక్షల ఎకరాలకుపైగాభూమిలో పొగాకు సాగు నుండి రైతులు ఇతర పంటలకు మారేలా చేసింది. అందులో భాగంగానే కర్ర విరగకుండా, పాము చావకుండా అన్న ధోరణిలో ప్రభుత్వం పన్ను విధానాల రూపకల్పన చేస్తూ వస్తోంది. కారణాలు ఏవైనా ప్రభుత్వ సంకల్పం మేరకు ప్రజల అనారోగ్యానికి హేతువయ్యే పొగాకు ఉత్పత్తులు పెరగకుండా చూడగలుగుతోంది. దేశంలో పొగాకుపై 60 లక్షల మంది రైతులు రెండు కోట్ల మంది కూలీలు ఆధారపడుతుంటారు. కానీ తాజాగా కేంద్రప్రభుత్వం పొగాకు సంబంధిత ఉత్పత్తులపై అధిక ఎక్సైజ్ సుంకం విధిస్తూ సెంట్రల్ ఎక్సైజ్ (సవరణ) బిల్లు 2020-25ను మూజువాణి ఓటుతో లోక్‌సభలో ఆమోదించింది. సిగరెట్లు, చుట్టలు,హుక్కా, జర్దా నమిలే పొగాకుపై ప్రస్తుతమున్న జిఎస్టీ 28 శాతంతో పాటు పలు విధాలైన సెస్సు ఉంది. ముడి పొగాకుపై 60-70 శాతం ఎక్సైజ్ డ్యూటీ విధించేందుకు రంగం సిద్ధమైంది. ఈ సెస్సు సిగరెట్లు, చుట్టలపై 25 శాతం వరకు ఉంటుంది. కాదంటే ప్రతి వెయ్యి చుట్టలకు రూ. 5వేలు చొప్పున డ్యూటీ చెల్లించాలి. ఫిల్టర్ సిగరెట్లకు ప్రతి వెయ్యికి రూ.2700 నుంచి 11వేల వరకు సుంకం విధించమన్నారు. నమిలే పొగాకుకు మాత్రం కిలోకి 100 రూపాయలుగా నిర్ణయించారు. పరిహార సెస్సుకు ఈ పెంచిన సుంకాలకూ ముడిపెట్టారు.పరిహార సెస్సు పూర్తయ్యాకనే కొత్త సెస్సు మొదలవుతుంది. కోవిడ్ సమయంలో తగ్గిపోయిన ఆదాయ భర్తీకి రాష్ట్రాలు తీసుకున్న రుణాలు తీరిపోయాక పరిహార సెస్సుకు బదులుగా కొత్త విధానంలో సెస్సు వసూలు తప్పదు.తమకు వచ్చే ఆదాయంలో 41 శాతాన్ని రాష్ట్రాలతో పంచుకుంటామని లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇచ్చిన వివరణ ఇది. గరిష్టంగా 40 శాతం చొప్పున జిఎస్టీ విధానం కొనసాగుతుంది. పొగాకు మీద హెచ్చుపన్నుల ద్వారా పొగాకు వాడకం తగ్గించగలిగితే ఒక విధంగా మంచిదే. పరిహార సెస్సు కాలపరిమితి పూర్తయినందున కొత్త సెస్సులు వడ్డించారా? లేదా పొగాకు ఉత్పత్తుల వినియోగం తగ్గించడం ద్వారా జనానికి ఆరోగ్యకర అలవాట్లు వస్తాయని పొగ తాగకుండా చూడాలన్న దృక్పథంతోనే మరో రూపంలో ఈ సెస్సును భర్తీ చేశారన్నది సుస్పష్టం. ఏదిఏమైనా పొగాకు విరివిగా పండించే ప్రాంతాల్లోని లోక్‌సభ సభ్యులు పన్నుల్లో మార్పులు చేసేటప్పుడు రైతుల ప్రయోజనాలనూ దృష్టిలో పెట్టుకోవాలని కోరారు. అదే సమయంలో ప్రజారోగ్యం కోసం తీసుకునే నిర్ణయాలను రైతులు సుముఖత వ్యక్తం చేశారని భరోసా ఇవ్వడం విశేషం. పొగాకు సాగును పూర్తిగా రద్దు చేయలేని పరిస్థితుల్లో తగ్గించడానికే ప్రభుత్వాలు కృషి చేస్తుంటాయి. తాజాగా వేసిన సుంకంకూడా ఆ కోవలోకే వస్తుంది. దాంతో ఇక ఆ పన్ను వసూలు చేయాల్సిన ఆవశ్యకత కేంద్రానికి లేకపోయింది.అలా అని ఆ పన్ను వసూలు ఆపేస్తే పొగాకు ఉత్పత్తుల ధరలు బాగా తగ్గిపోతాయి. ఇలాంటి పరిస్థితులు సదరు పన్ను తగ్గితే పొగాకు ఉత్పత్తుల అధిక వినియోగానికి దారి తీస్తుంది. ఒకపక్క పొగాకు ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి హానికరం అంటూనే ఆ ఉత్పత్తులకు ధర తగ్గే పరిస్థితి కల్పిస్తే వినియోగదారుల సంఖ్య పెరిగిపోతుంది. ఈ నేపథ్యంలోనే తగ్గిన సుంకాన్ని మరో రూపంలో పెంచేందుకు కేంద్రం ఉపక్రమించింది. ఇది సెస్సుకాదని, కేవలం ఎక్సైజ్ సుంకమేనని అది కూడా పొగాకు ఉత్పత్తుల ధరల పెంపు వలన వినియోగం ఎప్పటిలానే ఉంటుందని ఆర్థిక మంత్రి అభిప్రాయం. అందుకే ఈ ప్రతిపాదన జరిగింది. ఒకపక్క పొగాకు రైతుకు ప్రోత్సాహం మరోపక్క వినియోగదారుని ఆరోగ్యరక్షణ వీటి విషయంలో సమతుల్యత పాటించడానికే ఈ పన్ను విధానం నిర్ణయింపబడింది.కొత్తగా వేసిన పన్ను బీడీల ధరను పెంచుతుంది. దానివలన వినియోగం తగ్గి పరోక్షంగా దేశంలోని లక్షలాది మంది బీడీ కార్మికులు ఉపాధి కోల్పోతారని ఎంపీలు ఆవేదన వెలిబుచ్చారు. జాతీయ వ్యవసాయ అభివృద్ధి పథకం కింద పంట వైవిధ్యీకరణ కార్యక్రమం కింద 2015 నుండి దేశంలోని పది రాష్ట్రాలు పొగాకు పండించి ఉత్పత్తి చేస్తున్నాయి. పాన్ మసాలా తయారీ యూనిట్‌లపై కూడా సెస్ విధించారు. ఈ విధంగా వసూలు అయ్యే మొత్తం జాతీయ భద్రత కోసమే వినియోగించేందుకు నిర్ణయం.

సమకాలికులు ఎప్పుడూ వ్యక్తి ప్రతిభ కన్నా, వ్యక్తినే ఎక్కువగా పొగుడుతారు. ఆ తర్వాత తరంవారే ప్రతిభను గౌరవిస్తారు.



సిసి కోల్టన్

ఇతరులకు సంతోషాన్ని కలిగించకుండా సంతోషాన్ని పొందే అధికారం, ధనాన్ని ఉత్పత్తి చేయకుండా ధనాన్ని వాడుకునే అధికారం మనకు లేదు.



జార్జిబెర్నార్డ్ షా

## ప్రజావాక్కు



### పదో తరగతి పరీక్షలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పదవ తరగతి పరీక్షలు మార్చి 16నుండి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలకు విద్యాశాఖ ఉన్నతాధికారులు జారీ చేశారు. ఆ ప్రాప్తి మేరకు ఆదివారాలు, ప్రభుత్వ సెలవు దినాల్లో కూడా పదో తరగతి విద్యార్థులకు, ప్రణాళిక బద్ధంగా పాఠాలు చెప్పడంపరీక్షలు నిర్వహించడం జరపనున్నారు. పాఠశాల పని దినాల్లో పదవ తరగతి టైం టేబుల్ ఈ 100 రోజులు ప్రణాళికల్లో కంప్లీట్‌గా మార్చేశారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు గంటా 50 నిమిషాలు ఒక సబ్జెక్టు చొప్పున నాలుగు సబ్జెక్టులు ఒక రోజులో జరుగుతాయి. మిగతా మూడు సబ్జెక్టులు ఆ రోజులో ఉండవు. అన్ని సబ్జెక్టులు ప్రతిరోజు ప్రతి విద్యార్థి చదవడం జరగడం లేదు. మిగతా తరగతులు అయిన 6 నుండి 9వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు టైం టేబుల్ అస్తవ్యస్తం అవుతుంది.

- వీరగంట భాస్కర్ రావు, విజయవాడ

### మరీ ఇంత దిగజారిపోవాలా!

రోడ్డు మీదపోతున్న వ్యక్తి ఒకడు ఆహారం కోసం చెత్తకుప్పదగ్గరకు వెళ్తున్న కుక్కను చూసి జాలిపడతాడు దాని ముందు ఓ రొట్టె ముక్కను పడేస్తాడు. మరుక్షణం ఎక్కడి నుంచో మూడు నాలుగు కుక్కలు పరిగెత్తుకువస్తాయి. ఆ రొట్టే ముక్క కోసం ఎగబడతాయి. దాని కోసం నోటి వాటి మధ్యకొట్లాట మొదలవుతుంది. చివరకి వాటిలో ఉన్న ఒక బలమైన కుక్క ఆ రొట్టె ముక్కను నోట కరుచుకుని పోతుంది. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలసందర్భంలో మూడుపార్టీల వారుఇలానే ప్రవర్తించారు. ఉన్న ఒక్క సీటుకోసం విశ్వప్రయత్నం చేశారు.

- రాశి, హైదరాబాద్

### ఓటు చాలా విలువైనది

బిఆర్ఎస్ కారు రెండు సంవత్సరాల నుంచి బయటకి రాక మూలనపడి ఉంది. దాని భాగాలన్నీ తుప్పుపట్టిపోయాయి. ఆ కారు ఇప్పట్లో ఇక ముందుకు కదలదు. అలాంటి కారుకి ఓటు వేస్తే అభివృద్ధి ముందుకి కదలదు. వేసిన ఓటు వేస్ట్ అయిపోతుంది. కనుక ఓటు వేసేటప్పుడు ఆలోచించి వేయాలి.

-మిథునం, హైదరాబాద్

### క్వాంటి టెక్ ప్రపంచానికి నూతన ద్వారం

హైదరాబాద్‌ను క్వాంటమ్ సిటీగా అభివృద్ధి చేసి ప్రపంచ నాయకత్వం వైపు నడిపించాలన్న ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క సంకల్పంతెలంగాణ టెక్నాలజీ రంగానికి కొత్త ఊపును తెస్తోంది. ప్రపంచం క్వాంటమ్ కంప్యూటింగ్, అగ్రశ్రేణి సైబర్ సెక్యూరిటీ, డేటా ప్రాసెసింగ్ వంటి అధునాతన రంగాల్లో విప్లవాత్మక మార్పులను చూస్తున్న ఈ సమయంలో, హైదరాబాదును ఆ దిశగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ దృష్టి ఎంతో దూరదృష్టి కలిగిన నిర్ణయం. ఇప్పటికే హైటెక్ సిటీ, బయోటెక్ పార్కులు, స్టార్టప్ కేంద్రాలతో అంతర్జాతీయ గుర్తింపు పొందిన హైదరాబాద్, అత్యాధునిక పరిశోధనలకు అనువైన మౌలిక వసతులు, నైపుణ్యంకలిగిన మానవ వనరులు కలిగిన నగరం. ఈ నేపథ్యంలో క్వాంటమ్ టెక్నాలజీ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక పరిశోధనా కేంద్రాలు, ప్రపంచ ప్రఖ్యాత సంస్థలతో భాగస్వామ్యాలు,పరిశ్రమ-విద్యా సంస్థల మధ్య అనుసంధానాన్ని పెంపొందించడం కీలకం.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### రాష్ట్ర గీతంగా ఆమోదించాలి

తెలంగాణా రాష్ట్రం అందెశ్రీ అందించిన గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రభుత్వం ఆమోదించి అమలు పరచింది. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా ఒక గీతాన్ని ఓ మంచి కవి చేత రాయించాలి లేదా దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు అనేక దేశభక్తి గీతాలు రాసారు. అందులో ఒక దానిని రాష్ట్రానికి అనుకూలంగా ఉండేలా చిన్న చిన్న మార్పులు చేర్పులు చేసి గీతాన్ని శ్రీ చాగంటి కోటేశ్వర రావుగారికి గాని లేక గరికిపాటి వారికి గాని చూపించి అవుననిపిస్తే బాగుంటుంది. రాష్ట్రప్రభుత్వంఆలోచన చేయాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### వృద్ధ నేతలు తప్పుకోవాలి

అపారమైన తెలివితేటలు, శక్తిసామర్థ్యాలు గల యువత మన దేశంలో ఎంతో మంది ఉన్నారని వీరంతా రాజకీయాల్లోకి వచ్చి చురుకైన పాత్రపోషించాలని అత్యున్నత పదవులను అధిష్టించాలని మాటల్లోను ఉపన్యాసాల్లోను సెలవిస్తున్నారే కానీ చేతలు ఇందుకు పూర్తి విరుద్ధంగా ఉంటున్నాయి. ఎవరి వయసుకి తగిన పనులు వారు చేస్తేనే బాగుంటుంది. యువతకు కూడాఅవకాశం కల్పించేలా వృద్ధనేతలు ఆలోచించాలి. యువతను ప్రోత్సహించేలా ఉపన్యాసాలు ఇవ్వాలి.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

మన విం ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# వ్యవస్థపై అవగాహన తప్పనిసరి!

గ్రామ ప్రథమ పౌరుడి విధులలో, గ్రామంలో సూపరిపాలన అందించడం, త్రాగునీటి, పారిశుధ్యం, రోడ్లు,విద్యుదీకరణ వంటి కనీస అవసర సేవలనిర్వహణ, గ్రామసభకు అధ్యక్షత వహించి సభలను విజయవంతం చేయడం, గ్రామసభలో తీసుకున్న నిర్ణయాలను అమలు పర్చడం, పన్నుల సేకరణ, నూతన ఆదాయవనరులను సృష్టించడం, గ్రామ అభివృద్ధి పనుల నిర్వహణ, గ్రామీణ పేదరిక నిర్మూలన, ఉద్యోగ అవకాశాల కల్పన, గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడం, కేంద్ర, రాష్ట్ర నిధులను గ్రామానికి పన్నులు ఇతరత్రా ఆదాయాన్ని దుర్వినియోగం చేయకుండా గ్రామ అభివృద్ధికి ఉపయోగించడం, ప్రజల సంక్షేమానికి తీసుకోవాల్సిన నిర్ణయాలు, ప్రజల మధ్య స్నేహభావాన్ని పెంపొందించి గ్రామంలో శాంతియుత వాతావరణ నెలకొల్పడం, గ్రామీణ వనరులను, నిధులను సమర్థవంతంగా వాడుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడం, గ్రామ రికార్డులను, లెక్కలను నిర్వహించడం. గ్రామంలో విద్య, వైద్య సదుపాయాలను పర్యవేక్షించడం, పథకాల అమలులో, అభివృద్ధిలో విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులతో సమన్వయంగా ఉండి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడపాలి.

బైరబోయిన వెంకటేశ్వర్లు

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల్లో పంచాయితీ ఎన్నికల సమరం ఊపందుకుంది. ఐనవారి మధ్య జరిగే ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. ఇటీవల పంచాయితీ ఎన్నికల్లో లక్షలు వెచ్చించి వేలం వేసి ఏకగ్రీవం అవడం, అమెరికా నుండి వచ్చి సర్పంచ్ పదవికి నామినేషన్ వేయడం, ఒకే పంచాయితీలో తల్లి బిడ్డలు, అన్న చెల్లలు, అత్త, కోడళ్లు పోటీ పడడం, పదవీకాలంలో ఎక్కువ ఆస్తులు సంపాదించినట్లైతే అవి పంచాయితీకే అని బాండ్ పేపర్ రాయడం, ఉన్నత ఉద్యోగాలకు రాజీనామా చేసి పంచాయితీ పోటీల్లో పాల్గొనడం వంటి సంఘటనలు చూస్తున్నాం. పదవిమీద వ్యామోహమో, రాజకీయ రంగంలో తొలిఅడుగులు వేయాలనే ఆసక్తేమో కానీ పంచాయితీ ఎన్నికల పరంపర రసవత్తరంగా సాగుతుంది. కానీ అభ్యర్థులు పోటీపడడమే కాకుండా పంచాయితీరాజ్ వ్యవస్థపై, విధులు, నిధులపై సమగ్ర అవగాహన ఉంటేనే గెలిచాక పాలన సుగమం అవుతుందనేది గమనించాలి. అలాగే అభ్యర్థులు తమ ప్రచారంలో భాగంగా ప్రజలకు కూడా పంచాయితీరాజ్ వ్యవస్థపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. గ్రామ ప్రథమ పౌరుడి విధులలో, గ్రామంలో సూపరిపాలన అందించడం, త్రాగునీటి, పారిశుధ్యం, రోడ్లు, విద్యుదీకరణ వంటి కనీస అవసర సేవలనిర్వహణ, గ్రామసభకు అధ్యక్షత వహించి సభలను విజయవంతం చేయడం, గ్రామసభలో తీసుకున్న నిర్ణయాలను అమలు పర్చడం, పన్నుల సేకరణ, నూతన ఆదాయవనరులను సృష్టించడం, గ్రామ అభివృద్ధి పనుల నిర్వహణ, గ్రామీణ పేదరిక నిర్మూలన, ఉద్యోగ అవకాశాల కల్పన, గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడం, కేంద్ర, రాష్ట్ర నిధులను గ్రామానికి పన్నులు ఇతరత్రా ఆదాయాన్ని దుర్వినియోగం చేయకుండా గ్రామ అభివృద్ధికి ఉపయోగించడం, ప్రజల సంక్షేమానికి తీసుకోవాల్సిన నిర్ణయాలు, ప్రజల మధ్య స్నేహభావాన్ని పెంపొందించి గ్రామంలో శాంతియుత వాతావరణ నెలకొల్పడం, గ్రామీణ వనరులను,నిధులను సమర్థవంతంగా వాడుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడం, గ్రామ రికార్డులను, లెక్కలను నిర్వహించడం. గ్రామంలో విద్య, వైద్య సదుపాయాలను పర్యవేక్షించడం,పథకాల అమలులో, అభివృద్ధిలో విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులతో సమన్వయంగా ఉండి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడపాలి. కేంద్రం గ్రామ పంచాయతీలకు పథకాల ద్వారా జమ అయిన ఖర్చులలో పారదర్శక ప్రదర్శించడా నికి ప్రవేశపెట్టిన ఇ గ్రామ్ స్వరాజ్ పోర్టల్, మేరి పంచ యాత్ యాప్‌లపై ప్రజల్లో

గ్రామ పంచాయితీ నిధుల విషయానికొస్తే గ్రామపంచాయితీలకు నిధులు ప్రధానంగా గ్రామ పంచాయితీ పన్నుల, ఇతర భవనాలు, మార్కెట్ యార్డు, సంతలు అద్దెకు ఇవ్వడం ద్వారా వచ్చే స్వీయ ఆదాయం. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసే నిధులనుండి వస్తాయి. 15వ ఆర్థిక సంఘం ప్రకారం కేంద్ర ప్రభుత్వం 2021-22నుండి 2025-26 వరకు ప్రతి సంవత్సరం రెండు విడుతలుగా (మొదటి విడుత జూన్‌లో, రెండవ విడత అక్టోబర్‌లో) పంచాయితీలకు నిధులను విడుదల చేస్తుంది. వీటిలో 85 శాతం గ్రామాలకు,10 శాతం మండల పంచాయితీలకు,5



శాతం జిల్లా పంచాయితీలకు వాడుకుంటారు. అందులో జీతభత్యాలు గాక 11వ షెడ్యూల్లో పొందుపరిచిన 29 అంశాల నిర్వహణకు అన్ టైడ్ ఫండ్ రూపంలో అందితే, అత్యవసర అవసరాలకు త్రాగునీటి సరఫరాకు, పారిశుధ్య నిర్వహణకు టైడ్‌ఫండ్ రూపంలో విడుదల చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం15వ ఆర్థిక సంఘం 2021-22నుండి 2025-26 కాలానికి 7201 కోట్లను తెలంగాణ రాష్ట్రానికి కేటాయిస్తే అందులో ఈ ఆర్థిక సంవత్సరానికి 2025-26కు గాను 1477కోట్లుగా కేటాయించింది. రాష్ట్రప్రభుత్వం వార్షిక బడ్జెట్లో నిధులను కేటాయిస్తూ రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు అవసరాలకనుగుణంగా విడుదల చేస్తుంది. వీటితో పాటు రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్, జల్ జీవన మిషన్, మహాత్మ గాంధీ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్, నేషనల్ హెల్త్ మిషన్, ప్రధాన మంత్రి గ్రామీణ్ అవాస్ యోజన వంటి పథకాలతో కొన్ని నిధులు అందుతున్నాయి. భారత ప్రభుత్వ పంచాయితీరాజ్ మంత్రిత్వ శాఖ, జాతీయ పంచాయితీ అవార్డులను ఉత్తమ గ్రామాలకు ప్రతి సంవత్సరం ప్రధానం చేస్తుంది.ఇది సూచించిన ముఖ్యమైన అంశాలలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను చేరుకునే గ్రామపంచాయితీలకు ర్యాంకింగ్ ఇస్తుంది. ఇందులో పేదరిక నిర్మూలన, మెరుగైన జీవన విధానం, ఆరోగ్యకర గ్రామ పంచాయితీ , పిల్లల హక్కులు, విద్య, వైద్యం మహిళల రక్షణ, సాధికారత, త్రాగునీటి పారిశుధ్య నిర్వహణ, స్థిరమైన మౌలిక సదుపాయాలు కల్పన, గ్రామ పంచాయితీల సామాజిక సురక్షిత, ప్రజలకు అందించే సుపరిపాలన అనే 9 అంశాలను ప్రామాణికంగా తీసుకుంటూ మెరుగైన ప్రగతిని సాధించిన గ్రామ పంచాయతీలకు జాతీయ పంచాయతీ అవార్డులను ఇస్తారు. పైన పేర్కొన్న అంశాలలో ప్రతి అంశంలో ప్రథమ స్థానంలో నిలిచిన 3 గ్రామ పంచాయతీలకు దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయత్సతత్ వికాస్ పురస్కార్‌ను అందిస్తుంది. పై 9 అంశాలలో అత్యుత్తమ పనితీరు కనబర్చిన 3 గ్రామ పంచాయితీలకు, 3 మండల పంచాయితీలకు,3 జిల్లా పంచాయితీలకు నానాజీ దేశముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్‌ను అందిస్తుంది. ఇవేకాక కొన్ని ప్రత్యేక విభాగాలలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి వాడకం, ఎలక్ట్రిక్ వెహికల్స్ వాడకాన్ని ప్రోత్సహిస్తూ పునరుత్పాదక ఇంధన వనరులను వాడి గ్రామాన్ని కర్బన రహితంగా చేయడంలో కృషి చేసిన గ్రామాలకు క్లైమేట్ యాక్షన్ స్పెషల్ పంచాయత్ అవార్డు, సొంత వనరులతో గ్రామ ఆదాయాన్ని పెంచే గ్రామ పంచాయితీలకు ఆత్మనిర్భన్ పంచాయత్ స్పెషల్ అవార్డు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో సంస్థాగత సహకారం అందించే గ్రామ పంచాయితీలకు గ్రామ్ పంచాయత్ క్షమతా నిర్మాన్ సర్వోత్తమ్ సంతాన్ పురస్కార్ అవార్డులు ప్రతి సంవత్సరం జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవం రోజున ప్రధాన చేస్తారు. 2025 సంవత్సరం జాతీయ ప్రత్యేక అవార్డుల విభాగంలో తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లాలోని యాచారం మండలం 'మల్' గ్రామపంచాయతీ 67 లక్షలు వారాంతం జరిగే పశువుల సంత నిర్వహణ ద్వారా,3.75లక్షలు షాపింగ్‌కాంప్లెక్స్ అద్దెల ద్వారా, విద్యుదీకరణ, పారిశుధ్య పన్నుల ద్వారా మొత్తంగా 3200 జనాభాకు తలసరి ఆదాయంగా సుమారు 2954 రూపాయలు స్వీయ ఆదాయాన్ని సమకూర్చి దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుస్తూ ఆత్మనిర్భన్ పంచాయత్ స్పెషల్ అవార్డు 2025కు ఎంపికైంది. ఇదే స్ఫూర్తితో ఎన్నికల్లో గెలుపు కోసం పోటీ పడిన్నట్టుగానే గెలిచిన తరువాత తమ పంచాయితీలను ఉత్తమంగా తీర్చిదిద్ది దేశంలోనే అత్యున్నత స్థాయికి తీసుకెళ్లడంలో పోటీ పడాలి. ప్రజలు కూడా డబ్బు, మందు వంటి తాత్కాలిక ప్రయోజనాలకు ఆకర్షణ కాకుండా ఐదు సంవత్సరాలు గ్రామ భవిష్యత్తుకు విధులు సక్రమంగా నిర్వర్తించే, నిధులను సమర్థంగా ఉపయోగించే, గ్రామ సమస్యలపై పోరాడే అర్హత గల నాయకత్వాన్ని ఎన్నుకోవాలనే ఆలోచన చేయాలి. అప్పుడే దేశానికి సంపూర్ణ గ్రామీణ స్వరాజ్యం దక్కుతుంది. ●

# పిల్లలపై సాంకేతిక ఉపకరణాల ప్రభావం

మా నవ జన్మను ప్రసాదించిన తల్లిదండ్రులు నిత్యంపూజ్యనీయులు. ప్రతీ వ్యక్తికి తల్లిదండ్రులే దైవ స్వరూపాలు. మనల్ని కంటికి రెప్పలా కాపాడుతూ మన ప్రగతికి పరితపిస్తూ, అవిశ్రాంతంగా పనిచేస్తుంటారు. మన అభ్యున్నతి కోసం వారు తమ సమయాన్ని, శ్రమను ధారపోస్తారు. పిల్లలు సంతోషం కోసం ఎన్నో త్యాగాలు చేయడం వారికి పరిపాటి. వారు కోరుకునేది కేవలం మన అభ్యున్నతి మాత్రమే. ప్రతీ వ్యక్తి ప్రగతిలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకం. నేటి తరం సాంకేతికంగా ముందుకెళుతోంది. అదే సమయంలో మారుతున్న సమాజ పోకడలు, సాంకేతిక విస్తృతి పెను సవాళ్లను విసురుతోంది. నిర్మల మనస్సుతో సమాజంలోకి అడుగుపెడుతున్న బుడతలు తమకు తెలియకుండానే విషవలయంలో చిక్కుకుంటున్నారు. మంచి, చెడులను తెలుసుకునే వయస్సులోనే చెడువైపు ఆకర్షితులైపోతున్నారు. కుటుంబాలు చిక్కిపోవడం, తల్లిదండ్రులిద్దరూ ఉద్యోగాలు చేయాల్సిన పరిస్థితులు కూడా దీనికి కారణంగా మారుతున్నాయి. వారు తగినంత సమయం చిన్నారులకు కేటాయించలేని పరిస్థితులు, వృత్తిపరమైన ఇబ్బందులు వారిని కొంత సంకట స్థితిలోకి నెట్టేస్తున్నాయి. అదే సమయంలో చిన్నారులు టెలివిజన్‌లు, సెల్ ఫోన్‌లకు అలవాటు పడి, మెల్లగా బానిసలుగా మారిపోతున్నారు. ఆట పాటలకు స్థలం లేకపోవడం, స్నేహితుల సంఖ్య తగ్గిపోవడంతో వీరు తమకు తెలియకుండానే ఎలక్ట్రానిక్ వస్తువుల వలయంలో చిక్కిపోతున్నారు. అదే సమయంలో ఇంటర్నెట్ వినియోగం పెరగడం, ప్రతీ ఇంటిలో స్మార్ట్ ఉపకరణాలు పెరగడం కొంత మేలు చేస్తున్నా తెలియకుండానే ఎంతో విషాన్ని చిన్నారులలో నింపే

డాక్టర్ వి.వి.ఎస్.వి నరసింహం

స్తున్నాయి. కుటుంబంతో సంబంధం లేనంతగా చిన్నారులు వీడియో గేమ్‌లకు అలవాటు పడటం ఇటీవల అధికంగా కనిపిస్తోంది. ఇటువంటి వ్యక్తులలో మానవ సంబంధాలు పూర్తిగా మందగించడం, వివరీత ధోరణులు, క్రోధ ప్రవృత్తి పెరిగిపోతున్నాయి. మరొకవైపు చిన్నారులు తమకు తెలియకుండానే తమ వయసుకు మించిన, చూడకూడని అంశాల



ను చూడటం, తెలుసుకోవడం జరుగుతోంది. వీటిలో వారి ప్రమేయం లేకుండానే సామాజిక మాధ్యమాలు, యూట్యూబ్ వీడియోలు, రీల్స్ రూపంలో వారిని ఈ విష ప్రపంచంలోకి లాగేస్తున్నాయి. నెమ్మదిగా ఆవి తమ కంటెట్ డోస్‌ని పెంచుతూ వారిని పూర్తిగా వీటికి బానిసలుగా మార్చుతున్నాయి. స్మార్ట్‌ఫోన్‌లో తాము చూసిన విషయాలు బయట చేయాలనే తపన, ఆలోచనలు చిన్నారులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. వీరు ప్రపంచాన్ని పూర్తిగా తెలుసుకునే సమయంలో వారు తెలియకుండా చెడు మార్గంలోఅడుగులు వేగంగా వేసేస్తున్నారు. వీరిని నిరంతరం గమనించి, మార్గ నిర్దేశం చేయాల్సిన తల్లిదండ్రులు ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నావెనక్కి తీసుకురాలేని నష్టం నేటితరం చిన్నారుల విషయంలో జరిగిపోతోంది. ప్రాథమిక పాఠశాలస్థాయి విద్యార్థులలో సైతం ఇటీవల ఇటువంటి అడల్ట్ కంటెట్‌కి సంబంధించిన అంశాలను వీక్షించడం, తరచూ వాటిని చూడటం పరిపాటిగా మారిపోతోంది. ఇదివారి మానసిక పరిస్థితిని ప్రభావితం చేయడం, విద్యలో దృష్టి సారించలేక పోవడం వంటి విపరీత చర్యలకు కారణంగా మారిపోతోంది. చిన్నారులను నిరంతరం గమనిస్తూ వారి సమస్యలను వింటూ, వారికి సూచనలు అందించే పెద్దతరం ఎంతోఅవసరం. అటువంటి పెద్ద తరం మన ఇంటిలో లేనప్పుడు తల్లతండ్రులే తమ పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించే విధంగా నడచుకోవాలి. భార్యభర్తలిద్దరూ నిత్యం తమపిల్లలతో కొంత సమయంగడపడం, వారి ఆలోచనలు,ఆకాంక్షలు తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అదే సమయంలో వారు చెడు ఆలోచనలు, ధోరణులదిశగా అడుగులు వేయకుండావారికి సున్నితంగా మార్గ నిర్దేశం చేయాలి. అప్పటికే వారు చెడుమార్గంలో అడుగులు వేసినా పెద్ద మనసుతో అర్థంచేసుకుని, వారిని సక్రమ మార్గంలో నడిపించాలి.చిన్నారులు సైతం ఒక చిన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. తల్లిదండ్రులకు ధైర్యంగా చెప్పగలిగే పనులను మాత్రమే వారుచేయాలి. తల్లిదండ్రులకు చెప్పుకోలేని పనులు ఎప్పుడూ వారుచేయరాదు. ఏదైనా పని చేయాలనిపిస్తే ముందుగా తల్లిదండ్రులకు ఆ విషయంచెప్పి వారి సలహా, సూచనలు తీసుకోవాలి. అప్పుడు ఎటువంటి నష్టం జరగదు. ఏం జరుగుతుందిలే అనే నిర్లక్ష్య ధోరణితో తల్లిదండ్రులకు చెప్పకుండా పరిపక్వత లేని వయసులో మనసుకు నచ్చినది చేసేద్దామని అడుగేస్తే...భవిష్యత్తును చేజేతులా అంధకారంలో నెట్టేసినట్టే. ●

# ప్రైవేటు టీచర్ల బాధలు పట్టించుకోరా?

గురువును దైవంగా భావించే సమాజం మనది. విద్యార్థులకు అక్షర భిక్షను పెట్టి వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా మలచే పవిత్రమైన ఉపాధ్యాయులంటే అందుకే అందరికీ ఎనలేని గౌరవం. తెలుగు రాష్ట్రాలలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే టీచర్ల కంటే 38శాతం ఎక్కువటీచర్లు ప్రైవేటు స్కూళ్లలో పనిచేస్తున్నారు.అనధికారిక లెక్కల ప్రకారం రెండు తెలుగురాష్ట్రాలలో సుమారు 3లక్షలమంది పైగా ప్రైవేట్ టీచర్లు ఉన్నట్లు తెలుస్తోంది.వీరిలో 60శాతంమంది కనీస ఉద్యోగ భద్రత, పీఎఫ్ వంటి కనీస సౌకర్యాలకు నోచుకోకుండా బతుకు బండిని నెట్టుకొస్తున్నారంటే నమ్మాల్సిందే. టీచర్ గ్రాడ్యుయేట్ ఎన్నికలు తప్ప మిగిలిన ఏ సందర్భంలోనూ రాష్ట్ర ప్రభుత్వాలు తమను పట్టించుకోలేదని, ఏపీ, తెలంగాణలోని ప్రస్తుత ప్రభుత్వాలైనా తమ సమస్యల మీద దృష్టి పెట్టాలని వారంతా కోరుతున్నారు. వినటానికి కాస్త ఇబ్బందిగా ఉన్నా ప్రైవేటు టీచర్ల జీవితాలు ఈ రోజు వెట్టిచాకిరి బానిసలకంటే దౌర్భాగ్యంగా ఉన్నాయి. గత పదేళ్లలో ప్రైవేటు స్కూళ్ల మీద రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా పట్టు కోల్పోయింది. వీధికొక స్కూలు వస్తున్నా, వాటిలో అనుమతులున్నవెన్నో తెలియని పరిస్థితి. వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేసే ఈ స్కూళ్లలో రోజంతా నిలబడి పనిచేసే గొంతుపోయేలా పాఠాలు చెప్పే టీచర్లలో సగం మందికి ఉపాధి హామీ కూలీకి దక్కే వేతనం దక్కటం లేదు. వీరిలో చాలామంది ఏళ్ల తరబడి టీచరు నోటిఫికేషన్లు లేక, వయసు దాటిపోయి, సమీపంలోని ప్రైవేటు స్కూల్స్‌లో పని చేస్తూ చాలీచాలని జీతంతో కుటుంబాలను పోషించుకుంటున్న వారు కొందరైతే.. ఉపాధ్యాయ వృత్తిపై ఉన్న గౌరవంతో రాజీపడుతూ బతికేవారు మరికొందరు. ప్రైవేటు స్కూళ్లలో టీచర్లకు మార్చి నెల వచ్చిందంటే నరకం గుర్తుకు వస్తుంది. స్కూలు సమయం తర్వాత వీరు విద్యార్థుల ఇండ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులను ఒప్పించి,

గోరంట్ల శివరామకృష్ణ

అడ్మిషన్లు చేయించాలి. మేనేజ్‌మెంట్ వారు చెప్పినన్ని అడ్మిషన్లు చేయని టీచర్లకు వచ్చే ఏడాది ఉద్యోగం లేనట్లే. ఎలాగూ ఏప్రిల్, మే వేతనాలు ఇవ్వరు గనుక.. మరో మార్గం లేక టీచర్లు ఇంటింటికీ తిరగాల్సి వస్తోంది. ఒంటిపూట బడుల రోజుల్లో ఎర్రటి ఎండల్లో వీరిని అడ్మిషన్ల కోసం పంపే మేనేజ్‌మెంట్లు వీరి వేతన పెంపుదగ్గరకు వచ్చేసరికి



మీ తరగతిలో పిల్లలకు మంచి మార్కులు రాలేదు అంటూ గొణగటం మామూలే. మన సమాజంలో ఏ సంఘం లేకుండా.. ఎవరికి వారే అన్నట్లు పనిచేసే ఉద్యోగులు ఎవరైనా ఉన్నారంటే అది ప్రైవేటు టీచర్లే. కాబట్టి తమ సమస్యలపై వీరు కలిసి కట్టుగా పోరాటం చేయలేకపోతున్నారు. ప్రయివేటు టీచర్స్ ఎవరైనా సంఘం పెట్టినట్టు తెలిసినా, తమ పాఠశాలలో పని చేసే టీచర్లు అందులో చేరినా వారి ఉద్యోగాన్ని తొలగించటమే కాకుండా, వారికిమరే ప్రైవేటుస్కూల్లో ఉద్యోగం రాకుండా యాజమాన్యాలు చేయటం ఇక్కడచాలా కామన్‌గా జరిగే వ్యవహారం. కనుక పోరుబాట పట్టి కుటుంబాన్ని పస్తులుంచలేక వీరంతా ఏసంఘంలోనూ చేరేందుకు ముందుకు రాలేని దుస్థితి నెలకొంది. ప్రైవేటు స్కూల్స్‌లో నెలకు ఒక సెలవు కంటే ఎక్కువ పెడితే వేతనం కట్ చేయటం కామన్. నెలలో వచ్చే 4 ఆదివారాలు పోనూ ఒక సెలవు మాత్రమే ఉండే ఈ స్కూళ్లలో అంతకంటే ఎక్కువ సెలవులు పెరిగితే శాలరీకోసిపారేస్తారు. చాలా స్కూళ్లలో ఆదివారానికి ముందు, తర్వాతి రోజు సెలవుపెడితే.. రెండు రోజుల జీతం కట్. అనారోగ్యం గానీ అత్యవసరంగా సెలవు కోరితే ఇచ్చే అవకాశం బహు తక్కువ. గ్రామం, మండలం స్థాయిలో ఉన్న ప్రైవేటు స్కూళ్లలో రోజుకు 9 గంటలపాటు పనిచేసే టీచర్లలో సగం మంది వేతనాలు రూ. 9 నుంచి 12 వేల మధ్యనే ఉన్నాయి. ఇక పదో తరగతి పిల్లలకు బోధించే టీచర్లు రాత్రి 8 గంటల వరకు బడిలో ఉండాల్సిందే. దీనికి అదనంగా చెల్లించేది ఏమీ ఉండదు. స్కూలు యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర 12 నెలల ఫీజులు వసూలు చేస్తారు. కానీ టీచర్లకు మాత్రం పది నెలలకే జీతం అందుతుంది. ఏప్రిల్, మే నెలలకూ వేతనం ఇచ్చే స్కూళ్లమొత్తం తెలంగాణలో కేవలం 5శాతం మాత్రమేనంటే నమ్మాల్సిందే. తెలంగాణలోని వందలో 20 శాతం స్కూళ్లలో టీచర్లకి పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు కూడా లేవు. వీరికి నేరుగా వేతనాన్ని నగదు రూపంలో అందిస్తున్నారు. దీనివల్ల వీరికి ప్రభుత్వ పరంగా అందే వైద్యసదుపాయం, మెటర్నిటీ లీవ్ వంటివి ఏమీ అందవు. ఇక కరోనా సమయంలో ప్రైవేటు టీచర్లు పడిన పాట్లు అన్నీఇన్నీ కావు. గత పదేళ్లలోప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు మరింతగా ప్రైవేటు టీచర్ల కష్టాన్ని దోచుకుంటున్నాయి. కళ్లముందు ఇంత జరుగుతున్నా,విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవటం లేదు.ఎమ్మెల్సీ ఎన్నికల వేళ తప్ప రాజకీయ పార్టీలు ప్రైవేటు టీచర్ల సమస్యల్ని ప్రస్తావించకపోవటం దురదృష్టకరం. ఇకనైనా కొత్తగా ఏర్పడిన ప్రభుత్వాలు తగినచర్యలు తీసుకుని, ప్రైవేటుస్కూళ్ల యాజమాన్యాలను కట్టడి చేయటంతోబాటు ఇక్కడ పనిచేసే టీచర్ల సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలి. ●

# ‘వందేమాతరా’నికి 150యేళ్లు

నేడు లోక్‌సభలో ప్రత్యేక చర్చ

పాల్గొననున్న ప్రధాని మోదీ

రేపు రాజ్యసభలో

చర్చించనున్న సభ్యులు

‘సర్’పై కూడా రేపు

దిగువ సభలో విస్తృత చర్చ

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** ‘వందేమాతరం’ 150 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా సోమవారం లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరుగనుంది. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఈ చర్చను ప్రారంభించనున్నారు. దేశభక్తి గీతానికి సంబంధించిన అనేక అంశాలను మోదీ ప్రస్తావించనున్నారు.



బంకిం చంద్ర చటర్జీ రాసిన ‘వందేమాతరం’ గీతం 1875 నవంబరు 7న సాహిత్య పత్రిక బంగదర్శన్‌లో మొదటగా ప్రచురించబడింది.

ఇది స్వాతంత్య్ర పోరాటానికి చేసిన కృషి, దాని చారిత్రక ప్రాముఖ్యత, ప్రస్తుత ఔచిత్యాన్ని కూడా ప్రధాని మోదీ తన ప్రసంగంలో ప్రధానంగా ప్రస్తావించే అవకాశముంది. ప్రస్తుతం రాజ్యసభలో వందేమాతరంపై చర్చను మంగళవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభించే అవకాశముంది. వందేమాతరం చర్చకు సంబంధించిన షెడ్యూల్ ప్రకారం లోక్‌సభలో మొత్తం 10 గంటలల్లో ఎన్డీఏ సభ్యులకు మూడు గంటలు కేటాయించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు ముందుకు రాజ్యసభ సెక్రటేరియట్ పార్లమెంటు లోపల ‘వందేమాతరం’, జైహింద్ వంటి వ్యక్తీకరణలను ఉపయోగించకుండా ఉండాలన్న నోట్‌పై అధికార, విపక్ష సభ్యుల మధ్య రాజకీయ ఘర్షణ చోటుచేసుకుంది. అలాగే ఇటీవల ప్రధాని మోదీ, వందేమాతరం గీతానికి సంబంధించిన కాంగ్రెస్‌పై ఆరోపణలు గుప్పించారు. ప్రధానంగా 1937లో ఫైజాబాద్‌లో జరిగిన పార్టీ సమావేశంలో కాంగ్రెస్ అసలు పాట నుండి ముఖ్యమైన చరణాలను తొలగించిందని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ నిర్ణయం విభజనకు బీజాలు నాటిందని, జాతీయ గీతాన్ని ముక్కలుగా చేసిందని ప్రధాని మోదీ తీవ్ర ఆరోపణలు చేశారు. అయితే, ఈ నిర్ణయం రవీంద్రనాథ్ ఠాగూర్ సలహా మేరకు జరిగిందని, ఇతర వర్గాలు, విశ్వాసాల సభ్యుల భావాలను కాంగ్రెస్ గౌరవించిందని, గౌరవిస్తోందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని మోదీ ఆరోపణలు తిప్పికొట్టారు. ఈ నేపథ్యంలో ‘వందేమాతరం’పై పార్లమెంట్‌లో ప్రత్యేక చర్చపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.



## సరిహద్దు రహదారులు.. జాతీయ భద్రతకు జీవనాధారాలు

రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**లేహ్, డిసెంబరు 7:** ‘సరిహద్దు రహదారులు.. జాతీయ జీవనాధారాలు’ అని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. అత్యవసర సమయాల్లో సత్వరం స్పందించేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. దేశవ్యాప్తంగా కీలక ప్రాంతాల్లో రూ. 5,000 కోట్లతో బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బీఆర్ఓ) నిర్మించిన 125 ప్రాజెక్టులను ఆదివారం ఆయన జాతికి అంకితం చేశారు. సరిహద్దుల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చెప్పడానికి ఈ ప్రాజెక్టులే ఉదాహరణలని అన్నారు. కేంద్ర పాలిత ప్రాంతాలైన లద్దాఖ్, జమ్మూ, కశ్మీర్‌తోపాటు సరిహద్దు రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, పశ్చిమబెంగాల్, మిజోరంలలో పూర్తయినట్లుగా 28 రహదారులు, 93 వంతెనలు, మరో నాలుగు ఇతర ప్రాజెక్టులను బిఆర్ఓ నిర్మించింది. ప్రాజెక్టుల ప్రారంభోత్సవం సందర్భంగా జమ్మూ కాశ్మీర్‌లోని లేహ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడారు. మన సైనికుల శౌర్యం,ధైర్యం మనందికీ స్ఫూర్తి అని, దేశ సేవలో ప్రాణాలు కోల్పోయిన వీరులకు ఈ ప్రాజెక్టులు అంకితమని అన్నారు. రోడ్డు నెట్‌వర్క్, రియల్‌టైమ్ కమ్యూనికేషన్, ఉపగ్రహ ఆధారిత నిఘా తదితర సౌకర్యాలు మన సైనికులను మరింత వేగంగా, సమర్థంగా పని చేసేందుకు దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్‌కు అనుగుణంగా నూతన సాంకేతికను వినియోగించి, సకాలంలో ప్రాజెక్టులు పూర్తి చేసినందుకు ‘బిఆర్ఓ’ను రాజ్‌నాథ్‌సింగ్ అభినందించారు. సాయుధ బలగాలతోపాటు బిఆర్ఓ సిబ్బంది, సరిహద్దు ప్రాంతాల పౌరులు జాతీయ భద్రతలో భాగస్వాములవుతున్నారని కితాబిచ్చారు. ఇదే స్ఫూర్తి కొనసాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా లద్దాఖ్‌లోని దర్బుక్-శ్యోక్-దౌలత్ బేగ్ ఓల్డీ మధ్య 920మీటర్ల పొడవున నిర్మించిన సొరంగం గురించి రాజ్‌నాథ్‌సింగ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇదో ఇంజినీరింగ్ అద్భుతమని కొనియాడారు. వాతావరణపరంగా ఎలాంటి క్లిష్టపరిస్థితులు ఎదురైనా రవాణాకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా దీనిని నిర్మించినట్లు చెప్పారు. అంతేకాకుండా హిమపాతాల సమయంలోనూ సైన్యం ఆయుధాలు రవాణా చేసేందుకు ఇదివ్యూహాత్మకంగా ఉపయోగపడుతుందన్నారు.



## బాబ్రీ తరహా మసీదు నిర్మాణానికి బెంగాల్‌లో శంకుస్థాపన

**ముర్షిదాబాద్,డిసెంబరు 7:** టీఎంసీనుంచి సస్పెండ్ అయిన ఎమ్మెల్యే హుమయూన్ కబీర్ ముర్షీదాబాద్‌లో బాబ్రీ మసీదు తరహాలో కట్టడం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బెంగాల్‌లో బాబ్రీ మసీదు శంకుస్థాపన వ్యవహారంపై బీజేపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. పశ్చిమబెంగాల్ ప్రభుత్వం పోలరైజేషన్‌కు పాల్పడుతోందని, బాబర్ పేరుతో ఎలాంటి కట్టడాన్నయినా భారత్ వ్యతిరేకిస్తుందని అన్నారు. అయితే బీజేపీ వాదనను హుమయూన్ కబీర్ తోసిపుచ్చారు. మసీదు నిర్మాణం తన హక్కు అని, తాము రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఏమీ చేయడం లేదని చెప్పారు. ఎవరైనా మందిరం, చర్చి నిర్మించుకోవచ్చుని, తాను మసీదు నిర్మిస్తున్నానని చెప్పారు. రూ.300 కోట్ల అంచనా వ్యయంతో ఈ నిర్మాణం చేపడతామని, అందులో ఒక ఆసుపత్రి, గెస్ట్ హౌస్, మీటింగ్ హాల్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. అదేవిధంగా గ్రేటర్ హైదరాబాద్‌లో కూడా బాబ్రీ మసీదు రిప్లికాను నిర్మిస్తామని అందులో పలు సంక్షేమసంస్థలు కూడా ఉంటాయని ముస్లిం సంస్థ ఒకటి ప్రకటించింది. ఎప్పుడు, ఎక్కడ, ఎలా నిర్మింస్తామన్న వివరాలు త్వరలోనే ప్రకటిస్తామని సంస్థప్రతినిధి తెలిపారు.

## పనివేళలు ముగిసాక.. ఆఫీస్ కాల్స్ స్పందించకుండా ఉండేందుకు ప్రైవేటు బిల్లు

లోక్‌సభలో ప్రవేశపెట్టిన

ఎన్సీపీ పవార్ ఎంపి

సుప్రియా సూలే

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** ఉద్యోగుల పనిభారాన్ని తగ్గించి, వారికి మెరుగైన జీవితాన్ని అందించే లక్ష్యంతో లోక్‌సభలో ఒక కొత్త ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టారు. పనివేళలు ముగిసిన తర్వాత, సెలవు రోజుల్లో వచ్చే ఆఫీస్ ఫోన్ కాల్స్, ఈమెయిల్స్‌కు స్పందించకుండా ఉండే హక్కును ఉద్యోగులకు చట్టబద్ధంగా కల్పించాలనేది ఈ బిల్లు ప్రతిపాదన. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్‌చంద్ర పవార్) ఎంపీ సుప్రియా సూలే లోక్‌సభలో రైట్ టు డిస్‌కనెక్ట్ బిల్లు, 2025ను ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రకారం ఉద్యోగుల హక్కులను పరిరక్షించేందుకు



ప్రత్యేకంగా ఒక ఉద్యోగుల సంక్షేమ అథారిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. డిజిటల్ యుగంలో పెరిగిపోతున్న పని ఒత్తిడిని తగ్గించి, ఉద్యోగులకు మెరుగైన పనిజీవిత సమతుల్యతను కల్పించడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని సుప్రియా సూలే తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పేర్కొన్నారు. ఇదే తరహాలో కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కూడా ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించి మరో ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టారు. భారతదేశంలో 51 శాతం మంది ఉద్యోగులు వారానికి 49 గంటలకు పైగా పనిచేస్తున్నారని, 78 శాతం మంది తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పని గంటలను పరిమితం చేయడం, మానసిక ఆరోగ్యానికి మద్దతు వ్యవస్థలను ఏర్పాటు చేయడం ద్వారా ఆరోగ్యకరమైన పని వాతావరణాన్ని సృష్టించాలని ఆయన తన బిల్లు ద్వారా కోరారు. అయితే, ఈ బిల్లులు ప్రైవేట్ మెంబర్ బిల్లులు కావడం గమనార్హం. మంత్రులు కాకుండా ఇతర ఎంపీలు ప్రవేశపెట్టే బిల్లులను ప్రైవేట్ మెంబర్ బిల్లులు అంటారు. సాధారణంగా పార్లమెంటులో ఇలాంటి బిల్లులు చట్టరూపం దాల్చడం చాలా అరుదు. ప్రభుత్వం ఇచ్చే సమాధానం తర్వాత చాలావరకు వీటిని ఉపసంహరించుకుంటారు.

## మొసాద్‌కు కొత్తచీఫ్ రోమన్ గోఫ్‌మాన్



**జెరూసలెం, డిసెంబరు 7:** ప్రపంచంలోనే అత్యంత భయంకరమైన నిఘా సంస్థ ఇజ్రాయెల్ మెసాద్‌కు కొత్తచీఫ్ వచ్చారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు గతనెల 4న తన సైనిక కార్యదర్శిని ఆదేశ నిఘా సంస్థ మొసద్ తదుపరి అధిపతిగా ఎంపికచేసారు. ఈ కొత్త అధిపతి ఎప్పుడూ నిఘా విభాగంలో లేరు. ఆయనకు ఎలాంటి నిఘా నేపథ్యంకూడా లేదు. ఈ అధిపతిపేరు మేజర్‌జనరల్ రోమన్ గోఫ్‌మాన్. గూఢచారిసంస్థ మొస్సాద్ అధిపతిగా గోఫ్‌మన్‌ను నియమించాలనే నిర్ణయాన్ని ఇజ్రాయెల్ పిఎంఒ ప్రకటించింది. ప్రస్తుత మొసాద్‌చీఫ్ డేవిడ్ బార్నియా స్థానంలో ఆయనను నియమిస్తారని వెల్లడించారు. డేవిడ్ బార్నియా ఐదేళ్ల ఎదవీకాలం జూన్ 2026లో ముగుస్తుంది. మొసాద్‌చీఫ్‌గా గోఫ్‌మన్‌పేరు ప్రకటించిన కొన్ని గంటల్లోనే ఇజ్రాయెల్‌సైన్యం దక్షిణ లెబనాన్‌లోని హిజ్బుల్లా ఆయుధనిల్వ స్థావరాలపైదాడులుచేసింది. బెలారస్‌లో 1976 లో జన్మించిన గోఫ్‌మన్ 14 ఏళ్ల వయసలో ఇజ్రాయెల్ వచ్చాడు. తర్వాత 1995లో ఇజ్రాయెల్‌సైన్యం ఆర్మర్డ్ కార్ప్స్‌లో చేరి సుదీర్ఘ కాలంగా సైనిక జీవితం కొనసాగిస్తున్నారు. 2023 అక్టోబరు ఏడున ఇజ్రాయెల్‌పై హమాస్‌దాడి షురు చేసినపుడు గోఫ్‌మన్ ఇజ్రాయెల్ జాతీయ పదాతిదళ శిక్షణాకేంద్రం కమాండర్‌గా ఉన్నారు. గాజా సరిహద్దుకు సమీపంలోని దక్షిణ ఇజ్రాయెల్‌నగరమైన స్డెరోట్‌లో హమాస్ ఉగ్రవాదులతోజరిగిన ఘర్షణలో తీవ్రగాయాలపాలయ్యారు. తర్వాత ఏప్రిల్ 2024లో నెతన్యాహు మంత్రివర్గంలో చేరారు. ఇజ్రాయెల్‌మజత జియోనిస్ట్ ఉద్యమ సభ్యుడు డేవిడ్‌ఋ దేశీయభద్రతా సంస్థకు అధిపతిగా నియమించారు. నెతన్యాహు మరో సారి జాతీయవాద అభిప్రాయాలకు దగ్గరగా ఉండే వ్యక్తినే ఇజ్రాయెల్ యొక్క అతిపెద్ద నిఘా సంస్థకు అధిపతిగా నియమించుకున్నారు.

## కోల్‌కతాలో సామూహిక గీతా పారాయణం: లక్షలాది మంది హాజరు

**కోల్‌కతా, డిసెంబరు 7:** పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతా ఆదివారం శ్రీకృష్ణ నామస్మరణ, శంఖ నాదాలతో మార్మోగింది. చారిత్రక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సామూహిక గీతా పారాయణానికి లక్షలాది మంది హాజరయ్యారు. ‘సనాతన సంస్కృతి సంసద్’ అనే సంస్థ ‘ఐదు లక్షల స్వరాలతో గీతా పారాయణం’ పేరిట ఈ భారీ కార్యక్రమాన్ని నిర్వహించింది. బెంగాల్‌తో పాటు పరిసర రాష్ట్రాల ప్రజలు, వివిధ మఠాలకు చెందిన సాధువులు తదితరులు పెద్దఎత్తున తరలివచ్చారు. దేశంలోనే ఇది అతిపెద్ద సామూహిక గీతా పారాయణమని భావిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్ సివి ఆనందబోస్, కేంద్రమంత్రి సుకాంత మజుందార్ తదితరులు పాల్గొని భగవద్గీత శ్లోకాలు పఠించారు. తర్వాత శాంతి, అహింసల గురించి



మాట్లాడారు. రాష్ట్ర ఆధ్యాత్మిక వారసత్వాన్ని మరోసారి గుర్తు చేసేందుకు, పవిత్ర గ్రంథాల ద్వారా సామాజిక సామరస్యాన్ని ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. రద్దీ నిర్వహణ, భద్రత, అత్యవసర వైద్యసేవల కోసం విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి 6.5 లక్షల మందికిపైగా హాజరైనట్లు బిజెపి ప్రతినిధి అమిత్ మాలవీయ ‘ఎక్స్’ వేదికగా వెల్లడించారు.

## మళ్లీ బద్దలయిన కిలవేయ అగ్నిపర్వతం

**హవాయి, డిసెంబరు 7:** అగ్రరాజ్యం అమెరికాకు చెందిన హవాయి ద్వీపంలో అత్యంత క్రియాశీల అగ్నిపర్వతాల్లో ఒకటైన కిలవేయ మరోసారి విస్ఫోటనం చెందింది. అగ్నిపర్వతం నుంచి పెద్ద ఎత్తున లావా ఉబికివస్తోంది. వెయ్యి అడుగుల ఎత్తు వరకు ఎగసిపడుతోంది. అమెరికా కాలమానం ప్రకారం శనివారం ఉదయం అగ్నిపర్వతం బద్దలైనట్టు అధికారులు తెలిపారు. హవాయి జాతీయ ఉద్యానవనం లోపల ఉన్న కాల్డెరాలోనే లావా నిలిచి పోయిందని స్పష్టం చేశారు. అయినప్పటికీ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. గత ఏడాది డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు కిలవేయ అగ్నిపర్వతం 38 సార్లు విస్ఫోటనం చెందింది.



# గోవా నైట్‌క్లబ్‌లో అగ్నిప్రమాదం

25కు చేరిన మృతుల సంఖ్య

రాష్ట్రపతి, ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

ఒక్కొక్కరికి రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా

ప్రమాదం కాదు మర్డర్: రాహుల్‌గాంధీ





**పనాజీ, డిసెంబరు 7:** గోవాలో ఓ నైట్‌క్లబ్‌లో చెలరేగిన అగ్నికీలల్లో నలుగురు పర్యాటకులు, 14 మంది సిబ్బందితో సహా 25 మంది మృతి చెందారు. శనివారం అర్ధరాత్రి చోటుచేసుకున్న ఈ అగ్నిప్రమాదంలో భారీగా ఆస్తినష్టం సంభవించింది. గోవా రాజధాని పనాజీకి 25కిలోమీటర్ల దూరంలోని అర్పోరా గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరిగిందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ తెలిపారు. ఉదయం ఘటనా స్థలాన్ని సందర్శించిన బాధితులను పరామర్శించారు. నైట్‌క్లబ్ మేనేజర్‌ను అరెస్టు చేశారని, యజమానిపై అరెస్ట్ వారెంట్ జారీ అయ్యిందని, ఘటనపై మెజిస్టీరియల్ విచారణకు ఆదేశించినట్లు సిఎం ప్రమోద్ సావంత్ తెలిపారు. గవర్నర్ పి.అశోక్ గజపతిరాజు ఆదివారం ఉదయం ఆస్పత్రిని సందర్శించి క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం, మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులు సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. సిఎం ప్రమోద్ సావంత్‌కు ప్రధాని మోడీ ఫోన్ చేసి, ఘటనపై ఆరా తీశారు.

గోవా నైట్‌క్లబ్ ప్రమాదంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తీవ్రంగా స్పందించారు. దీనిని ‘భద్రతా పరంగా నేరపూరిత వైఫల్యం’ అని అభివర్ణించారు. ఈ విషాద ఘటన ‘ప్రమాదం కాదు, హత్య’ అని నొక్కిచెప్పారు. సమగ్ర దర్యాప్తు చేసి దోషులను కఠినంగా శిక్షించాలని రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు.





## జనవరిలో భారత్‌కు జెలెన్‌స్కీ

ఆయన న్యూఢిల్లీ పర్యటనపై ప్రపంచ దేశాల ఆసక్తి

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ జనవరిలో భారత్ పర్యటనకు వస్తున్నారు. అయితే, తేదీలపై ఇంకా అధికారిక ప్రకటన విడుదల కావలసి ఉంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ డిసెంబర్ 4-5తేదీల్లో న్యూఢిల్లీ పర్యటనను ముగించుకొని వెళ్లారు. ఈ నేపథ్యంలోనే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పర్యటనపై ప్రపంచ దేశాలు ఆసక్తి నెలకొంది. భారత విదేశాంగ అధికారుల కథనం ప్రకారం, రాబోయే జనవరిలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ భారత్ సందర్శనను షెడ్యూల్ చేయడానికి చర్యలు తీసుకుంటోంది. తాజాగా రష్యా అధ్యక్షుడు పుతిన్ వచ్చి వెళ్లినందున, ఉక్రెయిన్ అధ్యక్షుడి పర్యటనకు సంబంధించి షెడ్యూల్ ఖరారుపై భారత విదేశాంగ శాఖ జెలెన్‌స్కీ కార్యాలయంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు అధికార వర్గాలు వివరించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శాంతి ప్రణాళిక ప్రకటించిన నేపథ్యంలో ఇరుదేశాల అధినేతలు భారత్ పర్యటనపై ప్రపంచ దేశాలు ఆసక్తి కనబరచడం విశేషం.

## ఇండియా భర్తపై పాకిస్థాన్ భార్య ప్రధాని మోడీకి ఫిర్యాదు





**ఇస్లామాబాద్, డిసెంబరు 7:** తన భర్త తనను పాకిస్థాన్‌లో వదిలేసి, రహస్యంగా ఢిల్లీలో మరో పెళ్లికి సిద్ధమవుతున్నాడని ఓ పాకిస్థానీ మహిళ ఆరోపించారు. తనకు న్యాయం చేయాలంటూ ఆమె ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వీడియో ద్వారా విజ్ఞప్తి చేశారు. కరాచీకి చెందిన నికితా నాగ్‌దేవ్ అనే మహిళ, తన భర్త విక్రమ్ నాగ్‌దేవ్‌పై ఈ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇండోర్‌లో దీర్ఘకాలిక వీసాపై నివసిస్తున్న పాకిస్థాన్ మూలాలున్న విక్రమ్ నాగ్‌దేవ్‌తో ఆమెకు 2020 జనవరి 26న కరాచీలో హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం జరిగింది. పెళ్లైన నెల తర్వాత, ఫిబ్రవరి 26న ఆమెను భారత్‌కు తీసుకొచ్చారు. అయితే, కొన్ని నెలలకే వీసాలో సాంకేతిక సమస్య ఉందని చెప్పి, 2020 జూలై 9న అటారీ సరిహద్దు వద్ద తనను బలవంతంగా పాకిస్థాన్‌కు పంపించేశాడని ఆమె ఆరోపించారు. అప్పటి నుంచి తనను తిరిగి భారత్‌కు పిలిపించుకోవడానికి విక్రమ్ నిరాకరిస్తున్నాడని ఆమె వాపోయారు. పెళ్లై అత్తారింటికి వచ్చిన కొద్ది రోజులకే వారి ప్రవర్తనలో మార్పు వచ్చిందని నికిత తెలిపారు. తన భర్తకు తన బంధువుల్లో ఒకరితో వివాహేతర సంబంధం ఉందని తెలిసిందని, ఈ విషయం మామగారికి చెబితే, అబ్బాయిలకు ఇలాంటివి సహజం, ఏమీ చేయలేం అని అన్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. “ఈ రోజు నాకు న్యాయం జరగకపోతే, న్యాయవ్యవస్థపై మహిళలకు నమ్మకం పోతుంది. దయచేసి నాకు అండగా నిలవండని ఆమె కరాచీ నుంచి విడుదల చేసిన వీడియోలో వేడుకున్నారు. తన భర్త ఢిల్లీకి చెందిన మరో మహిళను పెళ్లి చేసుకోబోతున్నాడని తెలియడంతో నికిత 2025 జనవరి 27న లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ కేసు మధ్యప్రదేశ్ హైకోర్టుచే అధికారం పొందిన సింధీ పంచ్ మధ్యవర్తిత్వ, న్యాయ సలహా కేంద్రం ముందుకు వచ్చింది. విచారణ అనంతరం మధ్యవర్తిత్వం విఫలమైంది. భార్యాభర్తలిద్దరూ భారత పౌరులు కానందున, ఈ కేసు పాకిస్థాన్ పరిధిలోకి వస్తుందని పేర్కొంటూ, విక్రమ్‌ను పాకిస్థాన్‌కు బహిష్కరించాలని ఆ కేంద్రం 2025 ఏప్రిల్ 30న సిఫార్సు చేసింది. గతంలో 2025 మే నెలలో ఇండోర్ సోషల్ పంచాయితీ కూడా విక్రమ్‌ను దేశం విడిచి పంపాలని సిఫార్సు చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో, ఇండోర్ కలెక్టర్ ఆశిష్ సింగ్ ఈ విషయంపై విచారణకు ఆదేశించినట్లు ధృవీకరించారు. నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



## సిఎం అభ్యర్థిగా ప్రకటిస్తే క్రియాశీల రాజకీయాల్లోకి సిద్ధూ

**చండీఘడ్, డిసెంబరు 7:** మాజీ క్రికెటర్ నవ్‌జోత్ సింగ్ సిద్ధూ తిరిగి రాజకీయాల్లోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తున్నది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పంజాబ్ కాంగ్రెస్ ఆయనను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటిస్తే రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటారని సిద్ధూ సతీమణి నవ్‌జోత్ కౌర్ సిద్ధూ పేర్కొన్నారు. ఏ పార్టీకి చెల్లించేందుకు తమ వద్ద నిధులు లేవని నవ్‌జోత్ కౌర్ వెల్లడించారు. తాము అధికారంలోకి వస్తే మాత్రం పంజాబ్‌ను బంగారు రాష్ట్రంగా మారుస్తామని చెప్పారు. మేం ఎప్పుడూ పంజాబ్, పంజాబియత్ కోసం గళం విప్పుతామని, ముఖ్యమంత్రి సీట్లో కూర్చోవడానికి రూ.500 కోట్లు చెల్లించే స్థోమత లేదని వ్యాఖ్యానించారు.

## పూరీ జగన్నాథుడికి 60వేల ఎకరాల సొంత భూమి



**పూరి, డిసెంబరు 7:** ఒడిశా రాష్ట్రంలోని పూరి జగన్నాథ ఆలయానికి రాష్ట్రంలో 60,426 ఎకరాల భూమి ఉండగా, మరో ఆరు రాష్ట్రాల్లో దాదాపు 400 ఎకరాల భూమి ఉందని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ శనివారం శాసనసభలో వెల్లడించారు. బీజేడీ ఎమ్మెల్యే సుదర్శన్ హరిపాల్ శాసనసభలో అడిగిన ఒక లిఖితపూర్వక ప్రశ్నకు సమాధా నంగా మంత్రి ఈ వివరాలు తెలియజేశారు. పూరిలోని ఈ 12వ శతాబ్దపు ఆలయాన్ని శ్రీ జగన్నాథ ఆలయ చట్టం, 1956 ప్రకారం న్యాయశాఖ నిర్వహిస్తుంది. ఒడిశాలోని 24 జిల్లాల్లో జగన్నాథుని పేరు మీద 60,426.94 ఎకరాల భూమి ఉండగా, పశ్చిమ బెంగాల్‌లో 322.93 ఎకరాలు, మహారాష్ట్ర లో28.21 ఎకరాలు, మధ్యప్రదేశ్‌లో 25.11 ఎకరాలు, ఆంధ్రప్రదేశ్ 17.02 ఎకరాలు, ఛత్తీస్‌గఢ్ 1.7 ఎకరాలు, బీహార్‌లో 0.27 ఎకరాలతో కలుపు కుని ఇతర ఆర రాష్ట్రాలలో మరో 395.25 ఎకరాల ఆలయ భూమి ఉందని ఆయన పేర్కొ న్నారు. ప్రస్తుతం 38,061.792 ఎకరాలకు సంబంధించిన సవరించిన భూమి రికార్డులు పూరిలోని శ్రీ జగన్నాథ ఆలయ అధికారుల వద్ద ఉన్నాయని మంత్రి తెలిపారు. ఆలయ భూమిని అక్రమంగా ఆక్రమించుకున్నట్లు అనేక కేసులు వెలుగులోకి వచ్చాయని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో ఆక్రమణలో ఉన్న 169 ఎకరాల భూమిని తిరిగి పొందేందుకు శ్రీ జగన్నాథ ఆలయ చట్టం కింద మొత్తం 974 కేసులు నమోదు చేసినట్లు ఆయన సభకు తెలియజేశారు.

# సంక్షిప్తంగా..

## రూ.8వేల చిరుద్యోగికి రూ.13 కోట్ల జిఎస్టీ బకాయి నోటీసులు



**చెన్నై, డిసెంబరు 7:** నెలకు రూ.8వేల జీతానికి పనిచేసే ఓమహిళకు రూ.13 కోట్ల జీఎస్టీ బకాయిలు చెల్లించాలంటూ నోటీసులు రావడం తమిళనాడులో కలకలంరేపింది.చిరుద్యోగినైన తనకు జీఎస్టీ నోటీసులు రావడం. అది కూడా ఏకంగా 13కోట్లు కట్టాలని అందులో పేర్కొనడంతో సదరు మహిళ నివ్వెరపోయింది. జీతం డబ్బులు విత్ డ్రా చేసుకోవడానికి వెళ్లినపుడు ఈ విషయం బయటపడింది. తమిళనాడులోని వెల్లూర్‌జిల్లాలో చోటుచేసుకుంది ఘటన. వెల్లూర్ జిల్లాలోని గుడియతమ్ ఏరియాలోని నగల్ ప్రాంతానికి చెందిన మహాలింగం కార్ డ్రైవర్ ఆయన భార్య యశోద ప్రైవేట్ షూ కంపెనీలో పనిచేస్తోంది. షూ కంపెనీనుంచి నెలకు రూ.8వేలు జీతంగా అందుకుంటోంది. ఇటీవల జీతం డబ్బులు డ్రాచేసుకోవడానికి బ్యాంకుకు వెళ్లగా ఆమె ఖాతాఫ్రీజ్ అయినట్లు అధికారులు తెలిపారు. ఏం జరిగిందని ఆరా తీయగా యశోద జీఎస్టీ బకాయిపడిందని తేలింది.

## చిరుతపులి దాడిలో ఐదేళ్ల బాలుడి మృతి




**కోయంబత్తూరు, డిసెంబరు 7:** తమిళనాడులోని కోయంబత్తూరు జిల్లా వాల్పారైలోని తేయాకు తోటలో చిరుతపులి దాడిలో ఐదేళ్ల బాలుడు మృతి చెందాడు. గత ఎనిమిది నెలల్లో ఈ ప్రాంతంలో చిరుత దాడిలో చిన్నారులు మరణించడం ఇది మూడోసారి కావడంతో స్థానికంగా తీవ్ర భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు, అటవీ శాఖ అధికారుల వివరాల ప్రకారం వాల్పారైలోని అయ్యర్పాడి తేయాకు ఎస్టేట్‌లో పనిచేస్తున్న అస్సాం వలస కార్మికుడి కుమారుడైన సైఫుల్ (5) తన ఇంటి ముందు ఆడుకుంటున్నాడు. ఆ సమయంలో సమీపంలోని తేయాకు పొదల నుంచి ఆకస్మాత్తుగా దూసుకొచ్చిన చిరుతపులి బాలుడిని పట్టుకుని తోటలోకి లాక్కెళ్లిపోయింది. విషయం తెలుసుకున్న తోట కార్మికులు, అటవీ శాఖ సిబ్బంది వెంటనే గాలింపు చర్యలు చేపట్టారు. కాసేపటి తర్వాత తోట లోపలి భాగంలో సైఫుల్ మృతదేహాన్ని గుర్తించారు. చిరుత దాడి చేసిన ఆనవాళ్లు స్పష్టంగా కనిపించాయి.

## మైనర్‌పై అత్యాచారం కేసు: న్యూజిలాండ్‌లో భారతీయుడికి ఏడేళ్ల జైలు



**వెల్లింగ్టన్, డిసెంబరు 7:** న్యూజిలాండ్‌లో భారత సంతతికి చెందిన సత్వీందర్ సింగ్ అనే క్యాబ్ డ్రైవర్‌కు ఏడేళ్ల జైలుశిక్ష పడింది. ఇతడు 2023లో ఓ మైనర్‌పై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ ఆరోపణలు రుజువు కావడంతో అధికారులు నిందితుడికి జైలుశిక్ష విధించారు.అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం సత్వీందర్‌సింగ్ అనే క్యాబ్ డ్రైవర్ 11 సంవత్సరాలుగా న్యూజిలాండ్‌లో ఉంటూ క్యాబ్ నడుపుతున్నాడు. 2023లో ఒకరోజు రాత్రి మైనర్ ప్రయాణికురాలు క్యాబ్‌ను బుక్ చేసుకుంది. ఈ క్రమంలో సత్వీందర్‌సింగ్ జిపిఎస్‌ను ఆఫ్ చేసి.. కారును దారి మళ్లించాడు. అక్కడ మైనర్‌పై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత బాధితురాలిని ఆమె స్నేహితుల ఇంటి దగ్గరవదిలేశాడు. సిసికెమెరాల ఆధారాంగా సత్వీందర్‌సింగ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుపై తాజాగా అక్కడి న్యాయస్థానం విచారణ జరిపి ఏడేళ్లకుపైగా జైలుశిక్ష విధించింది.

## డివైడర్‌ను ఢీకొట్టి గాల్లోకి లేచిన మెర్సిడిస్



**బుచారెస్ట్, డిసెంబరు 7:** కారులో వేగంగా వెళుతుండగా డ్రైవర్ స్పృహ కోల్పోవడంతో డివైడర్ ను ఢీ కొట్టి కారు గాల్లోకి లేచింది. ఎదురుగా వస్తున్న బస్సు, కార్ల పైనుంచి వెళ్లి ఓ పోల్ ను ఢీ కొట్టింది. సినిమా సన్నివేశాన్ని తలపించే ఈ సంఘటన రొమేనియాలో చోటుచేసుకుంది. రోడ్డు పక్కనే ఉన్న సీసీటీవీ కెమెరాలో రికార్డు కాగా ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రొమేనియాలోని ఒరాడియా సిటీలో 55 ఏళ్ల వ్యక్తి తన మెర్సిడస్ కారులో వెళుతుండగా అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యాడు. మధుమేహంతో బాధపడుతుండడంతో సడెన్ గా స్పృహ కోల్పోయాడు. దీంతో కారు అదుపుతప్పి రాంగ్ రూట్ లోకి వెళ్లింది. డివైడర్ ను ఢీ కొట్టి గాల్లోకి లేచింది. ఎదురుగా వస్తున్న ఓ బస్సు, దాని వెనకే ఉన్న రెండు కార్ల పైనుంచి వెళ్లి ఓ పోల్ ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ డ్రైవర్ ను ఎమర్జెన్సీ సిబ్బంది హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.



## తేజ్‌ప్రతాప్ యాదవ్ విద్యుత్ బకాయిలు రూ.3 లక్షలు

**పాట్నా, డిసెంబరు 7:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, కుటుంబ కలహాల నేపథ్యంలో ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ పేరు ప్రముఖంగా వినిపించింది. తేజ్ ప్రతాప్‌కు చెందిన ఓ ప్రైవేట్ ఇంటికి సంబంధించిన కరెంటు బిల్లు రూ.3.6 లక్షలు దాటిందని కథనాలు వెలువడ్డాయి. ప్రస్తుతం తేజ్‌ప్రతాప్ ప్రభుత్వ నివాసంలో ఉంటున్నారు. అయితే పట్నాలో ఆయనకు చెందిన ఓ ప్రైవేటు ఇంటికి చివరిసారిగా 2022 జూలైలో కరెంటు బిల్లు చెల్లించారు. గత మూడేళ్లుగా దీనికి సంబంధించిన బకాయిలు పేరుకుపోయాయి. జరిమానాలతో కలిపి ఇప్పుడా మొత్తం కరెంటు బిల్లు రూ.3.61 లక్షలకు చేరింది.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# ఆక్రమణలు తొలగింపు విషయములలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## -జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం డిసెంబర్ 7 ప్రభాతవార్త : భీమవరం పట్టణంలో వీరమ్మ పార్కు రైతు బజార్, కొత్త బస్ స్టాండ్, రైల్వే జంక్షన్, ప్రకాశం చౌక్, జేపీ రోడ్డు, ప్రాంతాల లో ఆదివారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,రెవిన్యూ, మున్సిపల్ శాఖ అధికారులతో కలసి సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఫుడ్ కోర్ట్ లు ఏర్పాటు, ఆక్రమణలు తొలగింపు, పారిశుద్యం, కూరగాయల ధరలు నియంత్రణ విషయములలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పట్టణంలో ఉన్న వీరమ్మ పార్క్ అంతా కలియతిరిగి పరిశీలించారు. పార్కు లోపల లైటింగ్ పెట్టి ఇంకా బాగా అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. పార్కు లోపల ఫుడ్ కోర్టును పరిశీలించి వ్యాపారం ఎలా జరుగుచున్నది



ఇంకా బాగా అభివృద్ధి చేయాలని నిర్వాహకులకు సూచించారు.

# మూడు కోట్లతో భీమవరం, ఆచంటలో డయాలసిస్ సెంటర్లు

## నిర్మాణ పనులను ప్రారంభించిన కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ

## త్వరలో నాలుగు కోట్లతో మొబైల్ క్యాన్సర్ టెస్టింగ్ వ్యాన్ అందుబాటులోకి

పశ్చిమ గోదావరి జిల్లా ప్రతినిధి :డిసెంబర్ 7, 2025.: పశ్చిమ వాసుల కోరిక ఎట్టకేలకు నెరవేరింది. మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రోజునుంచి చురుకుగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్న కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ జిల్లా ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఈ క్రమంలో ఆయన చొరవతో భీమవరం, ఆచంటలలో అత్యాధునిక ప్రభుత్వ దయాలసిస్ విభాగాల నిర్మాణానికి ఆదివారం భూమి పూజ నిర్వహించారు. రెండుచోట్ల కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ స్వయంగా నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమవరంలో ఏర్పాటు చేసిన సభలో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ జిల్లాలో భీమవరం విద్య, వైద్య రంగాల్లో ముందున్నప్పటికీ ప్రభుత్వ రంగంలో దయాలసిస్ సెంటర్ లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స చేయించుకోలేక పేషెంట్లు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సమస్య తన దృష్టికి వచ్చిందని, అందుకే అత్యవసర



వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చి ఈ సెంటర్ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సెంటర్ ఆరు నెలల్లో అందుబాటులోకి రానుందని, అత్యాధునిక దయాలసిస్ యంత్రాలతో కూడిన 10 బెడ్లను దయాలసిస్ రోగులకు ఉచిత చికిత్స కోసం అందుబాటులోకి వస్తాయని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ప్రకటించారు. అవసరాన్ని బట్టి అదనపు బెడ్లను కూడా ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. నర్సాపురం పార్లమెంట్ పరిధిలోని దయాలసిస్ సేవలు మరింత అందుబాటులోకి తీసుకువచ్చేందుకు తాడేపల్లిగూడెం దయాలసిస్ సెంటర్లో అదనపు బెడ్ల కోసం 2 కోట్లు, ఆచంట దయాలసిస్ సెంటర్ కోసం 1 కోటి,అత్తిలిలో దయాలసిస్ మిషన్లకు 75 లక్షలు సి ఎస్ ఆర్ నిధులను సమకూర్చినట్లు శ్రీనివాస వర్మ తెలిపారు. త్వరలో 4 కోట్ల రూపాయల వ్యయంతో మొబైల్ క్యాన్సర్ టెస్టింగ్ వ్యాన్ అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా భీమవరం ఎమ్మెల్యే, పి.ఎ.సి. చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ భీమవరంలో ప్రభుత్వ డయాలసిస్ సెంటర్ లేకపోవడంతో డయాలసిస్ పేషెంట్లు చికిత్స కోసం తాడేపల్లిగూడెం, తణుకు, ఏలూరు వెళ్లవలసి వస్తుందని, ప్రయాణంలో వారు పడుతున్న బాధ వర?నాతీతమని తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి తాను కూడా పవన్ కళ్యాణ్ పేరు మీద సెంటర్ నిర్మిద్దామని భావిస్తున్న తరుణంలో, కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ రెండు కోట్ల సి.ఎస్.ఆర్ నిధులతో అత్యాధునిక డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగరాణి, డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ పి. సూర్యనారాయణ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ లక్ష్మణ్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, బి.జె.పి. జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి అయినంపూడి శ్రీదేవి, బి.జె.పి. జిల్లా ప్రధాన కార్యదర్శి కలిదిండి వినోద్ వర్మ, జనసేన పార్టీ నాయకులు చంద్రశేఖర్, బండి రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. తొలుత ఆచంటలోని సిహెచ్సి ప్రైమరీ సెంటర్ వద్ద కోటి రూపాయలతో డయాలసిస్ విభాగం నిర్మాణ పనులను కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఒక కోటి రూపాయల సిఎస్ఆర్ నిధులతో డయాలసిస్ విభాగం నిర్మాణంతోపాటు మూడు అత్యాధునిక డయాలసిస్ యంత్రాలతో కూడిన బెడ్లు డయాలసిస్ పేషెంట్లకు అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమంలో ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ నాగరాణి తదితరులు పాల్గొన్నారు.



# మావుళ్ళమ్మను దర్శించుకున్న సమాచార శాఖ కమీషనర్ సునీల్

భీమవరం డిసెంబర్ 7 ప్రభాతవార్త :శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారిని స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ చావలి సునీల్ దర్శించుకున్నారు. వీరికి పూర్ణకుంభం తో స్వాగతం పలికి ఆలయ ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ పూజలుచేయించి ఆశీర్వచనాలు నిరహించారు. అనంతరం ప్రసాదాలు శేషవస్త్రం ఫోటో అందచేసారు. ఈ కార్యక్రమంలో భీమవరం దేవదాయ ధర్మదాయశాఖ తనికిదారు వి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



# పాదయాత్ర చేస్తూ దుర్గమ్మ ఆలయానికి బయలుదేరిన భవానీలు

మొగల్తూరు డిసెంబర్ 7 (ప్రభాతవార్త) 216 నేషనల్ హైవేను ఆనుకుని ముత్యాలపల్లి పంచాయతీ పరిధిలో వెలసి ఉన్న శ్రీ బండి ముత్యాలమ్మ ఆలయం నందు ఆదివారం ఉదయం నర్సాపురం మండలం చామకూరి పాలెం గ్రామానికి చెందిన భవానీలు బొక్క రామక ృష? బొక్క ఆనందరావు గుడాల సుబ్రమణ్యం కౌరు దుర్గ ప్రసాద్ బొక్క మాధవి బొక్క భవ్య శ్రీ బొక్క శ్రీక ృష? భవానీలు పాదయాత్ర చేస్తూ విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకునేందుకు బయలుదేరారు, ఈ సందర్భంగా భవానీలు శ్రీ బండి ముత్యాలమ్మ ఆలయం నందు విలేకరులతో మాట్లాడుతూ ఈరోజు ఉదయం నుండి చామకూరి వారి పాలెం నుండి పాదయాత్ర చేస్తూ విజయవాడ దుర్గమ్మ ఆలయానికి తరలి వెళుతూ మార్గ మధ్యలో ఉన్న శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నామని, దుర్గమ్మ ఆలయానికి చేరుకోవడానికి మరో రెండు రోజులు సమయం పడుతుంది అని భవానీలు తెలియజేశారు



# చంద్రబాబు-పవన్‌ను కలిసి రైతు సమస్యలు పరిష్కరించాలంటూ బ్రహ్మాజీ తీర్మానం

పెనుగొండ, డిసెంబర్ 7 (ప్రభాత వార్త):విజయవాడ ఆర్ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మన్ల ఆత్మీయ కలయిక సమావేశం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మార్కెట్ కమిటీల చైర్మన్లు ఈ సమావేశంలో పాల్గొని రైతుల అభివ ృద్ధిపై చర్చించారు.ఈ సందర్భంగా పెనుగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ బడేటి బ్రహ్మాజీ మాట్లాడుతూరైతులకు మరింత మేలు చేసే విధంగా మార్కెట్ కమిటీలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. గ్రామీణ వ్యవసాయ సాగు రహదారులు (పుంత రోడ్లు) అభివృద్ధి, రైతులకు వెటర్నరీ క్యాంపులు, హెల్త్ క్యాంపులు ఏర్పాటు వంటి ముఖ్య సమస్యలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లేలా అన్ని చైర్మన్లు ఒకే వేదికగా ముందుకు రావాలని సూచించారు.రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రివర్యులు కింజరవపు అచ్చం నాయుడు, కలసి ప్రత్యేక చర్యలు తీసుకునే దిశగా అడుగులు వేయాలని బ్రహ్మాజీ సమావేశంలో తీర్మానించారు. సమావేశంలో పలు మార్కెట్ కమిటీల చైర్మన్లు పాల్గొని తమ సూచనలు తెలిపారు.



# న్యాయవాదులకు ఆదర్శం లాయర్ నాగిరెడ్డి

- పేదల కోసం ఆయన చేసిన సేవ అభినందనీయం
- హైకోర్టు జస్టిస్ మల్లికార్జున రావు
- నాగిరెడ్డి పుత్రునికి వక్తల ప్రశంస



హైకోర్టు జస్టిస్ మల్లికార్జున రావు కు సత్కారం



జస్టిస్టి మల్లికార్జున రావు



ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు చిదంబరం



దొంగ సుభాష్

ప్రభాతవార్త నరసాపురం : నాలుగు దశాబ్దాల పాటు న్యాయవాద వృత్తిలో తనదైన ముద్ర వేసుకుని చివరి వరకు పోరాడిన న్యాయవాది దొంగ నాగిరెడ్డి పేదరికం పునాదిగా వృత్తిలో నిజాయితీని ఆదర్శంగా తీసుకుని ఎదిగారని అందుకే న్యాయవాదులకు మార్గదర్శిగా నిలిచారని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టీ మల్లికార్జునరావు అన్నారు. ఆదివారం తెలగా కళ్యాణ మండపంలో జరిగిన నాగిరెడ్డి చిత్రపటా విష్కరణ నాగిరెడ్డిసభలో ఆయన మాట్లాడారు. తండ్రి కమ్యూనిస్టు నాయకుడు కావడం వల్ల పేదరికం యొక్క నీడ తెలిసిన వ్యక్తిగా నాగిరెడ్డి తన ప్రాక్టీస్ మొత్తం కాలంలో పేదల కోసం పాటుపడ్డారన్నారు. ఫీజు కోసం కాకుండా తన వద్దకు వచ్చిన క్లైంట్ ను గెలిపించడంలో నాగిరెడ్డి చేసే కృషి వక్తలు చెప్పినట్లుగా ఆదర్శప్రాయమన్నారు. దివంగత న్యాయవాదుల చిత్రపటాన్ని ఆవిష్కరించి దానిని బార్లో పెట్టే సంస్కృతి ఎంతో ఉన్నతమైనది ఉన్నారు. ఆయన కుటుంబంలో పలువురిని న్యాయవాదులుగా తీర్చిదిద్దిన తీరు ఆహ్వానించు తగినదన్నారు. ఎక్సైజ్ కేసుల్లో పెద్దగా ఆదాయం రాదని అయినా వందలాదిగా కేసులు చేయడంలోనే ఆయన యొక్క నిరాడంబరత నిజాయితీ తేటతెల్లమవుతున్నాయన్నారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి చిత్రపటాన్ని ఆయన ఆవిష్కరించారు తొలుత జ్యోతి వెలిగించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు బూసి విశ్వేశ్వరరావు అధ్యక్షత వహించారు. నాగిరెడ్డి తనకు మంచి మిత్రుడని తన పూర్తి జీవిత కాలాన్ని న్యాయవాద వృత్తికి అంకితం చేసిన ఉన్నత వ్యక్తిత్వం గల వ య క్తి అన్నారు. ఏపీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బార్ కౌన్సిల్ సభ్యులు కలిగినీడి చిదంబరం మాట్లాడుతూ ఒక కేసు విషయంలో నాగిరెడ్డి చూపిన మార్గం ఆయన లేవనెత్తిన పాయింట్ రెండు కోర్టులో శిక్ష పడిన వ్యక్తికి హైకోర్టులో నిర్దోషిగా తీర్పు వచ్చిందని క్లైంట్ కేసును గెలిపించడంలో ఆయన చూపిన శ్రద్ధకు ఇది నిదర్శనం అన్నారు. కుటుంబ సభ్యులందరినీ న్యాయవాద వృత్తిలోకి తీసుకు రావడం లోనే ఈ వ్యవస్థ పట్ల ఆయనకు గల ప్రేమ గౌరవం స్పష్టం అవుతున్నాయని చిదంబరం అన్నారు. దివంగత న్యాయవాది ఫోటోను బారు హాలులో పెట్టడం ఎంతో స్ఫూర్తిదాయకమని అయితే హైకోర్టులో ఈ అవకాశం లేదన్నారు. స్థల భావమే ఇందుకు కారణం అని రాబోయే రోజుల్లో అక్కడ కూడా కృషి చేస్తామన్నారు. తండ్రి చిత్రపటావిష్కరణ కోసం ఆయన తనయుడు సుభాష్ చేసిన కృషి నేటి సమాజానికి ఎంతో ఆదర్శం అన్నారు. ఈ ప్రాంతం పట్ల జస్టిస్ మల్లికార్జున రావుకు గల ఔదార్యం మన ప్రాంత న్యాయవాదులు అదృష్టం అన్నారు. తొలుత పోలిశెట్టి బాబ్జి నాగిరెడ్డి జీవిత విశేషాలు వివరించారు. పేద కుటుంబం నుండి స్వయంకృషితో రాత్రి కళాశాలలో చదువుకుంటూ పగలు జీవన భృతి కోసం కష్టపడుతూ తనదైన స్వశక్తితో న్యాయ శాస్త్ర పట్టా పొంది ఈ రంగంలో దాదాపు నాలుగు దశాబ్దాలు తన ఉనికిని చాటుకున్న వ్యక్తి నాగిరెడ్డి అని నిరాడంబరతకు స్నేహానికి వ్యక్తిత్వానికి ఔన్నత్యానికి నిబద్ధతకు ఆయనకు గల మార్క్ నాగిరెడ్డి ని పలువురిలో ఆదర్శంగా నిలిపిందని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా న్యాయవాదులు నూకల సుబ్రహ్మణ్యం కానూరి స్వామి నాయుడు ఎంఎస్ రమణ పోలిశెట్టి సూరిబాబు నల్లిమిల్లి జోసఫ్ చెరుకూరు మురళి గంగాధర్ రెడ్డి చల్ల దానయ్య నాయుడు ఎండి భాష అందే ఆచార్యులు రాజా, సైమన్ రాష్ట్ర బిజెపి నాయకులు గునిశెట్టి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు వైదాని నాగేశ్వరరావు దొంగ సుభాష్ ప్రసాద్ శ్రీమతి నాగిరెడ్డి మంగతాయారు పోలిశెట్టి రఘురాం పూరిళ్ల శ్రీనివాస్ త దితరులు మాట్లాడారు. కార్యక్రమాన్ని బార్ ప్రధాన కార్యదర్శి వెన్న సూర్య ప్రకాష్ నడిపించారు. ఈ సందర్భంగా జస్టిస్ మల్లికార్జునరావు ఘనంగా సత్కరించారు. చిదంబరం తదితరులను సత్కరించి జ్ఞాపిక ఇచ్చారు. స్థానిక న్యాయమూర్తులు వాసంతి,గంగరాజు, వరలక్ష్మి , వి కృష్ణారావు ఎర్రం శెట్టి ఫణికర్ మోచర్ల సత్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు. నరసాపురం పాలకొల్లు న్యాయవాద సభ్యులు పాల్గొన్నారు.

# నేడు వైసిపి విస్తృతస్థాయి సమావేశం.

గణపవరం ప్రభాతవార్త :వైసిపి విస్తృత స్థాయి సమావేశం మండలంలోని భువనపల్లి పార్టీ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఉంగుటూరు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే పుప్పల వాసు బాబు తెలిపారు. ఈ సమావేశంలో ఏలూరు జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు పాల్గొంటారని చెప్పారు. పార్టీ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ అనుబంధ విభాగాలు పార్టీ శ్రేణులు తప్పనిసరిగా హాజరుకావాలని వాసు బాబు పిలుపునిచ్చారు.

# ఫుడ్ స్టాల్స్ తనిఖీ

భీమవరం డిసెంబర్ 7 ప్రభాతవార్త :జాయింట్ కలెక్టర్ ఆదేశాలు మేరకు వీరమ్మ పార్క్ కు ముందు ఉన్న ఫుడ్ స్టాల్స్ ను జిల్లా ఆహార భద్రత అధికారి సుందర రామ రెడ్డి గారు తనిఖీ చేసారు. వచ్చిన పర్యాటకులకు మంచి ఆహారం అందించాలని సూచనలు చేసారు. తప్పని సరిగా తలకు, చేతులు కు గ్లవ్స్ వాడమని, కాలము చెల్లిన ఆహార పదార్థాలు వినియోగించవద్దు అని తెలియ చేసారు.



# సిద్దేశ్వర స్వామి వారికి అభిషేకం.

అత్తిలి- డిసెంబర్ 7 (ప్రభాత్ వార్త) అత్తిలి ఉమా సిద్దేశ్వర స్వామి వారి ఆలయంలో ఆర్ద్రా నక్షత్ర అభిషేకం ఆలయ అర్చకులు కాశీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని విశేషంగా అలంకరించారు.



# ఆదర్శప్రాయుడు వెంకటరెడ్డి - విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి సుభాష్









ప్రభాతవార్త నరసాపురం రూరల్ : రుస్తుంబాదలో శెట్టిబలిజ సంఘ వ్యవస్థాపకుడు దివంగత దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహాన్ని ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ కి స్థానిక యువత భారీ ఎత్తున స్వాగతం పలికారు. శెట్టిబలిజ సంఘ అభివృద్ధి, దొమ్మేటి వెంకటరెడ్డి చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు స్మరించారు. సమాజ అభ్యున్నతికి సామాజిక వర్గ ప్రజల సేవలోనూ వెంకటరెడ్డి చేసిన కృషిని మంత్రి అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకి రాం, టీడీపీ ఇంచార్జి పొత్తూరి రామరాజు, పాల శ్రీనివాస్, చెల్లుబోయిన వాసు తదితర ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పెనుగొండలో 8 ఏళ్ల బాలుడిపై కుక్కల దాడి - ప్రజల్లో ఆందోళన





పెనుగొండ, డిసెంబర్ 7 (ప్రభాత వార్త):పెనుగొండ వంతెన వీధి, మసీదు సమీపంలో శనివారం సాయంత్రం చోటుచేసుకున్న వీధి కుక్కల దాడి స్థానికంగా భయాందోళనలు స ృష్టించింది. వీధిలో ఆడుకుంటున్న ఎనిమిదేళ్ల బాలుడిపై అకస్మాత్తుగా కుక్కల గుంపు దాడి చేయగా, వెంటనే కుటుంబ సభ్యులు అతన్ని స్థానిక ఆస్పత్రికి తరలించారు.గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో వీధి కుక్కలు అధిక సంఖ్యలో తిరుగుతున్నప్పటికీ, పలుమార్లు చెప్పినప్పటికీ పంచాయతీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల స్థానికులు తీవ్ర అసంత ృప్తిని వ్యక్తం చేస్తున్నారు. బాలుడిపై దాడి జరిగిన విషయం తెలిసిన వెంటనే ప్రాంత ప్రజలు మసీదు వద్ద చేరి పంచాయతీ సిబ్బంది తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానికులు మాట్లాడుతూ పిల్లలు బయటికి రావడానికి భయపడుతున్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలి. వీధి కుక్కలను అదుపులో పెట్టి, అవసరమైన చోట స్టెరిలైజేషన్ చేపట్టాలి” అని కోరుతున్నారు.ఈ ఘటనపై సంబంధిత శాఖ అధికారులు స్పందించి, వీధి కుక్కల సమస్యను అత్యవసరంగా పరిగణించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజా భద్రతకు ప్రాధాన్యతనివ్వాలని, సమస్యను అతి త్వరలోనే పరిష్కరించాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# మామిడి తోటలలో యాజమాన్య పద్ధతులు పాటించండి - మామిడి శాస్త్రవేత్త సాలి రాజు

చాట్రాయి, డిసెంబర్ 7, ప్రభాతవార్త : మామిడి తోటలలో సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలని శాస్త్రవేత్త డాక్టర్ జి శాలి రాజు (కీటక విభాగం) (మామిడి పరిశోధన స్థానం) అన్నారు. మండలంలోని చిత్తపూరు గ్రామంలో మామిడి రైతుల అవగాహన సదస్సు నిర్వహించగా ఆయన మాట్లాడుతూ పూత రావడానికి మల్టీకే మరియు 13:00:45,10 గ్రాములు ఒక లీటర్ నీటికి, బోరాన్ మరియు జింక్ సలేఫేట్ - రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి , క్లోరిఫైరీపాస్ 25 ఈసీ - 2.5 మిల్లీమీటర్ ఒక లీటర్ నీటికి , గమ్ము 0.5 మిల్లీలీటర్లు నీటికి కలిపి పూత రావడానికి పిచికారి చేయాలి అని రైతులకు సూచించారు. ఉద్యన అధికారిని ఆర్.హేమ మాట్లాడుతూ ఉద్యాన శాఖ తరపున మామిడి కవర్లు రాయితీలు ఉన్నాయని చెప్పారు. ఒక హెక్టార్కు 15000 కవర్లు ఇస్తామని, మొత్తం ఖర్చు 30000 అవుతుందని, రాయితీ కవర్లకు 15,000 మరియు కూలి ఖర్చులకు రాయితీ 6,250 మొత్తం అనగా 21,250 రాయితీ ఒక హెక్టార్కు వస్తుందని తెలియజేశారు. మామిడి కాయలను ఎక్స్పోర్ట్ విధానంలో రైతులకు ఎక్స్పోర్టర్ తో సమన్వయం చేస్తామని తెలిపారు. మామిడి రైతులకు ఎటువంటి సందేహాలు ఉన్నా తమకు తెలియజేయాలని ఆమె కోరారు. మామిడి రైతులందరూ డిసెంబర్ నెల నుండి మామిడి పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తే నాణ్యమైన మామిడి దిగుబడి అయ్యా అవకాశాలు ఉన్నాయని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



మొగల్తూరు డిసెంబర్ 6 (ప్రభాతవార్త) మొగల్తూరు గాంధీ బొమ్మ సెంటర్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం ఆరోగ్య వర్షిని ట్రస్ట్ చైర్మన్ నాగిడి రాంబాబు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ న్యాయవాదిగా ఆర్థికవేత్తగా రాజకీయవేత్తగా సామాజిక సంస్కర్తగా రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ బి అంబేద్కర్ , అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ దళితులు మహిళలు కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడని ఆయన తెలియజేశారు

# ఆరుగొలనుపేటలో అయ్యప్ప ఇరుముడి మహోత్సవం



చాట్రాయి, డిసెంబరు 7, ప్రభాతవార్త : చాట్రాయి మండలం ఆరుగొలనుపేట గ్రామంలో అయ్యప్పల ఇరుముడుల కార్యక్రమం రంగ రంగ వైభవంగా ఆదివారం నిర్వహించారు. గ్రామంలో 40 మందికి పైగా స్వాములు 42 రోజులపాటు దీక్షలు చేసి ఇరుముడి కట్టుకునే శబరిమల యాత్రకు బయలుదేరేందుకు సిద్ధమయ్యారు. అయ్యప్ప స్వాములు గ్రామంలో ఊరు విళక్కు నిర్వహించి గ్రామం మొత్తం స్వామియే శరణం అంటూ స్వామిని కొలిచారు. అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమాన్ని పురస్కరించుకొని గ్రామంలోని మహిళలు భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపులో పాల్గొనడంతో గ్రామంలో అయ్యప్ప పండగ వాతావరణం కనపడింది. గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మమ్మ అంకమ్మ అమ్మవారి ఆలయంలో అయ్యప్పలు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించగా అనంతరం అన్నదానం నిర్వహించగా వందలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా... జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం రూరల్, ఏలూరు, ద్వారకాతిరుమల, కామవరపుకోట, టి.నర్సాపురం, చెందులూరు, పెదవేగి, పోలవరం, కొయ్యలగూడెం
పశ్చిమ గోదావరి జిల్లా... ఆకివీడు, గణపవరం, నిడమర్రు, ఆచంట, పాలకొల్లు, వీరవాసరం, యలమంచిలి, పెనుగొండ
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు సంప్రదించవలెను.
ఫోన్: 9704502377

# బీచ్‌లో పర్యాటకుల సందడి



మొగల్తూరు డిసెంబర్ 7 (ప్రభాతవార్త) మొగల్తూరు మండలంలోని పేరుపాలెం బీచ్ కు ఆదివారం పర్యాటకులు పలు జిల్లాల నుండి వేలాదిగా తరలివచ్చి, సముద్ర స్నానం చేసి, బీచ్ సమీపంలో ఉన్న దేవాలయాలను దర్శించుకుని కొబ్బరి మరియు సర్వే తోటలలో కుటుంబ సమేతంగా సంయుక్త భోజనాలు చేసి, ఆహ్లాదకరమైన వాతావరణంలో గడిపారు, బీచ్కు వచ్చిన పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ డిపార్ట్మెంట్ భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది

# వైసిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



అత్తిలి- డిసెంబర్ 7 (ప్రభాతవార్త ): భారత రాజ్యాంగ నిర్మాత డా,,బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అత్తిలి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కోరుకొల్లు వెంకట్రావు ఆధ్వర్యంలో అత్తిలి బస్టాండ్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అత్తిలి మండల అధ్యక్షులు పైబోయిన సత్యన్నారాయణ , మాజీ ఏయంసి ఛైర్మన్ బుద్ధరాతి భరణి ప్రసాద్ , జిల్లా పరిషత్తు కోఆప్షన్ సభ్యులు మహ్మద్ అభీబుద్దీన్ , వైసిపి దివ్యాంగ విభాగం జిల్లా అధ్యక్షులు బుడితి సుజన్ కుమార్ , వాణిజ్య విభాగం జోనల్ అధ్యక్షులు కంకటాల సత్యన్నారాయణ , పార్టీ మండల నాయకులు రాయుడు ధర్మారావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ గొప్పతనాన్ని పలువురు వ్యక్తులు అంబేద్కర్ గొప్పతనాన్ని పలువురు వక్తలు కొనియాడారు.

## సమర్పణ భావంతో శ్వాసించాలి.



అత్తిలి - డిసెంబర్ 7( ప్రభాత వార్త): ప్రతి ఒక్కరు సమర్పణ భావంతో శ్వాసించాలని తణుకు నకు చెందిన పిరమిడ్ మాస్టర్ సిహెచ్. జీ.వి. సుధాకర్ అన్నారు. అత్తిలి పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విశ్వశక్తితో అనుసంధానమైన శ్వాస ప్రక్రియ ఉండాలని అన్నారు. జీవాత్మ పరమాత్మగా గుర్తించాలని అన్నారు. ప్రక ృతితో ఐక్యం కావాలని కోరారు. ఎల్లవేళలా తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. శరీరం, మనసు, ఆత్మ, లను ఏకీభవింప చేసేది ధ్యానమన్నారు. శ్రద్ధ శాంతి సమతుల్యతను తీసుకువస్తుందని తెలిపారు . ప్రతి ఒక్కరూ సమాధానం దొరికే వరకు ధ్యానం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పిరమిడ్ మాస్టర్ సుధాకర్ ను దాసం వెంకట ప్రసాద్, మాణిక్యాలరావు గాజుల గణేష్ తదితరులు సత్కరించారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల మున్నాళ్ళ ముచ్చటయ్యింది

## - ప్రవేశపెట్టిన ఏడాదిలోనే మూతబడ్డ కళాశాల



ప్రభాతవార్త, చాట్రాయి : వెనుకబడిన చాట్రాయి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎన్నో ఏళ్లుగా ప్రజలు విజ్ఞాపనలు చేయటంతో గత ఏడాది ప్రారంభించిన కళాశాల మూన్నాళ్ళ ముచ్చటయ్యింది. కళాశాల ను ఏర్పాటు చేసి ఉపాధ్యాయ బృందాన్ని కేటాయించకుండా ఏడాది పాటు కాలాస్ శాపం చేసి కళాశాల పెట్టి తీసివేసిన ఘనత పాలకులకే దక్కిందని సందేహం లేదు. కళాశాల ఏర్పాటు పాత సామెత వలె పొమ్మనకుండానే పొగబెట్టినట్టు చేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల తప్పనిసరి అని ఉండగా చాట్రాయి మండలంలో మాత్రం పెట్టి తీసేసిన ఘనత ఈ ప్రాంత పాలకులకే దక్కింది అనటంలో సందేహం లేదు. కేవలం ప్రభుత్వం కంటి తుడుపుగా చిన్నంపేట జిల్లా పరిషత్ హైస్కూల్లో జూనియర్ కళాశాల ఏర్పాటు చేశారు. చిన్నంపేట జిల్లా పరిషత్ హై స్కూల్ ను అప్ గ్రేడ్ చేస్తూ హై స్కూల్ ప్లస్ గా ఉత్తర్వులు జారీ చేయగా హై స్కూల్లో విద్యా సంవత్సరం2024-25లో అడ్మిషన్లు చేశారు. ఈ కళాశాలలో ఎంపీసీ 40 సీట్లు, బైపీసీ 40 సీట్లు, సీఈసీ 40 సీట్లు కేటాయించగా సరైన ఉపాధ్యాయులను నియమించకపోవడంతో ఈ కళాశాలలో చేరిన విద్యార్థులు అందరూ ఫెయిలయ్యారు. దీంతో ఈ కళాశాలపై ఈ ప్రాంతంలోని విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం పోవడంతో ఈ ఏడాది ఒక్కరు కూడా కళాశాలలో జాయిన్ అవ్వకపోవడంతో కళాశాల రద్దయింది. కళాశాల ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి ప్రయోజనం చేకూరకుండా చేయటంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కళాశాల పక్కా ప్రణాళికతో ఉపాధ్యాయులు సిబ్బందిని నియమించి చాట్రాయి మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## విద్యార్థులకు వెలుగునిస్తున్న అంబేద్కర్ సోషల్ సెంటర్

పోడూరు, డిసెంబర్ 07,ప్రభాత వార్త: :పేద మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ ఆలోచనలను ఆధారంగా చేసుకుని విద్యా వెలుగులు నింపేందుకు అంబేద్కర్ అసోసియేషన్ ఫర్ బెటర్ సొసైటీ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయంగా మారాయి. పోడూరు మండలం లో కవిటం గ్రామం నందు 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదివే 45 మంది పేద విద్యార్థుల కోసం ప్రత్యేకంగా అంబేద్కర్ సోషల్ సెంటర్ ను ఆదివారం ప్రారంభించారు

# జిల్లా కేంద్రంగా నరసాపురాన్ని ప్రకటించాలి



నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం పట్టణాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ రాజేంద్ర లయన్స్ క్లబ్బులో ఆదివారం వివిధ సంఘాల నాయకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వం నరసాపురానికి అన్యాయం చేసింది. జిల్లాల విషయంలో కూటమి ప్రభుత్వం ఎన్నో మార్పులు తెచ్చింది. మూడు కొత్త జిల్లాలను క్యాబినెట్లో ఆమోదించారు. అలాంటప్పుడు ఇచ్చిన జిల్లా ఎందుకు ఇవ్వరు. ఇవాళ నరసాపురానికి ఏమైనా ఉందా. స్వాతంత్రం వచ్చిన తర్వాత ఏమైనా అభివ ృద్ధి ఉందా.? . ఫ్లెక్సీ గొప్పలు చెప్పుకోవడం తప్ప ఊరికి ఏమైనా మిగిలిందా. ఊరంతా ఖాళీ. వ్యాపారాలు బిల్కుల్. గజానికో టులెట్ బోర్డు. ప్రతి వీధిలోను సేల్ డీస్ సైట్. లేదా ఇల్లు అమ్మబడును. అసలు పొలం కొనే దిక్కు ఉందా. దిక్కు వర్షం పడితే చేలు మునిగిపోతాయి. కోతలకు పనికిరావు. పేరుకు మాత్రం వశిష్ట పై వారధి బియ్యపు తిప్పలో హార్బర్ పేరుపాలెం లో పెట్రోల్ కంపెనీ సముద్రం గోదావరి ప్రాంతంలో పర్యాటక అభివ ృద్ధి. ఇలాంటివి జనం విని విని అంత మోసం అని ఒక నిర?యానికి వచ్చారు. ఊరు బాగు కోసం నడుం కట్టిన కొంతమంది పెద్దల వినతిని ప్రభుత్వం పట్టించుకోని జిల్లా కేంద్రాన్ని మంజూరు చేయాలి. ఈ ఆవేదనతోనే సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా పాల్గొనగా నర్సాపురం నియోజకవర్గం రైతు ప్రజా సమస్యలపై పోరాట నాయకులు కూనపురెడ్డి వీర వెంకట విజయ రంగారావు, మాజీ కౌన్సిలర్ చెన్న రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ చినిమిల్లి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అన్ని హంగులతో ఉన్న నరసాపురం ను కాదని స్వార్థ రాజకీయ పూరితంగా భీమవరం ను ప్రకటించారన్నారు.. ఈ మధ్య కాలంలో మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు , స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో ఇదే విషయాన్ని నరసాపురం ను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ అమరావతిలోని రాష్ట్ర కమిటీకి వినతి పత్రం అంద చేశారని తెలిపారు. గతంలోనే నరసాపురం చేశారని నియోజకవర్గాన్ని ను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని పెద్ద ఎత్తున ఉద్యమం చేసిన సంగతి మీ అందరికీ తెలిసిందే అని అన్నారు. జిల్లాల మార్పు పై కూటమి ప్రభుత్వం మరో నిర?యం తీసుకున్న నేపథ్యంలో సోమవారం ఉదయం 9 గంటలకు తెలగా కళ్యాణమండపం నుండి వివిధ వ్యాపార సంస్థ సంఘాలు, అసోసియేషన్లు భీమవరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందచేయడానికి బయలుదేరి వెళ్ళనున్నట్లు తెలిపారు. వివిధ వ్యాపార సంఘాల అధ్యక్షులు తప్పనిసరిగా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసి నరసాపురం పట్టణాన్ని జిల్లా కేంద్రంగా సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలువకొలను తాతాజీ, చౌక డిపో అసోసియేషన్ అధ్యక్షుడు అధికారి ఏసు, న్యాయవాది సోడదాసి శ్రీధర్, బీసీ సంఘం నాయకులు వనమాల శ్రీనివాసరావు, అందే రంగారావు, దళిత నాయకులు దొండపాటి స్వాములు, పట్టణ ప్రముఖులు అందే రామ్ సతీష్, కోటిపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో వాకింగ్‌ను భాగం చేసుకోవాలి



కైకలూరు డిసెంబర్ 7 (ప్రభాతవార్త) :వాకింగ్‌ను నిత్య జీవితంలో ఒక భాగం చేసుకోవాలని కైకలూరు మినీ వాకర్స్ చారిటీ సభ్యులు అన్నారు. ఆదివారం ఉదయం కైకలూరు భాష్యం పాఠశాల సమీపంలో మినీ వాకర్స్ చారిటీ 3వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా క్రీడా ప్రాంగణంలో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని చెట్లను నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నడక ఆరోగ్యానికి చాలా మంచిదని, రోజుకి కనీసం పదివేల అడుగులు వేయాలని పేర్కొన్నారు. వాకింగ్ శరీరాన్ని దృఢంగా ఉంచుతూ వివిధ ఆరోగ్య సమస్యలను నివారిస్తుందన్నారు పట్టణ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పలు సేవా కార్యక్రమాలను చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం వాకర్స్ అందరూ కలిసి విందు చేశారు.

# కూటమి ప్రభుత్వంమత్స్య సంపదపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



మొగల్తూరు డిసెంబ ర్ 7( ప్రభాతవార్త) మత్స్య సంపద పెంపొందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని ముత్యాలపల్లి మత్స్యకార సంఘ నాయకులు, మాజీ గ్రామ సర్పంచ్ కర్రి వీరాస్వామి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మొగల్తూరు మండలంలో సుమారుగా 50 సంవత్సరాలు పైబడి గొంతేరు, బొంతేరు, మాగలేరు, మొగల్తూరు, వెస్ట్ కుక్కులేరు, ఇంకా ఇతర డ్రెయిన్లు తవ్వకాలు లేక నీరు పారుదల సౌకర్యం లేక మత్స్య సంపద మత్స్యకారులకు గణనీయంగా కోల్పోతున్నారని అన్నారు. మొగల్తూరు మండలంలో అత్యధిక మత్స్యకారులు తమ జీవన భ ృతి మత్యసంపద పై ఆధారపడి జీవనం కొనసాగించవలసి వస్తోందని గుర్తు చేశారు. మండలంలో సుమారుగా 45 కిలోమీటర్లు పొడవునా గల డ్రెయిన్లు తవ్వకాలు లేక సమస్యతో అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రకృతి వైపరీత్యాలకు అధిక వర్షాలకు తుఫానులకు మత్స్యకారులు అపారమైన నష్టాలు చూడవలసి వస్తోందని తెలిపారు. సముద్రము మరియు డ్రెయిన్లు కలిసే ముఖద్వారం తవ్వకాలకు కూటమి ప్రభుత్వం 8 కోట్లు నిధులు మంజూరు చేసిందని, మంజూరు చేసిన నిధులు తో తవ్వకపు పనులు అతివేగంగా ప్రారంభించే చర్యలు కూటమి ప్రజాప్రతినిధులు తీసుకోవాలని ఆయన కోరారు. పశ్చిమగోదావరి జిల్లాలో సముద్రముఖ ద్వారం తవ్వకపు పనులు డ్రెజర్ సహాయంతో చేపట్టినట్లయితే మండలంలో మత్స్య సంపద గణనీయంగా పెరిగే అవకాశం కలుగుతుందని ఆయన అభిప్రాయం చేశారు. తవ్వకాలు లేక మీరు పారుదల కాక మత్స్య సంపద మత్స్యకారులు పొందలేక పోతున్నారని వీరస్వామి తెలిపారు. కూటమి ప్రభుత్వం కల్పించుకుని మత్స్యకారులకు మత్స్య సంపద పెరిగేందుకు తగిన క ృషి చేయాలి ఆయన కోరారు. ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మత్స్యకారుల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని వీరాస్వామి తెలిపారు. తుఫాన్ ప్రభావం వల్ల నష్టపోయిన మత్స్యకారులకు ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహకారం నగదు వెంటనే ఇప్పించే చర్యలు చేపట్టాలని మత్స్యకారులు తరపున ఆయన కోరారు. ఈ సమావేశంలో ముత్యాలపల్లి మత్స్యకార సంఘ ప్రతినిధులు కొల్లాటి వెంకటరెడ్డి, మైల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సంబంగి ఆంజనేయులు దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



కైకలూరు డిసెంబర్ 7 (ప్రభాతవార్త) :ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ వ్యక్తిగత సహాయకులు సంబంగి ధనుంజయ్ తండ్రి ఆంజనేయులు దశదిన కార్యక్రమంలో కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా ఆంజనేయులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ధనుంజయ కుటుంబ సభ్యులను కామినేని శ్రీనివాస్ పరామర్శించారు.

# హిందువుల పై దాడిని సంఘటితంగా ఎదుర్కోవాలి.




అత్తిలి- డిసెంబర్ 7( ప్రభాత వార్త) :ప్రపంచ వ్యాప్తంగా హిందువులపై దాడులు జరుగుతున్నాయని, మహిళలను అన్యతస్తులు చంపుతున్నారని ముందూరు యాజ్ఞవల్క రాజా ఆశ్రమ పీఠాధిపతి డాక్టర్ క ృష? చరణానంద భారతీ స్వామి అన్నారు. అత్తిలి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి ఉత్సవాలలో నిర్వహించిన హిందూ సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హిందూ వాదాన్ని నాశనం చేయాలని అన్యమతస్తులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. హిందువుల పవిత్రమైన గోవుల పై హింస పెరుగుతోందని అన్నారు. ప్రతి హిందూ గ ృహంలో భగవద్గీత ఉండాలని అన్నారు.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం హిందూ సంరక్షణ కోసం కృషి చేస్తోందని అన్నారు. సమరసత సేవా ఫౌండేషన్ ప్రాంత సహ సంయోజక్ తులసి సూర్య ప్రకాష్, వాడపల్లి సూర్య తేజ, తదితరులు మాట్లాడారు. సభలో ఇర్రి సతీష్, పైబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆచంటలో డయాలసిస్ కేంద్రాలకు భూమి పూజ

## మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ,



పెనుమంట్ర, (ఆచంట)-ప్రభాతవార్త :ఆచంటలో డయాలసిస్ కేంద్రాల నిర్మాణానికి కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ రోజురోజుకీ డయాలసిస్ రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర?యించిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సుమారు రూ. 10 కోట్ల సిఎస్ఆర్ నిధులు వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. భీమవరం ఏరియా హాస్పిటల్ వద్ద రూ. 2.00 కోట్ల వ్యయంతో 8 అత్యాధునిక యంత్రాలు, 8 బెడ్లు కలిగిన డయాలసిస్ సెంటర్ నిర్మాణానికి, అలాగే ఆచంట సిహెచ్ సి వద్ద రూ. 1.00 కోటి వ్యయంతో 3 యంత్రాలు, 3 బెడ్స్ కలిగిన డయాలసిస్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కేంద్రాలు ప్రారంభమైతే స్థానిక రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చి, దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అవుతుందని ఆయన తెలిపారు. ప్రజా ఆరోగ్య సంరక్షణలో మరో కీలక కార్యక్రమంగా రూ. 4.00 కోట్ల వ్యయంతో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్‌ను అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు మంత్రి చెప్పారు. ఈ మొబైల్ వ్యాన్ మారుమూల ప్రాంతాలకు వెళ్లి మహిళలకు క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి, రిపోర్టులు అక్కడికక్కడే అందజేస్తుందని వివరించారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించడమే ఈ ప్రాజెక్టు లక్ష్యమని తెలిపారు. వశిష్ట గోదావరిపై కోడేరు%-- %గణవరం బ్రిడ్జ్ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే పలుమార్లు కేంద్ర మంత్రులను, ఉన్నతాధికారులను కలిసి ప్రతిపాదనలు సమర్పించామని, ఆమోదం వచ్చిన వెంటనే శుభవార్త అందిస్తామని మంత్రి చెప్పారు. అదే విధంగా జిల్లాలోని ఒక రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా గుర్తించాలన్న ప్రతిపాదన కూడా కేంద్రానికి పంపినట్లు తెలిపారు. ఆచంట నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో కమిటీ హాల్స్ నిర్మాణం చేపడతామని శ్రీనివాస వర్మ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్యాన్సర్ ను ప్రాథమిక పరిసర గుర్తిస్తే నయం చేయవచ్చు.




అత్తిలి- డిసెంబర్ 7 (ప్రభాత వార్త ):క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే నయం చేయడం సులువవుతుందని,ప్రతి ఒక్కరూ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని లైన్స్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ ఎం శ్రీరామ్ సురేష్ అన్నారు. అత్తిలి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి వారి సహకారంతో అత్తిలి లో ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలకు క్యాన్సర్ రాకుండా హెచ్పీవీ వ్యాక్సిన్ వేయించుకోవాలని అన్నారు. లయన్స్ సంస్థ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 21 నుండి 26 వరకు విశాఖపట్నంలో 7000 హెచ్పీవీ వ్యాక్సిన్ లు వేయనున్నట్లు తెలిపారు. మరో డోస్ ఆరు నెలల తర్వాత వేస్తారని అన్నారు. క్యాన్సర్ పట్ల ప్రజలలో చైతన్యం ఎంతో అవసరమని అన్నారు. అతిలి లైన్స్ క్లబ్ వారు ఐదు రోజులు ఐదు గ్రామాల్లో శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. క్లబ్ అధ్యక్షుడు శిరగాని నాగేశ్వరరావు మాట్లాడుతూ క్లబ్ ద్వారా సేవ చేయాలనే లక్ష్యంతో వివిధ కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. శిబిరాలు ఏర్పాటుకు సహకరించిన దాతలను అభినందించారు. అత్తిలి శిబిరానికి పట్నాల వెంకటేశ్వర్రావు, గొర్రెలు వెంకట్రావు, పెద్దపల్లి మోహన్ రావు సహకారం అందించినట్లు తెలిపారు. సమావేశంలో దాసం బాబ్జి, ఉలుసు భాస్కర రావు, క్యాన్సర్ ఆసుపత్రి వైద్యులు మన్విత, అబ్దుల్ రహమాన్, ప్రవల్లిక, యాతం రాంబాబు మాట్లాడారు. క్లబ్ కోశాధికారి వర్ధినిడి వెంకట శివ, సన్నిధి సూర్యనారాయణ గుప్తా, బండి గంగాధర్, సీతాల వెంకటనారాయణ,శ్రీనివాస్, వడ్డి కొండబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యసాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

## రోడ్డు రన్ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్

తణుకు, డిసెంబర్ 7( ప్రభాత వార్త) : రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం స్థానిక చిట్టూరి ఇంద్రయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి తణుకు రన్నర్స్ సొసైటీ భాగస్వామ్యంతో, స్థానిక శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాక ృష? ఆధ్వర్యంలో నిర్వహించిన తణుకు రోడ్డు రన్ 10 కె, 5 కె, 3కె కార్యక్రమానికి ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ దేశప్రధాని నరేంద్రమోదీ సంకల్పించిన ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా తణుకు రన్నర్స్ సొసైటీ భాగస్వామ్యంతో నేడు తణుకులో ఇంత పెద్ద పెద్ద ఎత్తున తణుకు రోడ్డు రన్ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా వైజాగ్ లో దేశంలో ఎక్కడా జరగని విధంగా ఐదు లక్షల మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి సంకల్పించిన ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్షసాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఇల్లు, గ్రామం, పట్టణం పరిశుభ్రంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ కొంత సమయాన్ని శారీరక ద ృఢత్వం, ఆరోగ్యం కోసం కేటాయించాలన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ తణుకు రోడ్డు రన్ కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై ద ృష్టి పెట్టాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఒక నెలరోజుల పాటు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతిరోజు యోగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా నేడు తణుకు రోడ్ రన్ స్ఫూర్తితో ప్రతిరోజు యువత ఫిట్నెస్ కోసం కొంత సమయాన్ని కేటాయించాలన్నారు. తణుకు, శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష? మాట్లాడుతూ తణుకు రన్నర్స్ సొసైటీ ఆధ్వర్యంలో 3కె, 5కె, 10కె విభాగాల్లో ఈ రోడ్ రన్ నిర్వహించుకోవడం జరిగిందన్నారు. తణుకు పట్టణం క్లీనర్, గ్రీనర్, హెల్దీయర్ గా ఉండటంతోపాటు ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం రెండవసారి నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 2,500 మంది యువత ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ సాధనకు ఇటువంటి కార్యక్రమాలు దోహద పడతాయన్నారు. తణుకు రోడ్డు రన్ కార్యక్రమంలో 3కె రన్ విభాగం రన్నింగ్ లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ, తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాక ృష? ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఆర్డిఓ ఖతీబ్ కౌసర్ భానో, వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజలు, రోడ్ రన్ నిర్వాహకులు విశ్వతేజ, సాయిదీప్తి, కృష?కిరణ్, వినయ్‌పవన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థికి సైకిల్ అందజేసిన ఏ ఎం సి చైర్మన్



. అత్తిలి- డిసెంబర్ 7( ప్రభాతవార్త): అత్తిలి మండలం ఈదూరు గ్రామం లో దివ్యాంగుడు సుభాష్ కుమార్తె ఆరాధ్య చదువు నిమిత్తం అత్తిలి ఏఎంసీ చైర్మన్ దాసం ప్రసాద్ సైకిల్ని బహుకరించారు. దాత ప్రసాద్ కు దివ్యాంగుడు సుభాష్ కృతజ్ఞతలు తెలిపారు.



ఎన్టీఆర్ స్టేడియంలో సత్సంగ్ విహార్ 15వ వార్షికోత్సవంలో భక్తులనుద్దేశించి ప్రసంగిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

# సత్సంగ్ మహోత్సవానికి దక్షిణాదిలోనూ విశేష ఆదరణ

## గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్ (ముషీరాబాద్), డిసెంబరు 7, ప్రభాతవార్త:** సత్సంగ్ మహోత్సవం బెంగాల్, బీహార్, ఉత్తర్‌ప్రదేశ్‌ల్లోనే కాకుండా దక్షిణ భారతదేశంలోనూ విశేష ఆదరణ పొందుతోందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ కొనియాడారు. ఆదివారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో సత్సంగ్ విహార్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఠాకూర్ అనుకూల్ చంద్రవర్యుల 138వ జయంతి వార్షికోత్సవం, హైదరాబాద్ సత్సంగ్ విహార్ 15వ వార్షికోత్సవం సందర్భంగా కృప సరజ్నానీ మహోత్సవ్ 2025ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై గవర్నర్ మాట్లాడుతూ ఠాకూర్ అనుకూల్ చంద్రవర్యులు కారణ జన్ములని, ఆయనది గొప్పదివ్యమైన వ్యక్తిత్వమని కొనియాడారు. సత్సంగ్ విహార్ భారతీయ సాత్వికతను, ఆలోచనలను ప్రచారం చేస్తుందని, ప్రపంచ దేశా లలో సత్సంగ్ విస్తరించి, భారతదేశ గొప్పతనాన్ని ప్రచారం చేయటం అభినం దనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బసుత్కర్ జగదీశ్వర్‌రావు, ఆర్థోపెడిక్ వైద్యబృంద సభ్యులు డాక్టర్ కెజె రెడ్డి, సత్సంగ్ విహార్ హైదరాబాద్ సెక్రటరీ ఎ.గిద్వానితోపాటు భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉచిత వైద్యశిబిరాలు, ప్రార్థనలు, దివ్య సందేశాలు, ఠాకూర్ అనుకూల్ చంద్రవర్యుల జీవితానికి సంబంధించిన అంశాలతో కూడిన ఫొటో ఎగ్జిబిషన్ నిర్వహించారు.

# రైతులకు ఆమోదనీయం కాని విత్తన చట్టం

## రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** కేంద్రం తెస్తున్న విత్తన చట్టం రైతులకు ఆమోదయోగ్యంగా లేదని తెలంగాణ రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి అన్నారు. ఈ విత్తన చట్టం మల్టీనేషనల్ విత్తన కంపెనీలు కోసమే అన్నట్లుగా ఉందని విమర్శించారు. కేంద్రం తెస్తున్న విత్తన చట్టంలో మార్పులు చేర్పులు చేయాలని సూచించారు. రైతు కమిషన్ కార్యాలయంలో కేంద్రం తీసుకొస్తున్న విత్తన చట్టం ముసాయిదాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే విత్తనోత్పత్తి కి తెలంగాణ కేంద్రంగా ఉందన్నారు. ప్రపంచదేశాలకు తెలంగాణ విత్తనం ఎగుమతి అవుతుందని చెప్పారు. తెలంగాణలో విత్తన కంపెనీల తీరు కూడా బాగాలేదని సీడ్స్ కంపెనీలు కూడా వారి లోపాలను సవరించుకోవాలన్నారు. రైతుకు నష్టం లేకుండా చట్టం ఉండాలని, దానికి కంపెనీలు కూడా చెబుతున్నాయన్నారు. ఆర్గనైజర్ల వ్యవస్థతో రైతులకు కంపెనీలకు కూడా నష్టమేనని నిర్ధారణకు వచ్చాయని వివరించారు. కానీ లక్షలాది మంది రైతుల వద్దకు నేరుగా కంపెనీ వెళ్లలేని పరిస్థితుల్లో ఈ ఆర్గనైజర్లు వచ్చారని తెలిపారు. నకిలీ విత్తనం విషయంలో రైతులకు నష్ట పరిహారం అందించాలని స్పష్టం చేశారు. కేంద్రం తెస్తున్న చట్టంలో క్లారిటీ లేదని వ్యాఖ్యానించారు. రైతులు కోర్టులను ఆశ్రయించాలంటే వారికి ఎప్పుడు న్యాయం జరుగుతుందో తెలియని విధంగా ఉందన్నారు. విత్తన కంపెనీలకు అనుమతులు ఇవ్వడం, ధర నిర్ధారణ అంత రాష్ట్ర పరిధిలో ఉండాలని కేంద్రాన్ని కోరారు.



# సాయి ఈశ్వరాచారి కుటుంబానికి అండగా ఉంటాం

## బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త :** రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వర చారి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

ఆదివారం బిసి రిజర్వేషన్ల కొరకు ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వరాచారి కుటుంబాన్ని మంత్రి పొన్నం పరామర్శిం చారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తోపాటు తెలంగాణ బిసి కమిషన్ ఛైర్మన్ నిరంజన్ ఇతర ముఖ్య నేతలు ఈశ్వర చారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. సాయి ఈశ్వర్ మృతి బాధాకరమన్నారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

# గ్లోబల్ సమ్మిట్‌ను స్వాగతిస్తున్నాం

## కిషన్‌రెడ్డి హాజరవుతారు: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 7:** గ్లోబల్ సమ్మిట్ పేరిట ప్రభుత్వం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడాన్ని భారతీయ జనతా పార్టీ పక్షాన స్వాగతిస్తున్నామని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు అన్నారు. సోమవారం గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావాలని, తెలంగాణ అన్ని విధాలా అభివృద్ధి చెందాలని బిజెపి పార్టీ ఆకాంక్షి స్తుందని వెల్లడించారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అన్ని రాష్ట్రాలు సమగ్రాభివృద్ధి అయ్యేందుకు అవసరమైన ప్రణాళికలను కేంద్రం రూపొందిస్తుందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి అన్ని విధాల

# రామగుండం థర్మల్ మూసివేత

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త :** దాదాపు ఐదు దశాబ్దాలుగా తెలంగాణకు సేవలందించిన రామగుండం థర్మల్ పవర్ స్టేషన్ మూసివేశారు. రాష్ట్రంలోని 62.5 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రామగుండం థర్మల్ స్టేషన్‌ను అధికారులు పూర్తిగా మూసివేశారు. 1971 అక్టోబర్‌లో యుఎస్‌ఎఐడి సహకారంతో స్థాపిం చిన తొలి థర్మల్ స్టేషన్‌గా రామగుండం థర్మల్ పవర్ స్టేషన్‌గా చరిత్రలో నిలిచిపోయింది. ఈ ప్లాంట్ మొత్తం 18743.4 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసింది.

రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసిన ఈ ప్లాంట్ జీవితకాలం ముగిసిందని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కరువు ప్రభావిత జిల్లాల్లోని వ్యవసాయ పంపుసెట్లకు ఈ యూనిట్ నుంచి విద్యుత్ సరఫరా చేసేవారు. నాలుగు దశాబ్దాలకు పైగా నిరంతరాయంగా సేవలు అందించిన ఈ థర్మల్ స్టేషన్ తాజాగా మూతపడటంతో చారిత్రక ఘట్టంగా నిలిచింది.

# సాగు ఆధారంగా యూరియా

## ఇకపై పంట వేసిన భూమికే పంపిణీ

## ప్రత్యేక యాప్‌కు రూపకల్పన

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్, 7, ప్రభాతవార్త :** యాసంగి సీజన్ యూరియా పంపిణీకి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత వానకాలం సాగు సమయంలో యూరియా కొరతతో రైతులు పడిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, సాగు విస్తీర్ణం ఆధారంగానే యూరియా పంపిణీ చేయనుంది. దీనికోసం ప్రత్యేక యాప్ అభివృద్ధి చేసింది. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు సాంకేతికతను వినియోగించనుంది. అలానే యాసంగి సీజన్‌కు సంబంధించి కేంద్రం నుంచి యూరియా సరఫరాను వేగవంతం చేయాలని కోరు తోంది. వానాకాలం సాగు సమయంలో తెలంగాణలో యూరియా కోసం రైతుల ఎన్ని ఇబ్బందులు పడ్డారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. బస్తా యూరియా కోసం గంటల కొద్ది కిలోమీటర్ల మేర క్యూలైన్లలో నిల్చున్నారు. యూరియా కొరతపై ఇటు విపక్షాల నుంచే కాక ప్రజలు కూడా ప్రభుత్వం మీద తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో యాసంగి సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈసారి యూరియా కొరత లేకుండా, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు గాను తెలంగాణ వ్యవసాయ శాఖ కఠిన చర్యలు తీసుకోవడానికి రెడీ అవుతోంది. దీనిలో భాగంగా ఈసారి నుంచి సాగు విస్తీర్ణం ప్రకరమే యూరియా పంపిణీ చేయనున్నారు. అంటే రైతులు ఎన్ని ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు అనే వివరాల ఆధారంగానే యూరియా పంపిణీ జరగబోతుంది. దీనికోసం రైతుల పట్టాదారు పాస్‌బుక్కుల నుంచి వివరాలు సేకరించి.. ఎంత యూరియా అవసరమో లెక్కలు తేల్చేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. రైతులు తాము సాగు చేసే పొలం విస్తీర్ణం కంటే ఎక్కువ యూరియా తీసుకోకుండా ప్రత్యేక యాప్‌ని అభివృద్ధి చేస్తున్నారు. గత నెల నుంచి ఆధార్ లింకుతో ఈపాస్ యంత్రాల ద్వారా యూరియా, ఇతర మందుల అమ్మకాలు జరుగుతున్నాయి. రైతుకు ఉన్న భూమికి ఎంత యూరియా అవసరమో అంతే తీసుకునేలా చర్యలు చేపట్టారు. దీని వల్ల అధికారులను తప్పుదోవ పట్టించి బ్లాక్‌లో అమ్మడం కోసం ఎక్కువ యూరియా తీసుకుంటే దొరికిపోతారు. దీని వల్ల బ్లాక్ మార్కెట్‌ను కట్టడి చేయవచ్చని భావిస్తున్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం ఈ సీజన్‌కు 10.40 లక్షల టన్నుల యూరియా నిల్వలు అవసరమని కేంద్రానికి లేఖ రాసింది. ఈ నెలాఖరు వరకు నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాలని కోరింది. అయితే, ఇప్పటివరకు రెండు నెలలకు సంబంధించిన యూరియా నిల్వల్లో సగం మాత్రమే రాష్ట్రానికి వచ్చిందని వ్యవసాయ శాఖ తెలిపింది. అక్టోబర్‌కు సంబంధించి 37 వేల టన్నులు, నవంబర్ నెలకు సంబంధించిన 25 వేల టన్నుల యూరియా రాష్ట్రానికి చేరింది. రాష్ట్రంలో అక్టోబర్ నుండి ఇప్పటివరకు 3.10 లక్షల టన్నులు సరఫరా జరిగింది. ఇప్పటికే మండల వ్యవసాయ శాఖ అధికారులు పంటలు వేసిన రైతులు ఏమేరకు యూరియా వాడకం చేస్తారో పట్టాపాసు బుక్ వివరాలు ఇచ్చి నమోదు చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు అధికారులు వివరాల ప్రకారం 6 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని అంచనా వేశారు. కేంద్రం మిగతా యూరియా కోటాను త్వరగా పంపాలని కోరుతున్నారు.

# విత్తన చట్టం ముసాయిదాపై 13 సవరణలు

## అగ్రికల్చర్ 'వర్సిటీ విసి జానయ్య

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** విత్తన చట్టం 2025 ముసాయిదాపై కేంద్రానికి పలు సవరణలు పంపినట్లు తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ జానయ్య తెలిపారు. దీనికి సంబంధించి విశ్వవిద్యాలయం సూచించిన 13 సవరణలను కేంద్రానికి పంపించినట్లు చెప్పారు. ఈ సవరణలకు సంబంధించిన తెలుగు, ఇంగ్లీష్ ప్రతులను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ ఈ చట్టంలోని వివిధ అంశాలను పరిశీలిస్తే రైతాంగ ప్రయోజనాలను కాపాడే విధంగా లేదనే భావన వ్యక్తమవుతోందన్నారు. అంతేకాకుండా వ్యవసాయం, రైతు సంక్షేమ బాధ్యత రాజ్యాంగ పరంగా పూర్తిగా రాష్ట్రాలది అయినందున ఈ చట్టం ద్వారా రాష్ట్రాల అధికారాలను హక్కులను హరించే విధంగా ఉందనే మరో అభిప్రాయం వెల్లువెత్తుతుందని తెలిపారు. దీంతో వ్యవసాయ విశ్వవిద్యాలయం రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో రైతు నాయకులు, అధికారులు, శాస్త్రవేత్తలతో ఈ చట్టంలోని వివిధ అంశాలపై మేధోమథనం చేసి తిరిగి రాష్ట్ర స్థాయిలో ఒక విస్తృత సంప్రదింపుల సమావేశంలో ఈ చట్టంలో పొందుపరచిన అంశాల వారీగా కూలంకశంగా చర్చించడం జరిగిందని వెల్లడించారు. రైతుల ప్రయోజనాల కాపాడేందుకు అన్ని వర్గాల వారు తమ అభిప్రాయాలు పంచుకోవడంతో వచ్చే 50 యేళ్లపాటు జరిగే నష్టాన్ని నివారించవచ్చన్నారు. అలాగే రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రితో పాటు వ్యవసాయ, ఉద్యాన శాఖల ఉన్నతాధికారులు, ఉమ్మడి రాష్ట్ర మాజీ వ్యవసాయ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, వివిధ రైతు సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, విత్తన పరిశ్రమ ప్రతినిధులు, శాస్త్రవేత్తలు సూచించిన సవరణలు అదనపు ప్రతిపాదనలు పరిగణలోకి తీసుకోవాలని కేంద్రానికి సిఫార్సు చేసినట్లు విసి జానయ్య పేర్కొన్నారు.

# 300 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ సమీపం లోని వీరాంజనేయ ట్రేడర్స్‌పై ఆదివారం హైదరాబాద్ సివిల్ సప్లై ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ టాస్క్‌ఫోర్స్ ఓఎస్టీ ప్రభాకర్ ఆధ్వర్యంలో అధికా రులు దాడులు నిర్వహించారు. అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం నిల్వలను అధికారులు గుర్తించారు. ఇద్దరు వ్యక్తులు ఆటోలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్, చిగురుమామిడి పరిసర ప్రాంతాల్లో నుంచి ఇంటింటికి తిరిగి కిలో రూ.12 చొప్పున రేషన్ బియ్యం సేకరించి మిల్లుకు తరలిస్తున్నట్లు సమాచారం వచ్చిందన్నారు. గత రాత్రి నుంచి నిఘా వేసి పట్టుకున్నామని అధికారులు తెలిపారు. రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటో డ్రైవర్‌ను అదుపులో తీసుకు న్నామని చెప్పారు. 300 క్వింటాళ్లకుపైన రేషన్ బియ్యం ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆటో డ్రైవర్‌తో పాటు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేస్తామని అధికారులు పేర్కొన్నారు.

# సిపిఎల్‌లో పోలీసు శాఖ పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన డిజిపి శివధర్‌రెడ్డి



**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** అంబర్‌పేట్‌లోని సెంట్రల్ పోలీసు లైన్స్‌లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన నూతన పెట్రోల్ బంక్‌ను డిజిపి శివధర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. పోలీసు శాఖతో పాటు సాధారణ ప్రజానికానికి ఉపయోగపడేవిధంగా ఏర్పాటైన ఈ పెట్రోల్ బంక్‌ను నాలుగు నెలల్లో నిర్మించడం అభినందనీయమని డిజిపి ఈ సందర్భంగా తెలిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో నడిచే ఈ పెట్రోల్ బంక్ వల్ల పోలీసు విభాగానికి అదనపు ఆదాయం స మకూరుతుందని ఆయన అన్నారు. ఈ పెట్రోల్ బంక్ నిర్మాణం కోసం పి అండ్ ఎల్ రమేష్ చేసిన కృషిని డిజిపి కొనియాడారు. కాగా దీంతో పాటు అంబర్‌పేట్‌లో నూతన పోలీసు రవాణా శాఖ భవనానికి కూడా డిజిపి శంకుస్థాపన చేశారు. 59 కోట్ల రూపాయలతో ఈ భవనం నిర్మిస్తున్నారు. ఈ భవనంలో పోలీసు రవాణా విభాగంతో పాటు మరమ్మతుల విభాగం కూడా వుంటుందని డిజిపి తెలిపారు. దీంతో పాటు అంబర్‌పేట్ సిపిఎల్‌లో కొత్తగా నిర్మించిన పోలీసు రవాణా శాఖ సముదాయాన్ని కూడా డిజిపి శివధర్ రెడ్డి ప్రారంభించా రు. ఈ కార్యక్రమంలో సిటీ కొత్వాల్ సజ్జన్నార్, పి అండ్ ఎల్ ఐజి రమేష్, పిటిఓ ఎస్‌పి రాజేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కమీషన్లమయంగా కాంగ్రెస్ సర్కార్

## ఫుట్‌బాల్ ఆడటానికి రేవంత్ సిఎం అయ్యారా?

## నిజామాబాద్ ఎంపి అర్వింద్ విమర్శలు

**హైదరబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కమీషన్లమయంగా మారిపోయిందని బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ ఆరోపించారు. టోకెన్‌కు ఇంత అని కమీషన్ పెట్టి బహిరంగంగానే వసూలు చేస్తున్నారని విమర్శలు చేశారు. దోచుకుందాం అనే తరహాలో రేవంత్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు ఆదివారం ఢిల్లీలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనపై అర్వింద్ ఛార్జ్ షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా అర్వింద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌కు ప్రజలకు మంచి చేయాలనే కనీస ఉద్దేశం లేదని ఆరోపించారు. కాంగ్రెస్‌కు అధికారం లాటరీలో అదృష్టంగా తలుపు తట్టడంతో దోచుకుందాం అనే తరహాలో రేవంత్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంవల్ల గత రెండేళ్లలో 790 మంది రైతుల ఆత్మహత్యలు చేసుకున్నారని ఆరోపించారు. రెండు లక్షల రుణమాఫీ సరిగా చేయలేదని ఆవేదన చెందారు. ఎన్నికలు వచ్చినప్పుడే రైతు భరోసా అంటున్నారనీ ఆయన అన్నారు. ఫుట్‌బాల్ ఆడడానికి రేవంత్ రెడ్డి సీఎం అయ్యాడా?. కేంద్రం నుంచి నిధులు వస్తున్న వాటిని సరిగా వినియోగించడం లేదని ఆరోపించారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బాగోగులు పట్టించుకోవడం లేదు. ఫుడ్ పాయిజన్ విద్యార్థులందరూ ఆసుపత్రి పాలవుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 50శాతం ఖాళీలు ఉన్నాయనీ దీనితో వైద్యం లభించని పరిస్థితి నెలకొందని అన్నారు. రెండేళ్లు పూర్తి చేసుకున్నందుకు కాంగ్రెస్, రేవంత్‌రెడ్డికి కంగ్రాట్యులేషన్స్ తెలిపారు. ఈ రెండు సంవత్సరాల్లో బాగా సంపాదించుకున్నారని ఆరోపణలు చేశారు. చాలా పద్ధతిగా అవినీతి జరిగిందని, మంత్రులు వాళ్ల బంధువులు, రేవంత్ బంధువులు బాగా సంపాదించారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రజా వంచన చేసిందని ఆక్షేపించారు. ఇచ్చిన ఒక్క హామీని కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నల వర్షం కురిపించారు ఎంపీ అరవింద్. హిందూ దేవుళ్లపై రేవంత్‌రెడ్డికి ఎందుకంత కోపమని ధర్మపురి నిలదీశారు. కాంగ్రెస్ అంటే ముస్లింలని రేవంత్‌రెడ్డి అన్నారని ఆరోపించారు. కెసిఆర్, కెటిఆర్‌లను ఎందుకు జైల్లో వేయడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. బిజెపిలో మేమంతా ఒక్కటి గానే ఉన్నామనీమా మధ్య సఖ్యత ఉందనీ తెలంగాణ బిజెపి నాయకుల మధ్య ఎలాంటి అభిప్రాయ భేదాలు లేవనీ ఆయన వివరించారు బిజెపి అధ్యక్షుడు రాంచందర్ రావు నాకు పెద్దన్న లాంటి వారనీ ఆయన నాయకత్వంలో పని చేస్తూనే ఉన్నామని రాష్ట్రంలో పార్టీ సంస్థాగతంగా బలపడుతుందనీ చెప్పారు వచ్చే ఎన్నికల్లో మేము అధికారంలోకి వస్తామనీ అరవింద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# బిసిలు ఐక్యంగా ఉంటే భవిష్యత్‌లో బిసి సిఎం

## పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** బిసి లందరూ ఏకమైతే రాబోయే రోజుల్లో బిసి ముఖ్యమంత్రి అవుతాడని తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. నిజామాబాద్‌లో ఆదివారం జరిగిన పద్మశాలి విద్యార్థి వసతి గృహ సంస్థ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవము కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, ఈరవత్రి అనిల్ హాజరైనారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో మీరందరూ కాంగ్రెస్ పార్టీకి సహకారం చేయాలని కోరారు.నిజామాబాద్ గ్రామీణ ప్రాంతంలో 22వందల గజాల భూమి అందివ్వడానికి క్యాబినెట్ లో చర్చించి మంజూరు అయ్యే విధంగా ప్రయత్నిస్తామని తెలిపారు. చేనేత రంగానికి ఊతమిచ్చేందుకు, ప్రభుత్వ శాఖలు,సంస్థలకు అవసరమైన వస్త్రాలను తెలంగాణ స్టేట్ హ్యాండ్లూమ్స్ కో ఆపరేటివ్ సొసైటీ ద్వారానే సేకరించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. దీని ద్వారా కార్మికులకు నిరంతర ఉపాధి లభిస్తుందనీ అన్నారు.ఈ ప్రత్యేక పథకాలతో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సాధారణ సంక్షేమ పథకాలు కూడా పద్మశాలి వర్గంలోని అర్హులైన వారికి అందుబాటులో తీసుకువచ్చామనీ వివరించారు.దాన్ని మీరు సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు.మహాలక్ష్మి పథకం ద్వారామహిళలకు 2,500 ఆర్థిక సహాయం నెలనెల చేస్తున్నామని తెలిపారు రూ.500కే గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం వంటి ప్రయోజనాలు అందిస్తున్నామని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు నిరాశ్రయులైన వారికి ఇళ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించే గృహనిర్మాణ పథకం అమలు చేస్తున్నామని తెలిపారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ ఈ పథకం కింద ఆసుపత్రులలో రూ10 లక్షల వరకు ఉచిత వైద్యం అందించబడుతుందని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూపద్మశాలి సంఘానికి నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. పద్మశాలి యువత విద్య వైపు మొగ్గు చూపాలని కోరారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం పద్మశాలి వర్గంతో పాటు, చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలన, ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని చెప్పారు.అర్హులైన వ్యక్తిగత చేనేత కార్మికులకు ఏప్రిల్ 1, 2017 నుండి మార్చి 31, 2024 మధ్య తీసుకున్న బ్యాంకు రుణాలలో గరిష్టంగా ఒక లక్ష రూపాయలు వరకు మాఫీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తుచేశారు. ఈ పథకం అమలుకు రూ.33 కోట్లు మంజూరు చేశామని ఆయన అన్నారు. నేతన్నకు భరోసా ఈ పథకం కింద చేనేత కార్మికులకు, అనుబంధ కార్మికులకు వేతన ప్రోత్సాహకాలు అందించబడతాయనీ హామి ఇచ్చారు.

# ప్రపంచంలోనే అతి పెద్దస్కామ్ 'హిల్ట్-పి పాలసీ'

## మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు

**హైదరాబాద్ (చిక్కడపల్లి) డిసెంబరు 7, ప్రభాతవార్త:** భారతదేశ చరిత్రలోనే కాదు ప్రపంచంలోనే అతి పెద్ద స్కామ్ తెలంగాణలో హిల్ట్-పి పాలసీ పేరుతో జరుగుతోందని మాజీ మంత్రి జి.జగదీశ్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ సోషల్ ఫౌండేషన్ (టిఎస్‌ఎఫ్) ఆధ్వర్యంలో హిల్ట్‌పి ఎవరి కోసం? ఇందుకోసం? పేరుతో రౌండ్ టేబు ల్ సమావేశం అధ్యక్షుడు ఓ.నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న జగదీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఇష్టం వచ్చినట్లు తమకు నచ్చినవారికి కట్టబెడుతున్నారని విమర్శించారు.

5లక్షల కోట్ల ప్రజల ఆస్తిని 440 మంది పంచుకోవాలని చేస్తున్నారని ఆరోపించారు. ఇందులో భాగస్వాములైన వారిని ఎవ్వరినీ వదలమన్నారు. న్యాయ పోరాటం చేస్తాం, భూములను కాపాడుతామన్నారు. భూ దోపిడీకి పాల్పడే వారిని తాము వచ్చాక జైలుకు పంపుతామని.. ప్రజా అవసరాల కోసమే ఇండస్ట్రీయల్ భూములు వినియోగించాలని సూచించారు. హైదరాబాద్ ప్రజలనే కాదు, తెలంగాణ ప్రజలను మోసం చేయడానికే ఈ హిల్ట్ పి పాలసీ అని జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. పారిశ్రామిక భూములను ఒక పథకం ప్రకారం తక్కువ ధరకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

ల్యాండ్ మార్క్ ఇన్సెంటివ్ కాదు.. ల్యాండ్ స్కామ్ ఇన్సెంటివ్ ఇది అని విమర్శించారు. దొంగలు, దొంగలు భూములు పంచుకోవడమే ఈ ల్యాండ్ స్కామ్ ఇన్సెంటివ్ అని చెప్పారు. ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ పాలసీలో పెద్ద కుట్ర కోణం ఉందని అన్నారు.

40 ఏళ్ల క్రితం ప్రభుత్వం నాచారం ఇండస్ట్రియల్ ఏరియాను 700 ఎకరాలతో నిర్మించిందని పేర్కొన్నారు. అయితే పొల్యూషన్ చేసే కంపెనీలను తరలించాలనే సాకుతో ప్రభుత్వం పొల్యూషన్ చేయని కంపెనీలను కూడా తరలించాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. దోపిడీ దొంగల్లా భూముల కోసం హిల్ట్ పాలసీ అమలు చేయాలని చూస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో ప్రముఖ సామాజిక ఆర్థిక విశ్లేషకులు పాపారావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ మాజీ చైర్మన్ అయాచితం శ్రీధర్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుడు గోవర్ధన్, రచయిత్రి గోగుశ్యామల, వ్యాపారవేత్త యుగంధర్ రావు, పాత్రికేయులు రమణకుమార్, ప్రభాకర్, బైండ్ల విజయ కుమార్, తదితరులు హాజరై ప్రసంగించారు.



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మాజీ మంత్రి జి. జగదీశ్‌రెడ్డి

# సింగరేణి గ్రీన్‌ఎనర్జీ లిమిటెడ్

## సింగరేణి గ్లోబల్ లిమిటెడ్

## అనుబంధ పేర్ల రిజర్వు

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా గ్రీన్ ఎనర్జీ, క్రిటికల్ మినరల్స్ రంగంలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో రెండు కొత్త అనుబంధ సంస్థల ఏర్పాటుకు పేర్లను రిజర్వు చేయిం చింది. దేశ విదేశాల్లో చేపట్టనున్న సోలార్ విద్యుత్తు తదితర పునరుత్పాదక విద్యుత్తు ప్లాంట్ల నిర్వహణ కోసం సింగరేణి గ్రీన్ ఎనర్జీ కంపెనీ లిమిటెడ్ అనే పేరుతో ఒక అనుబంధ సంస్థ పేరును, అలాగే విదేశాలలో ఖనిజాల తవ్వకం ముఖ్యంగా కీలక ఖనిజాలు,రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ తదితర వ్యాపారాల నిర్వహణ కోసం సింగరేణి గ్లోబల్ లిమిటెడ్ అనే పేరుతో మరొక అనుబంధ సంస్థ రిజర్వు చేయించడం జరిగింది. గత నెలలో ఈ రెండు అనుబంధ కంపెనీల పేర్ల కోసం మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ కు అనుబంధంగా ఉన్న రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ లో దరఖాస్తు చేయగా ఇటీవల ఈ రెండు పేర్ల రిజర్వేషన్ కు అనుమతిని మంజూరు చేస్తున్నట్లు సంబంధిత శాఖ అధికారులు ఒక లేఖ ద్వారా తెలియజేశారు. కాగా ఈ రెండు కొత్త అనుబంధ సంస్థల ఏర్పాటుపై కేంద్ర బొగ్గు శాఖ కూడా సానుకూలంగా స్పందించింది. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అండర్ సెక్రెటరీ ప్రదీప్ రాజ్ నయన్ సింగరేణి సంస్థకు లేఖ రాస్తూ రెండు అనుబంధ సంస్థలను ఏర్పాటు చేసుకుంటున్న విషయాన్ని గుర్తిస్తున్నామని, ఆ సంస్థలు లాభదాయకంగా వ్యాపారాలు కొనసాగించాలని సూచిస్తున్నట్లు పేర్కొన్నారు.

# రంగనాయకసాగర్‌లోని నీళ్లు కాళేశ్వరం జలాలని నిరూపిస్తావా?

## హరీశ్‌రావును ప్రశ్నించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** రంగనాయక సాగర్‌లో ఉన్న నీళ్ల కాళేశ్వరం బ్యారేజీల నుంచి ఎత్తిపోసినవే అని నిరూపిస్తావా అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సవాల్ చేశారు. సిఎల్‌పి కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ హరీష్ రావు సిఎం ను రంగనాయక్ సాగర్ వేస్తాను మునిగితే కాళేశ్వరం ఉన్నట్లు మునగపోతే లేన్నట్లు అని అనడం నీ స్థాయికి తగదని ధ్వజమెత్తారు. అందుకే మా ముఖ్యమంత్రి హరీష్‌రావును ఆరడుగులు పెరిగావు కాని చటాక్ ధమాక్ లేదని ఎత్తిచూపుతారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు రెండేళ్ల క్రితమే నీకు, నీ మామకు , నీ బామ్మర్ది కి బండ కట్టి కాళేశ్వరంలో వేశారని అపహాస్యం చేశారు.

మీరేప్పుడో కూలిన కూలేశ్వరంలో మునిగిపోయారని విమర్శించారు. మీ పార్టీ కూడా అప్పుడే కాళేశ్వరంలో సమాధి అయిపోయిందనీ కాళేశ్వరం పాపం మమ్మల్ని గోదావరి లో కలిపేసిందనీ అన్నారు. నీ పిల్లల మీద ఒట్టేసి చెప్పు మేడిగడ్డ కు పర్రెలు పాయలేదా..? అని ప్రశ్నించారు. అన్నారం సిపేజిలో రాలేదా..? కాళేశ్వరంలో మూడు బ్యారేజీలు రెండేళ్ల నుంచి చుక్కనీళ్లైనా ఎత్తిపోశారా? అని ఆయన నిలదీశారు. జనం ఛీ కొట్టినా ఇంకా హరీష్ రావుకు ఏ మాత్రం సిగ్గు రావడం లేదని చీత్కరించారు. జూబ్లీహిల్స్ లో బండకేసి బాదినా ఇంకా బుద్దిరావడం లేదని విమర్శించారు. పంచాయతీ ఎన్నికల్లో మీ పార్టీ పత్తా లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. అనేక గ్రామాల్లో పోటీ మా పార్టీ అభ్యర్థుల మధ్యే ఉంది తప్ప బిఆర్‌ఎస్ ఎక్కడా కనిపించడం లేదని అన్నారు నాలుగు రోజులు ఆగు రాష్ట్రంలో నీ జెండా కూడా కనిపించదని చెప్పారు. మా ముఖ్యమంత్రి పైన నోరుపారేసుకుంటే నీకు తగిన శాస్త్రి చేస్తాం జాగ్రత్త అనిహెచ్చరించారు.

# పేద మహిళ .. పెద్ద మనసు




భూముల ధరలు ఆకాశాన్ని అంటుతోన్న రోజులివి. సెంటు భూమిని వదులుకోవడానికీ ఆలోచిస్తారు. అలాంటిది రూ.లక్షలు విలువ చేసేదాన్ని ఎవరైనా వదులుకుంటారా? కానీ ఆత్రం తేతుబాయి ఇచ్చేశారు. అలాగని తనేమీ లక్షాధికారి కాదు..చిన్న గుడిసె ఆమె నివాసం. ఆదిమ గిరిజనులు.. వీళ్లు ఎక్కువగా ఆదిలాబాద్ జిల్లాలోనే కనిపిస్తుంటారు. ఆ తెగకు చెందినవారే లేతుబాయి. ఆదిలాబాద్ జిల్లాలోని జిల్లాలోని దుబ్బగూడ (ఎస్) గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన సాహెజ్ ఈమె ఊరు. ఇటీవల అక్కడి 16 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. కొందరు నిర్మాణ పనులూ చేపట్టారు. కానీ వారిలో 10 మందికి సొంత స్థలం లేకపోవడంతో పనులు ముందుకు సాగేదు. అప్పుడు వాళ్లంతా లేతబాయిని స్థలం కోసం ఆశ్రయించారు. తహసీల్దార్ నుంచి విషయం తెలుసుకున్న ఆమె 'నా ఎకరం భూమి తీసుకోండి. ప్రతిఫలింగా నాకేమీ డబ్బులు ఇవ్వాల్సిన పనిలేదు. స్థలాలు లేనివాళ్లందరికీ దానిలో ఇల్లు కట్టించి ఇవ్వండి' అని చెప్పారు. అలా రాయించిన అఫిడవిట్ మీద సంతకం పెట్టి, స్వయంగా తహసీల్దార్‌కి అందించారు. ఆమె చర్య ఎంతోమందిని ఆశ్చర్యానికి గురి చేసింది. నిజానికి లేతుబాయికి పక్కా భవనం లేదు. ఆమె నిసించేదీ చిన్న పూరింట్లో. వ్యవసాయా ధారిత కుటుంబం. ఈమెకు ముగ్గురు అబ్బాయిలు. ఒకరు కూలీపనులు చేస్తూ, మరొకరు తాపీ మేస్త్రీగా ఇంకొకరు ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నారు. ఆమె అలా భూమి ఇచ్చినా భర్తకానీ, కోడుకులు కానీ అడ్డు చెప్పలేదట. 'సొంతిల్లు చాలామంది కల. ప్రభుత్వం నుంచి ఆ అవకాశం వచ్చింది. కానీ స్థలం లేదని తోటివాళ్లు ఎక్కడ ఇల్లు కట్టుకోలేరో, తరవాత ఈ కారణంగా ఎక్కడ గొడవలు పడతారోనని భయమేసింది. మా వాళ్లంతా ఐకమత్యంగా ఉండాలనేది నా కోరిక. నేనొక్కదాన్ని కొంత భూమి వదులుకుంటే అందరం ఒకేచోట కలిసి మెలిసి ఉండొచ్చు అనిపించింది. అందుకే నా పేరిట ఉన్న ఎకరం పొలం సంతోషంగా ఇచ్చేశా' అంటోన్న లేతుబాయి పెద్ద మనసుకి జోహార్ చెప్పాల్సిందే!

# బుగ్గలకు 'సహజ' మెరుపు!



చాలామంది మేకప్ వేసుకునేటప్పుడు చెక్కిళ్లు/బుగ్గలకు అధిక ప్రాధాన్యం ఇస్తుంటారు. అయితే మేకప్‌తో కాకుండా సహజసిద్ధంగా కూడా చెక్కిళ్ల అందాన్ని ద్విగుణీకృతం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. అదెలాగంటే..

**బీట్‌రూట్‌తో...** బీట్‌రూట్ రసంలో కొద్దిగా గ్లిజరిన్ కలిపి ఈ మిశ్రమాన్ని ముఖం, మెడ, చెక్కిళ్లకు అప్లై చేసుకోవాలి. తర్వాత మృదువుగా మర్దన చేసుకుంటూ ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మం ప్రకాశవంతంగా మారడమే కాదు.. చెక్కిళ్లు కూడా గులాబీ రంగులో మెరిసిపోతాయి.



**అరటితో..** బాగా పండిన అరటిపండు తీసుకుని మెత్తగా చేసుకోవాలి. దీన్ని ముఖానికి రాసుకుని పూర్తిగా ఆరనివ్వాలి. తర్వాత కాస్త గోరువెచ్చగా ఉన్న నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. అరటిపండు చర్మానికి సహజసిద్ధమైన మెరుపును అందిస్తుంది. బుగ్గల్ని ప్రకాశవంతంగా, మృదువుగా మార్చుతుంది.

**నిమ్మ, కీరాదోస రసంతో...** నిమ్మరసం, కీరాదోస రసం కొద్ది మోతాదిలో తీసుకొని బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమంలో కొద్దిగా తేనె, పాలు కూడా కలిపి ముఖానికి అప్లై చేసుకోవాలి. కాసేపు ఆరనిచ్చి శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల చెక్కిళ్లకు కొత్త కళ వస్తుంది.

**పండ్లతో ప్యాక్స్..** సాధారణంగా ఫేషియల్ చేసుకొన్నప్పుడే కాదు. చర్మం మెరుపు కోసం వివిధ ఫేస్‌ప్యాక్స్ కూడా వేసుకుంటుంటారు చాలామంది. అయితే ఇందుకు ఉపయోగించే ఫ్రూట్‌ప్యాక్స్‌లో ఎరుపు రంగులో ఉన్న పండ్లను ఎక్కువగా ఉపయోగిస్తే చెక్కిళ్లకు సహజసిద్ధమైన ఎరుపుదనాన్న తీసుకురావచ్చంటున్నారు నిపుణులు. టామాటోలతో.. రెండు టొమాటోలు తీసుకుని గుజ్జులా చేసి రసం తీసుకోవాలి. ఇందులో కొద్దిగా నీళ్లు, తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని మృదువుగా మర్దన చేసుకోవాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ముఖం శుభ్రం చేసుకుంటే ఆశించిన ఫలితాలు పొందచ్చు.

# శ్రమిస్తే ఎవరైనా విజయం సాధిస్తారు..



తనవాళ్లు, పిల్లలకోసం ప్రతి ఇల్లాలూ వంటింట్లో ఏదో ఒక ప్రయోగాలు చేస్తూనే ఉంటుంది. అందుకు కాజా పద్మావతి మినహాయింపు కాదు. అయితే ఆమె ఆ చిట్కాలను తన కుటుంబానికే పరిమితం చేయలేదు. అందరికీ అందిస్తూ.. వ్యాపారంగానూ మలుచుకున్నారు.

పద్మావతి ది కృష్ణా జిల్లాలోని మల్లవల్లి. పిల్లల ఆరోగ్యం కోసం తపన పడేవారు. వాళ్ల వయసుకు తగ్గ బరువు ఉండటానికి ప్రకృతి వైద్యుల సూచనలతో వివిధ రకాల దినుసులతో రాగి మాల్ట్ తయారు చేశారు. ఇది తన పిల్లలు, ఇంట్లోవాళ్లకి సానుకూల ఫలితాలు ఇవ్వడంతో ఇతరులకీ అందించాలనుకున్నారు. 2005లో రూ.11వేలతో 'సూర్యాహోమ్ ఫుడ్స్' ప్రారంభించారు. రైతుల నుంచి రాగులు, సజ్జ, జొన్న, సోయా, ఉలవలు వంటివి కొని, మొలకెత్తించి పొడులుగా చేసి అమ్మేవారు. మొదట చుట్టుపక్కల వాళ్లే కొనేవారు. స్పందన బాగుండటంతో సూపర్ మార్ట్‌లకీ ఆమె ఉత్పత్తులు చేరాయి. మొలకెత్తిన విత్తనాలను ఎండబెట్టి, విటమిన్లు పోకుండా పొడిచేయడానికి ప్రత్యేక యంత్రాలనీ సమకూర్చుకున్నారు. మొదట చిరుధాన్యాలపైనే దృష్టిపెట్టిన ఈమె తరవాత డ్రైఫ్రూట్స్ సహా 15 రకాల పొడులు తయారుచేశారు. ఇవేకాదు, తులసి, మునగ, అరటి, పుదీనా, దోసకాయ, శొంఠిలతో కారప్పొడులనూ చేస్తూ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ కలిపి నెలకు సుమారు 10 టన్నుల వరకు విక్రయిస్తున్నారు. ఈమె వ్యాపారానికి కొవిడ్ సమయం బాగా సాయపడింది. రోగనిరోధకశక్తి పెరిగేందుకు చాలామంది ప్రధాని, నిపుణుల సూచనమేరకు తృణధాన్యాలు, సోయా, శొంఠి వంటివాటిపై ఆధారపడ్డారు. అలా పద్మావతి ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. చాలామంది తమకోసమే కాదు.. విదేశాల్లోని బంధువులకీ కొరియర్ ద్వారా పంపుతున్నారు. తన పిల్లల ఆరోగ్యం కోసం పాటించిన ఈ ఇంటి చిట్కాలతోనే తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు పద్మావతి. పిల్లల్ని ఇంజినీరింగ్, మెడిసిన్ చదివించారు. ఇప్పుడు వాళ్లు అమెరికాలో స్థిరపడ్డారు. వ్యాపారం మెరుగవ్వడంతో భర్త రవిచంద్రన్ ఉద్యోగాన్ని వదిలి వ్యాపారంలో ఆమెకు సాయపడుతున్నారు. ప్రభుత్వ తోడ్పాటుతో మల్లవల్లి పారిశ్రామికవాడలో పరిశ్రమనీ ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం 20 మందికి ఉపాధినీ కల్పిస్తున్నారు. కష్టాన్ని నమ్ముకొని శ్రమిస్తే ఎవరైనా విజయం సాధించొచ్చు. అంటారీమె.

# ప్రతిఫలం



మనం ఎప్పుడు కూడ దేవున్ని మన సుఖం కోసం, మన కోరికలు గురించి విన్న వించకూడదు. మనం అందరి కొరకు ప్రార్థనా చేయాలి. ఈరోజుల్లో అందరు హోమాలు, పూజలు, అర్చనలు చేస్తున్నారు. కాని వారు చేస్తున్న పూజలో దేవున్ని ఏమి కోరుకుంటున్నారు. వాళ్ళ గురించి, వాళ్ళ కోరికలు గురించే. వాళ్ళ సమస్యలు నెరవేరాలని అడుగుతున్నారే కాని విశ్వం లో కాని దేశంలో కాని ఎటువంటి ఉపద్రవాలు జరగకూడదు. అందరు ఆయురారోగ్యాలతో ఉండాలి అని ఎవరు కొరరు. ఎవరో ఒకరిద్దరు తప్పా. అటువంటి వారిని వేళ్ళ మీద లెక్క పెట్టవచ్చు.

అందరు సొంత సమస్యలు తీరాలని మొక్కుతూ ఉంటారు. ఇక వారికి ప్రతిఫలం ఎలా వస్తుంది. నీకు ఏమి కావాలో అంతా ఆయనకు తెలుసు. సర్వ జనాల కోసం మనం ప్రార్థన చేయాలి. ఎందుకంటె భగవంతుడు అత్యంత కరుణామయుడు, అపార కృపాశీలుడు. అందరి కొరకు ప్రార్ధన చేస్తే, అప్పుడే మన కోరికలు నెరవేరుతాయి. నా కోరిక నెరవేరితే అది చేస్తాను, ఇది చేస్తాను అని అడగటం చాలా తప్పు. దేవున్ని ఎప్పుడు వ్యాపార దృష్టితో చూడకూడదు. అందుకే మన సమస్యలు అలానే ఉంటాయి. కోవెలకు ఎప్పుడు వెళ్లిన మోనంగా మన కోసం కాకుండ ఈ విశ్వం అంతటి కొరకు ప్రార్ధన చేయాలి. అప్పుడే నీకు ప్రతిఫలం వస్తుంది. స్వార్ధపు ఆలోచనలు, కోరికలు, పూజలు ఎన్నటికి నెరవేరవు. అవి కేవలం మన తృప్తి కొరకే. ప్రతిఫలం ఆశించి చేసేది ఎన్నటికీ దక్కదు.

**- కనుమ ఎల్లారెడ్డి.**

# ముగ్గులకు ఆహ్వానం



ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.

**సూచనలు :**

★ గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు.
★ ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.
★ మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి.
★ ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి.
★ ముగ్గులు క్లీయర్‌గా, రంగు లతో కనిపించాలి.
★ మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

**మా చిరునామా**

ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80. Gmail: cheli@vaartha.com

# చిటికెలో పరిష్కారం



కొన్ని చిట్కాలు పెద్ద సమస్యలకు కూడా చిటికెలో పరిష్కారం చూపిస్తాయి. అలాంటివాటిల్లో ఇవి కొన్ని..

✦ పార్టీకి వెళ్లే చివరి నిమిషంలో గోళ్లకు రంగు వేసుకోవాలన్న విషయం గుర్తొస్తుంది. అప్పుడే వేస్తే త్వరగా దుస్తులకు అంటుకుంటుంది. అసంపూర్తిగా చెరిగి గోళ్ల అందాన్నీ దెబ్బతీయొచ్చు. అలాకాకుండా ఉండాలంటే.. ఓ గిన్నెలో ఐస్ క్యూబ్స్ వేసి అందులో వేళ్లను పెడితే సరి.

✦ కొత్త చెప్పుల్ని కొన్న వెంటనే వేసుకుంటే కరుస్తాయి. వేళ్లు, మడమల దగ్గర బొబ్బలూ వస్తాయి. ఇలా కాకుండా.. అక్కడ డియోడరెంట్ స్టిక్‌తో రుద్దితే లూబ్రికెంట్‌లా పనిచేస్తుంది. గ్లిజరిన్ కూడా వాడొచ్చు. ఇవి గాయాలు కాకుండా చూస్తాయి.

✦ అర్జంటుగా ఫంక్షన్‌కి వెళ్లాలి. చీరకి అక్కడక్కడా ముడతలు కనిపిస్తు న్నాయి. అలాగని ఐరన్ చేసే సమయం లేదు అనుకుంటే.. హెయిర్ స్ట్రెయిటనర్ వాడి చూడండి. కుచ్చిళ్లు బాగా వస్తాయి.

✦. చీర మీద బ్లవుజు కాస్త వదులుగా ఉందనుకుంటే ట్రాన్స్‌పరెంట్ డబుల్‌సైడ్ టేప్‌ని అతికించండి సౌకర్యం గా ఉం టుంది. జ్యూయెలరీ కదల కుండానూ దీన్ని వాడొచ్చు.

✦. డ్రెస్సుకున్న షో బటన్ ఊడి పడిపోయేలా ఉంది. గట్టిగా కుట్టేద్దామనుకుంటే సుదీదారం అందుబాటులో ఉండదు. అలాంటప్పుడు పారదర్శకంగా ఉండే నెయిల్‌పాలిష్‌ని దారంపై వేస్తే.. ఆ బటన్ ఊడిపడిపోకుండా ఉంటుంది.

# తెర

## 'కామాఖ్య' ఇంటెన్స్ థ్రిల్లింగ్ ఫస్ట్ లుక్



సమైరా, సముద్రఖని, అభిరామి ప్రధాన పాత్రల్లో అభినయ కృష్ణ దర్శకత్వంలో రూపొందనున్న థ్రిల్లింగ్ 'కామాఖ్య'. మై ఫిల్మ్ ప్రొడక్షన్స్ శిజుగి లిగిదీ బ్యానర్ పై వడ్డేపల్లి శ్రీవాణీనాథ్, యశ్వంత్ రాజ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలంగాణ మంత్రి సీతక్క 'కామాఖ్య' ఫస్ట్ లుక్ లాంచ్ చేసి టీంకు అభినందనలు తెలియజేశారు. ఇంటెన్స్, థ్రిల్లింగ్ గా ప్రజెంట్ చేసిన ఫస్ట్ లుక్ అదిరిపోయింది. ఫస్ట్ లుక్‌కి సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ వస్తోంది. డైరెక్టర్ అభినయ కృష్ణ ఈ సినిమా కోసం మిస్టీరియస్ థ్రిల్లర్ ఎలిమెంట్స్ యూనిక్ కథని సిద్ధం చేశారు. ఈ చిత్రంలో ఆనంద్, శరణ్య ప్రదీప్, వైష్ణవ్, ధనరాజ్, రాఘవ, ఐశ్వర్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి గ్యాని సంగీతం అందిస్తున్నారు. రమేష్ కుశేందర్ రెడ్డి డీవోపీగా వర్క్ చేస్తున్నారు. భూపతి యాదగిరి ఆర్ట్ డైరెక్టర్.

## ఆ పాత్రే తప్ప సావిత్రి కనపడే వారు కాదు



**ముప్పవరపు వెంకయ్య నాయుడు**

మహానటి సావిత్రి 90వ జయంతి సందర్భంగా వారి కుమార్తె విజయ చాముండేశ్వరి ఆధ్వర్యంల సంగమం ఫౌండేషన్ ఛైర్మన్ సంజయ్‌కిషోర్ నిర్వహణలో హైదరాబాద్‌లో సావిత్రి మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. సావిత్రి ఫొటోలతో అందంగా తీర్చిదిద్దిన వేదిక పై జరిగిన ఈ జయంతి ఉత్సవాన్ని భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ మహానటికి మరణం లేదని, నవరస అద్భుత నటనా కౌశలంతో ప్రేక్షకులను మైమరపించేవారని అన్నారు. తన నట జీవితంలో ప్రతి చిత్రంలో కూడా కేవలం పాత్ర మాత్రమే కనిపించేదని, సావిత్రి కనిపించేది కాదన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ సినీ రంగానికి సావిత్రి అభినయ నట శాస్త్ర గ్రంథమని, సినీ రంగంలో ఎంతోమంది కథానాయికలున్నా మహానటి మాత్రం సావిత్రిగారే అని కొనియాడారు. నటులు, నిర్మాత మురళీమోహన్, తనికెళ్ల భరణి, నన్నపనేని రాజకుమారి, రోజారమణి, శివపార్వతి, తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి కళ్యాణ్ చక్రవర్తి రీ ఎంట్రీ



35 ఏళ్ల తర్వాత స్వప్న సినిమాస్ ఎల్లప్పుడూ కొత్తదనం ఉన్న కథలకు ప్రాధాన్యమిస్తూ, విభిన్నమైన కథాంశాలు, అద్భుతమైన క్రియేటివ్, కాస్టింగ్ సెలెక్షన్స్ తో ముందుకు సాగుతోంది. వారి తాజా చిత్రం 'ఛాంపియన్' జీ స్టూడియోస్ సమర్పణలో రూపొందుతున్న పీరియడ్ స్పోర్ట్స్ డ్రామా. అనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిలిమ్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో కూడా స్వప్న సినిమాస్ తమ ప్రత్యేకతని కొనసాగిస్తోంది. యంగ్ ఛాంప్ రోషన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో మలయాళ సంచలనం అనశ్వర రాజన్ తెలుగు సినిమాల్లోకి అడుగుపెడుతుంది. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్నారు. మేకర్స్ ఎక్స‌యిటింగ్ అప్డేట్ ఇచ్చారు. 80వ దశకంలో తన నటనతో ప్రేక్షకులను అలరించిన నందమూరి కళ్యాణ్ చక్రవర్తి కం బ్యాక్ ఇస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. మెగాస్టార్ చిరంజీవి లంకేశ్వరుడు సినిమాలో ప్రత్యేక పాత్ర చేసిన తర్వాత ఆయన దీర్ఘ విరామం తీసుకున్నారు. దాదాపు 35 ఏళ్ల తర్వాత ఆయన మళ్లీ తెరపై కనిపించబోతున్నారు. కళ్యాణ్ చక్రవర్తి రియలిస్టిక్, కథకు కీలకమైన రాజి రెడ్డి పాత్రలో కనిపిస్తారు. అతని ప్రజెన్స్ ఈ సినిమా ఎమోషన్స్, డ్రామాకి మరింత డెప్త్‌ని తీసుకురానుంది. ఛాంపియన్ ఈ క్రిస్మస్ డిసెంబర్ 25న గ్రాండ్‌గా విడుదల కానుంది.

## 'ఘంటసాల' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్

ఇది మరో శంకరాభరణం అవుతుందన్న పముఖులు.. టాలీవుడ్ దిగ్గజ సంగీత దర్శకుడు, తన విలక్షణమైన బాణీలతో కోట్లాది మంది ప్రేక్షకుల హృదయాలను దోచుకున్న ఘంటసాల వేంకటేశ్వరరావు (ఘంటసాల) బయోపిక్ ఎంతో గ్రాండ్ గా తెరకెక్కింది. సి.హెచ్. రామారావు దర్శకత్వంలో ఘంటసాల ది గ్రేట్ అనే టైటిల్‌తో డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రంలో ఘంటసాల జీవితాన్ని ఆధారంగా చేసుకుని, ఆయన లైఫ్ లోని విభిన్న ఘట్టాలను కళ్ళకు కట్టినట్లు చూపించబోతున్నారు. అన్యుక్త్ రామ్ పిక్చర్స్ సమర్పణలో సి.హెచ్. ఫణి నిర్మాణ సారథ్యంలో సి.హెచ్. రామారావు రచన, దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కించారు. ఈ సినిమాలో కృష్ణ చైతన్య ఘంటసాలగా, మృదుల ఘంటసాల సావిత్రమ్మగా, చిన్న ఘంటసాలగా తులసి మూవీ ఫేమ్ అతులిత నటించగా.. సుమన్ ముఖ్య పాత్రను పోషించారు. ఈ సినిమా నిర్మాత ఫణి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మా సినిమా చూసి ఆదరించాలని కోరుకుంటున్నా. అందరికీ థాంక్స్ అని అన్నారు.



## 'శశిరేఖ' లిరికల్ సాంగ్ విడుదల




మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'మన శంకర వరప్రసాద్ గారు' అనే ఫుల్ కామెడీ ఎంటర్ టైనర్ రాబోతుంది. ఈ సినిమాలో మరో హీరో వెంకటేష్ కనిపించబోతున్న సంగతి తెలిసిందే. 2026 సంక్రాంతికి విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా 'శశిరేఖ' సాంగ్ లిరికల్ వీడియోను చిత్ర బృందం విడుదల చేసింది. సోమవారం రిలీజ్ చేయనున్నట్లు తొలుత ప్రకటించినా.. అభిమానుల ఆసక్తిని దృష్టిలో పెట్టుకుని ఒక రోజు ముందుగానే తీసుకొచ్చింది. కాగా అనంత శ్రీరామ్ రాసిన ఈ పాటను మధుప్రియతో కలిసి స్వీయ సంగీత దర్శకత్వంలో భీమ్స్ పాడారు. కాగా ఈ సినిమా గురించి మెగాస్టార్ ఆ మధ్య మాట్లాడుతూ, ఈ సినిమా పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రమని.. ఈ మూవీ కథ తనకు నచ్చిందని చిరు ఆల్ రెడీ చెప్పారు. అన్నట్టు, అనిల్ రావిపూడి చెప్పే సీన్స్ గురించి కూడా మెగాస్టార్ చెబుతూ, సినిమాలో ఆయా సన్నివేశాల గురించి అనిల్ రావిపూడి నాకు చెబుతుంటే కడుపుబ్బా నవ్వుతున్నాను. ఈ సినిమా కచ్చితంగా అభిమానులకు నచ్చుతుంది. అని మెగాస్టార్ చిరంజీవి తెలిపారు. ఇక సాహు గారపాటి, సుస్మిత సంయుక్తంగా ఈ సినిమాని నిర్మిస్తారని చిరు తెలిపారు.

## హైలైట్‌గా 'ఈశా' మూవీ



**నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్**

ఇటీవల లిటిల్ హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటి ఈ హారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకరా బోతున్నారు. వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్‌గా ఈ చిత్రాన్ని డిసెంబరు 12న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఇటీవల రాజు వెడ్స్ రాంబాయి చిత్రంతో సూపర్‌హిట్ కొట్టిన అఖిల్‌రాజ్‌తో పాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బాపటేల్ కథానాయిక. సిరి హనుమంతు, బబ్లూ, పృథ్వీరాజ్ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని హెచ్‌వీఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత కేఎల్ దామోదం ప్రసాద్ సమర్పణలో హేమచ వెంకటేశ్వర రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. డిసెంబరు 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో 'ఈషా' మూవీ హైలైట్స్ తెలిపారు చిత్ర నిర్మాత కేఎల్‌దామోదంప్రసాద్. ప్రొడ్యూసర్‌గా నాకు కొంత గ్యాప్ వచ్చింది. నాగత సినిమా ఫాదర్ చిట్టి ఉమా కార్తీక్ ఆశించినంతగా ఆదరణ పొందలేదు. ఆ సినిమా మంచి కంటెంట్ తో చేసినా ప్రేక్షకులకు రీచ్ కాలేదు. కొందరు టైటిల్ బ్యాడ్ అని చెప్పారు. అయితే మంచి కథల కోసం ప్రయత్నిస్తూనే ఉన్నాం. ఆ టైమ్‌లో డైరెక్టర్ శ్రీనివాస్ మన్నె నేను ఒక సబ్జెక్ట్ ఫైనలైజ్ చేసుకుని దాని మీద వర్కవుట్ చేశాం.

# టైటిల్ పోరుకు హైదరాబాద్



**న్యూఢిల్లీ:** క్వాలిఫయర్ 1లో చెన్నై సూపర్ వారియర్స్‌ను 4-2 తేడాతో ఓడించి హైదరాబాద్ రాయల్స్ అద్భుతమైన పునరాగమనం చేసింది. ముంబై స్మాషర్స్ ఎలిమినేటర్‌లో లక్నో లియోపార్డ్స్‌ను ఓడించి, క్వాలిఫయర్ చెన్నైని ఓడించి 2025 ఇండియన్ పికిల్‌బాల్ లీగ్‌లో తమ స్థానాన్ని బుక్ చేసుకుంది. గ్రాండ్ ర్యాలీలు 25 వరకు ఆడగా, ముంబై స్మాషర్స్ తొలి మ్యాచ్‌లో 25-24 తేడాతో క్యాపిటల్ వారియర్స్ గుర్గావ్‌ను ఓడించింది. ఆపై బెంగళూరు బ్లాస్టర్స్‌పై 25-22 తేడాతో సునాయాసంగా విజయం సాధించి ప్లేఆఫ్స్‌లో తమ స్థానాన్ని పదిలం చేసుకుంది. ప్లేస్‌మెంట్ ర్యాలీలో బెంగళూరు 25-21 తేడాతో గుర్గావ్‌ను ఓడించి ఐదవ స్థానంలో నిలిచింది. క్వాలిఫైయర్ 1లో, గ్రాండ్ ఫినాలేకు నేరుగా టికెట్ కోసం చెన్నై సూపర్ వారియర్స్ హైదరాబాద్ రాయల్స్‌తో తలపడింది. పురుషుల సింగిల్స్‌ను 15-11తో గెలుచుకుని, ఆపై హర్ష్ మెహతాతో జతకట్టి 2-0 ఆధిక్యంలో నిలిచి, అదే స్కోరును పునరావృతం చేస్తూ, మిచ్ హార్గ్రీవ్స్ చెన్నైకి ఆదర్శవంతమైన ఆరంభాన్ని అందించాడు. ఇక మహిళల సింగిల్స్‌లో రూస్ వాన్ రీక్ ౖ మేగాన్ ఫడ్జ్ అజేయంగా నిలిచింది. కిచెన్ లైన్‌ను ఆధిపత్యం చేసి 15-13 తేడాతో ఓటమిని అందించింది. వాన్ రీక్ లీగ్‌లో ఏకైక సింగిల్స్ ఓటమి. హైదరాబాద్ ఆ జోరును మహిళల డబుల్స్‌లోకి తీసుకెళ్లింది. అక్కడ ఫడ్జ్, శ్రేయ చక్రవర్తి చెన్నై జోడీ చివరి ప్రయత్నంగా 15-13తో గెలిచి టైను సమం చేశారు. గ్రాండ్ ర్యాలీలో హైదరాబాద్ జట్టు 21-17 తేడాతో చెన్నై ఆధిక్యాన్ని తారుమారు చేసి ఫైనల్‌కు చేరుకుంది.



## బహ్రెయిన్ ఇంటర్నేషనల్ సర్క్యూట్‌లో..
# రివాన్ టాప్ 10 ప్రదర్శన

**న్యూఢిల్లీ:** బహ్రెయిన్ ఇంటర్నేషనల్ సర్క్యూట్‌లో ముగిసిన అత్యంత పోటీతత్వ రోటాక్స్ మాక్స్ ఛాలెంజ్ గ్రాండ్ ఫైనల్స్‌లో భారతదేశానికి చెందిన రివాన్ దేవ్ ప్రీతమ్ రెండు టాప్10 ప్రదర్శనలను అందించాడు. ఇటీవలే హ్యాట్రిక్ జాతీయ ఛాంపియన్‌షిప్ టైటిళ్లను పూర్తి చేసిన చెన్నైకి చెందిన 12 ఏళ్ల రివాన్, ప్రీఫైనల్‌లో ఘనమైన డ్రైవ్‌తో ముందుకు వచ్చి పి12 నుండి ప్రారంభించిన తర్వాత ఆరవ స్థానంలో నిలిచాడు. ఫైనల్‌లో, 72 మంది డ్రైవర్లతో కూడిన రేసులో రివాన్ తొమ్మిదవ స్థానంలో నిలిచాడు. ఈ ప్రక్రియలో, రివాన్ తన ప్రతిభను మాత్రమే కాకుండా, మిడ్‌గ్రిడ్ స్థానాల నుండి ప్రారంభించిన తర్వాత మైదానంలో పోరాడాలనే తన దృఢ సంకల్పాన్ని కూడా ప్రదర్శించాడు. మరో రెండు భారతీయ ఎంట్రీలు, సీనియర్ విభాగంలో బెంగళూరుకు చెందిన ఇషాన్ మాదేష్, జూనియర్ విభాగంలో చెన్నైకి చెందిన ఎషాంత్ వెంగటేసన్ ముందుకు వచ్చినప్పటికీ ఇద్దరూ ఫైనల్స్‌కు అర్హత సాధించలేదు. కాగా రోటాక్స్ మాక్స్ ఛాలెంజ్ గ్రాండ్ ఫైనల్స్ ప్రపంచ కార్టింగ్ పోటీలో అత్యంత ఉత్తమమైనదిగా గుర్తింపు పొందింది. బహ్రెయిన్ ఈవెంట్ కోసం, 60 దేశాల నుండి 394 మంది డ్రైవర్లు అర్హత సాధించారు. గత నెలలో ముగిసిన నేషనల్ కార్టింగ్ ఛాంపియన్‌షిప్ 2025లో తమ తమ విభాగాలలో ఛాంపియన్‌షిప్ గెలుచుకున్న తర్వాత మూడు భారతీయ ఎంట్రీలు ఇషాన్ మాదేష్, ఎషాంత్ వెంగటేశన్, రివాన్ దేవ్ ప్రీతం గ్రాండ్ ఫైనల్స్‌కు అర్హత సాధించారు.

ఆట

# గౌహతి మాస్టర్స్..
# ఛాంపియన్‌గా సంస్కర్

**న్యూఢిల్లీ:** గౌహతి మాస్టర్స్ 2025, పురుషుల సింగిల్స్ ఛాంపియన్‌గా సంస్కర్ సరస్వత్ నిలిచాడు. ఇదే సమయంలో మహిళల విభాగంలో తన్వీ శర్మ ఓడిపోయింది. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్‌ను గెలుచుకుని సంస్కార్ తన తొలి వరల్డ్ టూర్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. ఈ టోర్నమెంట్‌లో ప్రపంచ ర్యాంక్‌లో 384వ స్థానంలో ఉన్న సరస్వత్ 21-11, 17-21, 21-13తో కఠినమైన మూడు గేమ్‌ల ఫైనల్‌లో అనుభవజ్ఞుడైన మిథున్ మజునాథ్‌ను



ఓడించాడు. ఆట అంతటా తన ఆధిక్యాన్ని కోల్పోకుండా తన సీనియర్ స్వదేశీయుడిపై ఆధిపత్యం చెలాయించి మొదటి గేమ్‌ను కైవసం చేసుకున్నాడు. రెండో గేమ్‌లో 8-2 ఆధిక్యంలో ఉన్న తర్వాత వరుస గేమ్ విజయం సాధించాడు. కాగా టీనేజర్ తన్వి శర్మ, మరోసారి టైటిల్‌కు ఒక విజయం దూరంలో నిలిచింది. మహిళల సింగిల్స్ ఫైనల్లో ఆమె తన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోయింది. చైనీస్ తైపీకి చెందిన తుంగ్ సియోటాంగ్ చేతిలో రెండు గేమ్‌లను కోల్పోయి, రన్నరప్‌గా నిలిచింది. 2024 ఒడిశా మాస్టర్స్ సూపర్ 100, 2025 యుఎస్ ఓపెన్ సూపర్ 300 తర్వాత ప్రస్తుత జూనియర్ ప్రపంచ ఫైనలిస్ట్‌కు ఇది మూడవ రన్నరప్ స్థానం. మరోవైపు యువ పురుషుల డబుల్స్ జోడీ పృథ్వీ రాయ్-సాయి ప్రతీక్ కూడా మలేషియా జంట తాయ్ / కాంగ్ చేతిలో 13-21, 18-21 తేడాతో ఓడిపోయి రన్నరప్‌గా నిలిచారు.



# మినీ వేలంలో ముగ్గురు స్టార్స్‌పైనే ఫోకస్

## భారీ బిడ్లకు ఫ్రాంచైజీలు సిద్ధం

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2026 మినీ వేలం డిసెంబర్ 16న అబుదాబిలో జరగనుంది. ఇది మినీ వేలం కావడంతో ఒకే రోజులో ముగుస్తుంది. అయితే ఈసారి ముగ్గురు స్టార్ ఆటగాళ్ల కోసం ఐపీఎల్ ఫ్రాంచైజీలు భారీ బిడ్లకు సిద్ధమవుతున్నాయి. మినీ వేలం కోసం 1,355 మంది ఆటగాళ్లు నమోదు చేసుకోగా, మొత్తం 77 స్లాట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో 31 విదేశీ ఆటగాళ్లకు అందుబాటులో ఉన్నాయి. ఐపీఎల్ మినీ వేలంలో అత్యధిక బేస్ ధర రూ. 2 కోట్లు కాగా ఈ విభాగంలో 45 మంది ప్లేయర్లు నమోదు చేసుకున్నారు. అయితే వీరిలో ఇద్దరు భారతీయ ఆటగాళ్లు, ఒక విదేశీ ప్లేయర్ ఉన్నారు. ఆ ఆటగాళ్లు ఎవరంటే ఆల్ రౌండర్ వెంకటేష్ అయ్యర్, స్పిన్నర్ రవి బిష్ణోయ్ మరియు ఆస్ట్రేలియా ప్లేయర్ కామెరాన్ గ్రీన్. గత సీజన్‌లో వెంకటేష్ అయ్యర్ అత్యంత ఖరీదైన ప్లేయర్లలో మూడవ స్థానంలో ఉన్నాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు అతన్ని రూ.24 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే ఐపీఎల్ 2025లో అయ్యర్ ప్రదర్శన సాధారణంగా ఉండటంతో ఈసారి వేలానికి ముందే అతన్ని రిలీజ్ చేసింది. దీంతో ఇప్పుడు చాలా జట్లు వెంకటేష్‌ను దక్కించుకోవడానికి ఆసక్తి చూపుతున్నాయి. ముఖ్యంగా కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య అయ్యర్ కోసం పోటీ తీవ్రంగా ఉండబోతుంది. రవి బిష్ణోయ్ ఐపీఎల్ 2022 నుంచి లక్నో సూపర్ జెయింట్స్ తరఫున ఆడుతూ వచ్చాడు. కానీ 2025 ఐపీఎల్‌లో అతని ప్రదర్శన అంచనాలను అందుకోకపోవడంతో రిలీజ్ చేసింది. ఇప్పటివరకు అతను మొత్తం 77 మ్యాచ్‌లు ఆడి 72 వికెట్లు తీసిన యంగ్ లెగ్ స్పిన్నర్. ఇప్పుడు వేలంలో అన్ని జట్లలోనూ రవిపై ఆసక్తి ఉంది. కానీ ముఖ్యంగా చెన్నై సూపర్ కింగ్స్ అతన్ని తప్పకుండా దక్కించుకోవాలని చూస్తోంది. చెన్నైకి మంచి భారత స్పెషలిస్ట్ లెగ్ స్పిన్నర్ అవసరం ఉంది. కాబట్టి రవి బిష్ణోయ్‌ను తమ జట్టులో చేర్చుకోవాలని సీఎస్‌కే బలంగా ప్రయత్నం చేస్తుందని తెలుస్తోంది. ఆస్ట్రేలియాకు చెందిన విధ్వంసక ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ కూడా మినీ వేలంలోకి రానున్నాడు. ఐపీఎల్ 2024లో ఈ ఆటగాడిని ఆర్సీబీ ముంబై ఇండియన్స్ నుండి రూ.17.5 కోట్లకు ట్రేడ్ చేసుకుంది. గత సీజన్‌లో అతను గాయం కారణంగా ఆడలేకపోయాడు, కానీ ఈసారి తిరిగి వస్తున్నాడు. గ్రీన్ ఆస్ట్రేలియా ఫ్రంట్‌లైన్ ఆటగాడు, అతని ప్రస్తుత ఫామ్ అద్భుతంగా ఉంది. ఈ క్రమంలో ఇతడిపై రూ.25 కోట్ల వరకు బిడ్ పడే అవకాశం ఉంది. ముఖ్యంగా చెన్నై, కోల్‌కతా మధ్య ఈ ఆటగాడి కోసం గట్టి పోటీ కనిపించవచ్చు.

## రెండో టెస్టులో..
# ఇంగ్లండ్ ఓటమి

## 2-0తో ఆధిక్యంలో ఆస్ట్రేలియా

**న్యూఢిల్లీ:** టెస్టులో ఇంగ్లాండ్‌ను ఓడించి, ఆస్ట్రేలియా సిరీస్ ఆధిక్యంలో ఉంది. ఆదివారం జరిగిన రెండో టెస్టులో ఆస్ట్రేలియా ఎనిమిది వికెట్ల తేడాతో ఇంగ్లాండ్‌ను ఓడించి 2025-26 యాషెస్ సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో నిలిచింది. బ్రిస్బేన్‌లో జరిగిన మ్యాచ్‌లో మైఖేల్ నేసర్ తొలి టెస్ట్‌లో ఐదు వికెట్లు పడగొట్టడంతో ఇంగ్లాండ్ ఓడిపోయింది. దీంతో ఆస్ట్రేలియా 65 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించింది. ట్రావిస్ హెడ్ మరియు జేక్ వెదర్‌ల్యాండ్ తొలి వికెట్‌కు 37 పరుగులు జోడించే ప్రయత్నం చేసినా కానీ



డిన్నర్ తర్వాత గస్ అట్కిన్సన్ ట్రావిస్ హెడ్‌ను అవుట్ చేశాడు. అట్కిన్సన్ తన తదుపరి ఓవర్లో మార్నస్ లాబుస్చాగ్నేను అవుట్ చేశాడు, కానీ కెప్టెన్ స్టీవ్ స్మిత్ తన జట్టును లైన్ దాటించేలా చేశాడు, బ్యాక్‌వర్డ్ స్క్వేర్ లెగ్ ఓవర్‌లో సిక్స్ కొట్టాడు. 4వ రోజు ప్రారంభంలో, బెన్ స్టోక్స్ మరియు విల్ జాక్స్ విరిగిన ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌ను స్థిరీకరించారు. ఏడవ వికెట్‌కు 96 పరుగులు జోడించారు. కానీ 35 ఏళ్ల నేజర్, తన మూడవ టెస్ట్ మాత్రమే ఆడుతూ, వరుస ఓవర్లలో రెండు సెట బ్యాటర్లను వెనక్కి పంపి, ఊపును తిరిగి పొందాడు. ఇంగ్లాండ్ చివరి నాలుగు వికెట్లను 17 పరుగులకే కోల్పోయింది, మరియు ఆస్ట్రేలియా వెంటనే విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.

## టాప్ ఐదు కార్పొరేట్లలో రూ.72,285 కోట్ల
# ఎంక్యాప్ పెరుగుదల

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** దేశంలో టాప్ పది బిజినెస్ దిగ్గజ కంపెనీల్లో ఐదుసంస్థల మార్కెట్ విలువలు అంటే టర్నోవర్ రూ.72,285 కోట్లు పెరిగాయి. టిసిఎస్, ఇన్ఫోసిస్ కంపెనీలు అతిపెద్ద లాభపడిన సంస్థలుగా నిలిచాయి. భారతి ఎయిర్‌టెల్, టిసిఎస్, ఐసిఐసిఐబ్యాంకు, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ సంస్థలులాభాల్లో ఉన్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంకు, ఎస్‌బిఐ, ఎల్‌అండ్‌టి, ఎల్‌ఐసిలు కొంత కోతకు గురయ్యాయి.




పరంగా రూ.2458.49 కోట్లు పెరిగి రూ.9,95,184.46 కోట్లకు చేరుకుంది. రిలయన్స్ విలువలు మాత్రం రూ.35,116. 76 కోట్లు క్షీణించి రూ.20,85, 218.71 కోట్లకు చేరింది. ఎల్‌ఐసి విలువలు కూడా రూ.15,559. 49 కోట్లు క్షీణించి 5,50,021. 80 కోట్లకు చేరినట్లు తేలింది. ఇక ఎస్‌బిఐ విలువలు కూడా ఈ వారంలో రూ.7522.96 కోట్లు

గతవారంలో బిఎస్‌ఇ బెంచ్‌మార్క్ స్వల్పంగా 5.7పాయింట్లు లాభపడితే ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 16.5 పాయింట్లు దిగజారింది. టిసిఎస్ 35,909.52 పాయింట్లు లాభపడి మార్కెట్ విలువలు రూ.11,71,862.37కోట్లకు చేరింది. ఇన్ఫోసిస్ మార్కెట్‌విలువలు 23,404.55కోట్లుపెరిగి మొత్తం రూ.6,71, 366.53 కోట్లకు చేరింది. ఇక బజాజ్‌ఫైనాన్స్‌పరంగా రూ.6720.28 కోట్లు పెరిగి రూ.6,52,396.39 కోట్లకు చేరింది. భారతి ఎయిర్‌టెల్ రూ.37891.9 కోట్లు పెరిగి రూ.12,01, 832.74 కోట్లకు చేరింది. ఇక ఐసిఐసిఐ బ్యాంకు క్షీణించి రూ,8.96,662.19 కోట్లకు చేరితే హెచ్‌డిఎఫ్‌ఎసి బ్యాంకు రూ.5724.03 కోట్లు క్షీణించి రూ.15,43,019.64 కోట్లకు చేరింది.ఇక ఎల్‌అండ్‌టి మార్కెట్‌విలువలుకూడా రూ.4185.39కోట్లు క్షీణించి రూ.55,55, 459.56 కోట్లకు చేరింది. మార్కెట్ విలువలు క్షీణించినా రిలయన్స్ టాప్‌వన్‌గానే నిలిచింది. తర్వాత వరుసగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతి ఎయిర్‌టెల్, టిసిఎస్, ఐసిఐసిఐబ్యాంకు, ఎస్‌బిఐ, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, ఎల్‌అండ్‌టి, ఎల్‌ఐసిలు నిలిచాయి.

# ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లపైనే ఇన్వెస్టర్ల ఫోకస్!





**ముంబయి, డిసెంబరు7:** అమెరికా ఫెడ్‌రిజర్వు నిర్ణయాలు ఈ వారం మార్కెట్లను ప్రభావితంచేస్తాయని అంచనా. ఫెడ్‌రిజర్వు పాలకవర్గ కమిటీ ఫెడరల్ ఓపెన్‌మార్కెట్ కమిటీసమావేశం నిర్ణయాలపై ట్రేడర్లు ఎంతో ఆసక్తితో ఉన్నారు. ఈ ప్రభావం దేశీయ ఈక్విటీ మార్కెట్లను ప్రభావితంచేయగలదు. అలాగే గ్లోబల్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ ఇన్వెస్టర్ల కార్యకలాపాలు వంటివి సెంటిమెంట్‌పై ప్రభావం చూపిస్తాయని మార్కెట్ నిపుణులు చెపుతున్నారు. గత వారంలో స్టాక్ మార్కెట్లు అంత ఆశాజనకంగా కొనసాగలేదు. సెన్సెక్స్,నిఫ్టీలు దాదాపుగా ఫ్లాట్‌గానే ముగిసాయి. ఈ వారం మార్కెట్లు ఈనెల 12న విడుదలచేసే సిపిఐ గణాంకాలను చూస్తారు. ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లనిర్ణయం కూడా కీలకం అవుతుందని రెలిగేర్‌బ్రోకింగ్ ఎస్‌విపి అజిత్‌మిశ్రా వెల్లడించారు. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు 90 దాటిన క్రమంలో పెట్టుబడులు పెట్టిన ఇన్వెస్టర్లు విత్‌డ్రాచేసే ఛాన్స్‌లు కూడా ఎక్కువగానే ఉంటాయి.

ఈనెల 9,10 తేదీల్లో జరిగే ఎఫ్‌ఒఎంసి సమావేశాలే ఇన్వెస్టర్లు ఎక్కువ ఆసక్తితో గమనిస్తారని స్వస్తికా ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ సీనియర్ టెక్నికల్ అనలిస్టు ప్రవేశ్ గౌర్ తెలిపారు. అలాగే అమెరికా ఆర్థిక గణాంకాలు కూడా ట్రేడర్ల రాడార్‌లో ఉంటుంది. 9వ తేదీ అమెరికా ఉపాధి గణాంకాలు విడుదలచేస్తుంది. అలాగే అమెరికా డాలర్ ట్రెజరీ బాండ్ల రాబడులు కూడా కీలకం అవుతాయి. వీటితోపాటు భారత్ ఆర్థికవృద్ధిగణాంకాలు రిజర్వుబ్యాంకు చేపట్టిన కార్యాచరణలను పరిగణనలోనికి తీసుకుని ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

# మూడు కంపెనీల నుంచి వేక్‌ఫిట్ రూ.186 కోట్లు సమీకరణ



**ముంబయి, డిసెంబరు 7:** హోమ్ అండ్ ఫర్నిషింగ్స్ కంపెనీ వేక్‌ఫిట్ ఇన్నొవేషన్స్ రూ.186 కోట్లను ముగ్గురు ఇన్వెస్టర్లనుంచి సమీకరించింది. సీడ్‌వ్యూ క్యాపిటల్, వైట్‌ఓక్ క్యాపిటల్, ఇన్వెఎడ్జ్, టీమ్‌సెక్ అధీనంలోని క్యాపిటల్2బిలనుంచి నిధులుసేకరించింది. పబ్లిక్ ఆఫర్‌కు ముందుగానే కొంత మొత్తం సేకరించుకోగలిగింది. స్టీడ్‌వ్యూ క్యాపిటల్ మారిషస్, వైట్‌ఓక్‌క్యాపిటల్, క్యాపిటల్ 2బిలు సమిష్టింగా 95.57 లక్షల ఈక్విటీ వాటా లను రూ.195 ధర చొప్పున కొనుగోలు చేసాయి. స్టీడ్ వ్యూక్యాపిటల్ రూ.101 కోట్ల విలువైలన షేర్లు కొంటే వైట్‌ఓక్ రూ.72 కోట్లు పెట్టుబడులు పెట్టింది. అలాగే క్యాపిటల్2బి కూడా రూ.13కోట్లు వేక్‌ఫిట్‌లో పెట్టుబడులుపెట్టాయి. కంపెనీలో ఉన్న పీక్ ఫిఫ్టీన్ పార్టనర్స్, రెడ్‌వుడ్‌ట్రస్ట్, వెర్లిన్‌వెస్ట్ ఎస్‌ఎ కంపెనీలనుంచి వీరు కొనుగోలుచేస్తున్నారు. సెకండరీ షేర్ బాలాయింపులు ఈనెల 3,4 తేదీల్లో బదలాయించారు. వేక్‌ఫిట్ ఈనెల ఐదో తేదీనే రూ.580 కోట్లు యాంకర్ ఇన్వెస్టర్లనుంచి సేకరించింది. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్‌ఇన్సూరెన్స్, బజాజ్ లైఫ్, ప్రుడెన్షియల్ హాంకాంగ్, 360వన్, స్టీవ్యూ క్యాపి టల్, అముంది ఫండ్స్ న్యూసిల్క్‌రోడ్, హెచ్‌డి ఎఫ్‌సి మ్యూచువల్‌ఫండ్; యాక్సిస్ మూచువల్ ఫండ్స్ సంస్థలు పెట్టుబడులు పెట్టాయి.





# దేశ ఆర్థికవ్యవస్థకు ఈ ఐదు రాష్ట్రాలే కీలకం

## జిడిపిలో వీటి వాటా 48శాతం!

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** భారత్ ఆర్థికవ్యవస్థ ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారుతోంది. దేశ స్థూల జిడిపి సుమారు 4.125 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. అంటే రూ.343 లక్షలకోట్లు అని అర్థం. దీనికితోడు ఆర్‌బిఐనుంచి ఆర్థికరంగ నిపుణులు కూడా 6.6శాతం వృద్ధితో ఉన్నారు. జిడిపి 2025-26లో 8.2శాతానికి విస్తరిస్తుందన్న అంచనాలు కూడా లేకపోలేదు. కేవలం ఐదు రాష్ట్రాలు మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, గుజరాత్; ఉత్తరప్రదేశ్‌లనుంచి మాత్రమే ఎక్కువ వాటా అందుతోంది. ఈ ఐదు రాష్ట్రాలనుంచే 48శాతం దేశ జిడిపికి అందుతున్నట్లు అంచనా. ఆర్థికవృద్ధికి ఊతంగా ఎక్కువగా ఐటి, ఉత్పత్తిరంగం, సేవలరంగాలే కీలకం. జాతీయ సగటు 6.5శాతం కంటే మరింతగా వృద్ధినమోదుచేసాయి. ఉత్తరప్రదేశ్ పారిశ్రామిక వృద్ధి, మహారాష్ట్ర ఆర్థిక ఆధిపత్యం వంటివి భారత్ వృద్ధి స్టోరీకి కీలకంగా ఉన్నాయి. 2028-29 నాటికి దేశం ఐదులక్షలకోట్లడాలర్ల ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశంగా మారుతోందని కేంద్ర అర్థగణాంకశాఖ వెల్లడించింది. మహారాష్ట్ర జిఎస్‌డిపి రూ.49.39 లక్షలకోట్లుగా ఉంది. భారత జిడిపిలో 13.5శాతం వాటాతో ఉంది. 2028కల్లా ఈరాష్ట్ర జిడిపి 55 లక్షలకోట్లకు చేరుతుందని అంచనా. అలాగే తమిళనాడు జిఎస్‌డిపి కూడా 35.68 లక్షలకోట్లుగా ఉంది. దేశ జిడిపికి 9శాతం వాటాతో ఉంది. సేవలరంగంనుంచే అత్యధికంగా వెళుతోంది. కర్ణాటక సిలికాన్ వ్యాలీగా ఉన్న కర్ణాటక కూడా దేశ జిడిపిలో 8.2శాతం వాటాతో ఉంది. ఉత్తరప్రదేశ్‌పరంగాచూస్తే రూ.30.70లక్షలకోట్లతో దేశ జిడిపికి 8.2శాతం వాటాను అందిస్తున్నట్లు తేలింది. ఈ ఐదు రాష్ట్రాలే దేశ ఆర్థికవృద్ధికి గ్రోత్ ఇంజిన్లు, పవర్‌హౌస్‌లుగా ఉన్నట్లు ఆర్థిక నిపుణుల అంచనా.

## స్విస్‌బ్యాంకులో 10వేల
# ఉద్యోగాలకోత!



**బెర్న్, డిసెంబరు 7:** స్విట్జర్లాండ్‌లో అతిపెద్ద బ్యాంకు అయిన యుబిఎస్ రానున్న మూడేళ్లలో పదివేల ఉద్యోగాలను తొలగించే ప్రణాళికనున పరిశీలిస్తోందని స్విస్‌పత్రిక సోన్‌టాగ్స్ బ్లిక్ వెల్లడించింది. 2023లో క్రెడిట్ స్యూసీ విలీనం తర్వాత ఈభారీ పునర్నిర్మాణప్రక్రియ జరుగుతున్నదని వెల్లడించింది. పాలనావ్యవహారాలను క్రమబద్ధీకరించడంకోసం ఈ కొలువుల కోతలు, విలీనప్రక్రియకు ఎంతో మేలుచేస్తాయని అధికారులు చెపుతు న్నారు. యుబిఎస్ ప్రతినిధులు ఈ పదివేల సంఖ్యను మాత్రం ధృవీకరించడంలేదు. క్రెడిట్‌స్యూయిస్ కొనుగోలు తర్వాత యుబిఎస్ తన కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం సామర్థ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రక్రియలోభాగంగా వీలైనంత తక్కువగా ఉద్యోగ కోతలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు యుబిఎస్ అధికారులు తెలిపారు. 2024 చివరినాటికి యుబిఎస్‌లో సుమారు 1.10 లక్షలమంది ఉద్యోగులు ఉండగా 10వేలమందిని కుదించిన తర్వాత సుమారు 9శాతం తగ్గించింది. ఇప్పటికే సెప్టెంబరు చివరినాటికి ఉద్యోగుల సంఖ్యను బ్యాంకు 1,04,427కి తగ్గించింది. ఈ విలీనం ప్రభావంతో ఇదివరకే సుమారు 15వేల ఉద్యోగాలు తొలగించినట్లు తెలుస్తోంది.

# ఒక్క వారంలోనే రూ.11,820కోట్లు విత్‌డ్రా!




**ముంబయి, డిసెంబరు 7:** విదేశీ ఇన్వెస్టర్లు ఈనెల మొదటివారంలో మార్కెట్ల నుంచి రూ.11,820 కోట్లు విత్‌డ్రాచేసినట్లు గణాంకాలు చెపుతున్నాయి. డాలరుతో రూపాయి మారకం విలువలు క్షీణించినకారణంగా భారీ ఎత్తున ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపించారు. నవంబరులో కూడా 3765 కోట్లు విత్‌డ్రాచేసారు. అయితే అక్టోబరులో మాత్రం ఎఫ్‌పిఐలు 14,610 కోట్లు పెట్టుబడులుపెట్టారు. మూడునెలలు నిరంతరాయంగా విత్‌డ్రాచేసిన తర్వాత అక్టోబరులో పెట్టుబడులు పెంచారు. సెప్టెంబరులో 23,885కోట్లు, ఆగస్టులో 34,990 కోట్లు, జులైలో 17,700 కోట్లు విత్‌డ్రాచేసినట్లు డిపాజిటరీ డేటా చెపుతోంది. విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు ఈ నెలలోని మొదటివారంలోనే రూ.11,820 కోట్లు విత్‌డ్రాచేసినట్లు ఎన్‌ఎస్‌డిఎల్ వెల్లడించింది.

దీనితో మొత్తం పెట్టుబడులు విత్‌డ్రా ఈ ఏడాదిలో రూ.17.7 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో సుమారు రూ.1.55 లక్షలకోట్లుగా ఉంది. కేవలం కరెన్సీ క్షీణత కారణంగానే ఇన్వెస్టర్లు ఎక్కువ విత్‌డ్రాచేస్తున్నట్లు నిపుణులు అంచనా. రూపాయి ఈ ఏడాది ఐదుశాతంవరకూ క్షీణించింది. ఈకాలంలోనే ఇన్వెస్టర్లు ఎక్కువ విత్‌డ్రాచేస్తున్నట్లు జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ ముఖ్య వ్యూహకర్త వికె విజయ్‌కుమార్ తెలిపారు. ఎఫ్‌పిఐలు విత్‌డ్రాచేసినా దేశీయ ఇన్వెస్టర్లు మార్కెట్లకు ఊతం ఇస్తున్నారు. దీనికితోడు యుఎస్ భారత్‌ట్రేడ్‌డీల్ ఖరారులో జాప్యంకూడా గ్లోబల్ సెంటిమెంట్‌పై భారం పడుతోంది. దేశీయ ఇన్వెస్టర్లు ఈక్విటీల్లో రూ.19,783కోట్లు పెట్టుబడులుపెట్టారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.